Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 14 Issue No : 14 | గురువారం Thursday | అక్టోబర్ 8, 2026 8 OCTOBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..

## ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

- 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం
- భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస
- దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు
- దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది.తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది.



⏭ వివరాలు 2లో..



నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు..

## వాటిని మెడల్స్‌గా భావిస్తా

- రాహుల్ గాంధీ
- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి
- 'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం
- ఈసీపై పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం
- భేటీ అనంతరం జంతర్ మంతర్‌లో నిరసనకు విపక్షాలు సిద్ధం

న్యూఢిల్లీ: నిన్న ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేని పునరుద్ఘాటించారు.

- మిగతా 2లో..

ఢిల్లీలో ఇండియా కూటమి

# ఎంపీల నిరసన

- రాహుల్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్
- రోడ్డుపై పడుకుని నిరసన తెలిపిన ప్రియాంక గాంధీ
- మహిళా పోలీసులు తనను తోసేశారని ప్రియాంక ఆరోపణ



న్యూఢిల్లీ: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు బుధవారం ఢిల్లీలో చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జంతర్ మంతర్ వద్ద ధర్నాకు వెళుతున్న నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది.

ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'ఓట్ల చోరీ' జరిగిందని ఆరోపిస్తూ, సీఈసీని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఎంపీలు ఈ నిరసనకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏర్పాటు చేసిన సౌహార్ద విందు అనంతరం ఎంపీలందరూ బస్సుల్లో జంతర్ మంతర్‌కు బయలుదేరారు. అయితే, మార్గమధ్యంలో అశోకా రోడ్డు వద్ద పోలీసులు భారీ భద్రతా వలయంతో బస్సులను నిలువరించారు. దీంతో ఎంపీలు రోడ్డుపైనే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ప్రియాంక గాంధీ, మరికొందరు మహిళా ఎంపీలు రోడ్డుపై పడుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. పోలీసులు వారిని బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. తనను

⏭ వివరాలు 2లో..



సీఎం చంద్రబాబును కలిసిన ఏపీకి చెందిన

## ఆసియా క్రీడల విజేతలు

ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి నిలిపారంటూ ముఖ్యమంత్రి అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : 2026 ఆసియా క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి

2 లో




ప్రభుత్వ ఉద్యోగులకు

## తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డిఎలు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

2 లో



# ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- ప్రధాని సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ
- సీఐఐ సదస్సులో పాల్గొనున్న సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు.ఢిల్లీలో ప్రధాని మోదీ సహా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, జలవనరుల శాఖామంత్రి సీఆర్ పాటిల్, ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తదితరులతో సీఎం భేటీ కానున్నారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుతో పాటు బీచ్ కారిడార్ ప్రాజెక్టులను మంజూరు చేయాలని ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేయనున్నారు.

ప్రత్యేకించి నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన అధ్యయనం చేయించాలని కూడా కోరనున్నారు. అలాగే ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితుల నుంచి ఉపశమనం కలిగించేలా ప్రత్యేక నిధులు మంజూరుపై కూడా ప్రధాని, కేంద్ర హోంమంత్రి అమిత్ షానూ కోరనున్నారు.

- మిగతా 2లో..

# వేగమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత

- పెట్టుబడులకు, పరిశ్రమలకు రాష్ట్రం స్వర్గధామంగా మారుతోంది
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

2 లో




ప్రజాభూమి ప్రతినిధి, విశాఖ : ఎన్ని అవరోధాలు వచ్చినా ప్రధాని మోదీ నాయకత్వంలో 7.8 వృద్ధి రేటుతో భారత దేశం ఎదుగుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. బుధవారం నాడు విశాఖపట్నం ఐఐఎంలో జరిగిన సీఐఐ ప్రాంతీయ సదస్సుకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కారుణ్య నియామకాల్లో విద్యుత్ శాఖ వేగం..

# నాలుగు నెలల్లోనే ఉత్తర్వులు

## కూటమి ప్రభుత్వం వచ్చాక 627 మందికి నియామక ఉత్తర్వులు

- సచివాలయంలో జెన్కో నుంచి 27 మందికి ఉత్తర్వులు అందజేతలి
- చంద్రబాబు నాయకత్వంలో విద్యుత్ సంస్థల్లో మౌలిక వసతుల బలోపేతం
- విద్యుత్ చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచని కూటమి ప్రభుత్వం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కారుణ్య నియామకాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసే పరిస్థితికి స్వస్తి పలికి, అర్హత ఉన్న కుటుంబ సభ్యులకు నాలుగు నెలల్లోనే నియామక ఉత్తర్వులు ఇస్తున్నామని చెప్పారు. సచివాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ జెన్‌కోలో పనిచేస్తూ మృతిచెందిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన 27 మంది అర్హులకు మంత్రి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు.

- మిగతా 2లో..



రాయలసీమకు ఏం చేశారు?

# రూ.24,000 కోట్లు ఎక్కడ?

- చంద్రబాబుపై రోజా ఫైర్
- రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని రోజా విమర్శ
- కరవు, చంద్రబాబు కవలలుగా అభివర్ణన
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రకటించాలని సవాల్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, అభివృద్ధిపై కేవలం గొప్పలు చెబుతోందని ఆమె ఆరోపించారు. చిత్తూరులో మీడియాతో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ మాటలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదన్నారు.

"రాయలసీమపై ప్రేమ ఉందని చెబుతారు. కానీ ఈ ప్రాంతానికి ఏం చేశారు? రూ.24,000 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టామని అంటున్నారు. అవి ఎక్కడున్నాయో ప్రజలకు చూపించండి" అని రోజా సవాల్ విసిరారు.

2 లో..

యూపీలో ఘోర

# రోడ్డు ప్రమాదం..

- ముగ్గురు టెన్నిస్ క్రీడాకారులు మృతి
- పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టిన కారు
- ప్రమాదంలో ముగ్గురు యువ టెన్నిస్ క్రీడాకారులు అక్కడికక్కడే మృతి
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు, అయోధ్య మెడికల్ కాలేజీకి తరలింపు
- లక్నోలో టెన్నిస్ ఈవెంట్ ముగించుకుని తిరిగి వస్తుండగా ఘటన




⏭ వివరాలు 2లో..

## సంపాదకీయం

# ఆసియా క్రీడల్లో భారత్ ఎక్కడ!

ఆదివారం నాడు జపాన్ లోని నగోయాలో 20వ ఆసియా క్రీడలు ముగిశాయి. సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు నాలుగు వరకు జరిగిన క్రీడల్లో 45 దేశాలు, ఒక సంస్థ నుంచి 10,787 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. దాదాపు సగం మంది మహిళలు పాల్గొన్నారని అంచనా. చైనా తన ఆధిపత్యాన్ని కొనసాగించగా... భారత్ గతం కంటే మెరుగైన ప్రదర్శన ఇవ్వాలనుకున్నా ఆ స్థాయికి చేరుకోలేకపోయింది. గతంలో జనాభా విషయంలో ముందున్న చైనాను మన దేశం వెనక్కు నెట్టింది. ఇరు దేశాలూ దాదాపు ఒకే సంఖ్యలో జనాభా కలిగి ఉన్నప్పటికీ చైనా తాజా ఆసియా క్రీడల్లో 169 బంగారు పతకాలతో సహా మొత్తం 341 గెలుచుకోగా మనం 21 స్వర్ణాలతో సహా అన్నీ కలిపి 85 మాత్రమే తెచ్చుకొని నాల్గవ స్థానంలో నిలిచాం. చిన్న దేశమైన ఉజ్బెకిస్తాన్ మనతో సమంగా 21 స్వర్ణాలు సాధించింది. ఆసియా క్రీడలు, ఒలింపిక్ పోటీలలో మన దేశ క్రీడాకారులు సాధించిన విజయాలను కచ్చితంగా అభినందించాల్సిందే. అనేక మంది అనుభవాలు, పట్టుదలను చూసినపుడు వారి స్వయంకృషి, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పోల్చితే ప్రభుత్వాలు ఇస్తున్న మద్దతు తీరుతెన్నులను అంతే కరాఖండితంగా విమర్శించాల్సిందే. మన దేశంలో ఏటా క్రీడలకు కేటాయిస్తున్న సొమ్ము 40 నుంచి 53 కోట్ల డాలర్ల వరకు ఉంది. అదే చైనాలో 2,000 నుంచి 3,300 కోట్ల డాలర్లు. ఇంత తక్కువ కేటాయిస్తే పోడియం సంగతి సరే! అసలు పోటీల్లో పాల్గొనేందుకు మనకు అర్హత వస్తుందా అన్నది ప్రశ్న. చైనాలో చిన్నా, పెద్ద స్టేడియాలు 1,70,000 ఉండగా మన దేశంలో వెయ్యి స్టేడియాలు, వాటిలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉన్నది కేవలం వంద చోట్ల మాత్రమే. పెద్ద మొత్తంలో రాబడి వచ్చే క్రికెట్ స్టేడియాల గురించి చెప్పనవసరం లేదు, పోనీ వాటి ద్వారా వస్తున్న ఆదాయాన్ని ఇతర క్రీడలకు వెచ్చిస్తున్నారా అంటే అదీ లేదు. చైనాలో నాలుగు నుంచి ఆరు సంవత్సరాల వయస్సున్న బాలబాలికలలో ఉన్న ప్రతిభను దేశవ్యాపితంగా గుర్తించి వారిలో జిమ్నాస్టులుగా ఎవరు పనికి వస్తారు? ఎత్తు అవసరమైన వాలీబాల్, బాస్కెట్ బాల్ వంటి క్రీడలకు ఎవరు సరిపోతారు?

అన్నది గుర్తించి వారిని ప్రత్యేకమైన క్రీడా పాఠశాలలకు పంపుతారు. క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించిన వారి గౌరవప్రదమైన జీవితాలకు చైనాలో ఎలాంటి ఢోకా ఉండదు. అక్కడి కోచ్‌లు పూర్తి కాలపు ప్రభుత్వ ఉద్యోగులు. వారు తయారు చేసే అథ్లెట్లను బట్టి వారికి వేతనాలు, ఉద్యోగోన్నతులు ఉంటాయి. 'ఖేలో ఇండియా' పథకాన్ని 2017లో ప్రారంభించారు. దేశాన్ని ప్రపంచ క్రీడాశక్తిగా మారుస్తామని చెప్పారు. అంతకు ముందున్న పథకాలన్నింటినీ దీనిలో విలీనం చేశారు. బడ్జెట్ కేటాయింపులు నామమాత్రం. నిపుణులు, పార్లమెంటరీ కమిటీలు ఈ పథకం విఫలమైందన్న విమర్శల తరువాత 2026-31 సంవత్సరాల మధ్య రూ.36,441 కోట్లు ఖర్చు చేయాలని కేంద్రం నిర్ణయించింది. అంతకు ముందు ఏటా వెచ్చిస్తున్నది రూ.1,300-రూ.1,600 కోట్లు మాత్రమే ఉంది. నిధుల కేటాయింపు లేకుండా ఎన్ని కబుర్లు చెప్పినా ప్రయోజనం లేదు. మన దేశంలో క్రీడలకు ఏటా తలసరి ఖర్చు కేవలం రూ.24 మాత్రమే. చైనా దీనికి ఎనిమిది రెట్లు, ఆస్ట్రేలియా 30 రెట్లు, అమెరికా అంతకంటే ఎక్కువగా ఖర్చు చేస్తున్నది. ఉదాహరణకు 2024-25లో మన దేశంలో కేంద్రం, రాష్ట్రాలు కేటాయించిన మొత్తం రూ.12,500-రూ.14,600 కోట్ల మధ్య ఉండగా చైనా రూ.85 వేల నుంచి రూ.లక్ష కోట్లు కేటాయించింది. ఇటీవలి కాలంలో వివిధ అంతర్జాతీయ క్రీడల్లో మన క్రీడాకారుల రికార్డులు పేలవంగా ఉన్నాయి. అది యుపిఎ పాలన అయినా ఎన్‌డిఎ ఏలుబడిలో కూడా అదే తీరు. చైనా విషయానికి వస్తే 2010 నుంచి ఆసియాలో ప్రథమ, ఒలింపిక్స్‌లో ద్వితీయ స్థానంలో కొనసాగుతోంది. అమెరికాను అధిగమించాలనే లక్ష్యంతో ముందుకు పోతోంది. మన దేశం బంగారు పతకాలకు సుదూరంగా ఉండటమే కాదు, ఇతర పతకాలూ చెప్పుకోదగ్గ స్థాయిలో లేవు. అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌ను తయారు చేయాలంటే పది-పన్నెండు సంవత్సరాలు పడుతుంది. పది నుంచి పదిహేనువేల గంటలపాటు సాధన చేయాల్సి ఉంటుంది. ఇది చిన్నతనం నుంచే సాధ్యం. ఇందుకయ్యే ఖర్చు కూడా ఎక్కువే. ప్రభుత్వాలు భరిస్తే తప్ప మనవంటి దేశాల్లో సామాన్యులకు సాధ్యం కాదు. క్రీడల నుంచి రిటైరైన తరువాత గౌరవప్రదమైన వేతనంతో కూడిన ఉపాధి లేకపోతే వారి పరిస్థితి అగమ్యగోచరమే. మన దేశం తరఫున అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించే వారిలో 35 నుంచి 40 శాతం వరకు పంజాబ్, హర్యానాల నుంచే ఉంటున్నారు. వాటి జనాభాతో పోలిస్తే ప్రాతినిధ్యం చాలా ఎక్కువ. ఇతర రాష్ట్రాలు వాటి మాదిరి ఎందుకు ప్రోత్సహించటం లేదన్నది ప్రశ్న. ఉన్నంతలో దక్షిణాదిలో తమిళనాడు, కేరళ ముందున్నాయి. విషాదం ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలల్లో పిఇటి లను నియమించకుండా, ప్రైవేటు పాఠశాలలకు క్రీడా స్థలాలు లేనప్పటికీ అనుమతిస్తున్న పాలక పార్టీల పెద్దలు ఉట్టికి ఎగరలేకపోయినా స్వర్గానికి తీసుకుపోతామన్నట్లుగా ఒలింపిక్స్ క్రీడల నిర్వహణల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా వుంది. విద్యాహక్కు చట్టం ప్రకారం బోధన టీచర్లు, పిఇటిలు ఎందరుండాలో నిర్దేశించారు. సి.బి.ఎస్.ఇ అనుబంధ స్కూళ్లలో ప్రతి దశ ప్రైమరీ, సెకండరీ, సీనియర్ సెకండరీలకు ఒక్కో పిఇటి ఉండాలి. ప్రతి ఐదు వందల మంది విద్యార్థులకు ఒక పిఇటి నియామకం జరగాలి. వంద మంది విద్యార్థులున్నా ఒక పిఇటి నియామకం జరగాలి. రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరు నిబంధనలను పాటిస్తున్నాయి. ప్రతి ఏడు వందల మందికి ఒక పిఇటి నియామకం అంటూ తమిళనాడు ప్రభుత్వం నిబంధనలు మారిస్తే అక్కడ తీవ్ర వ్యతిరేకత వెల్లడైంది. ప్రైవేటు స్కూళ్లకు ఆటస్థలాలు లేకపోయినా తల్లిదండ్రులు ఎగబడి వాటిలో పిల్లల్ని చేర్చటం చూస్తున్నాం. తాజా యుడిఐఎస్ఇ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) 2025-26 నివేదిక ప్రకారం దేశంలో 14 లక్షల 66 వేల స్కూళ్లున్నాయి. మిడిల్, సెకండరీ, సీనియర్ సెకండరీ స్కూళ్లు 5-6 లక్షల ఉన్నాయనుకుంటే కనీసం అంతే సంఖ్యలో పిఇటి లు అవసరం. పది లక్షలకు పైగా ప్రభుత్వ స్కూళ్లు ఉన్నట్లు అంచనా. ఉదాహరణకు ఒక గ్రామంలో రెండు లేదా మూడు ప్రాథమిక పాఠశాలలు ఉంటే వాటన్నింటికీ కనీస ఒక పిఇటి అయినా నియమించాలి. విషాదం ఏమిటంటే అసలు ఎందరు పిఇటి లు కావాలనే లెక్కలే మన దేశంలో లేవు. అయినా ఒలింపిక్స్ గురించి మాట్లాడతాము. విద్యారంగ నిపుణుల అంచనా ప్రకారం ప్రైవేటు లేదా ప్రభుత్వ స్కూళ్లలో 1.2 లక్షల నుంచి 1.5 లక్షల వరకు పిఇటి లు ఉన్నారు. అయితే కనీసంగా 5.5 నుంచి ఆరు లక్షలు అవసరం. మోడీ ప్రభుత్వం 'ఖేలో ఇండియా' వంటి ఎన్ని కబుర్లు చెప్పినా ఆచరణలో అదేమీ కనిపించటం లేదన్నది స్పష్టం!

# వేగమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత

జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. 25 సంవత్సరాలుగా ఒక్కరోజు కూడా విరామం లేకుండా దేశ సేవలో నిమగ్నమై పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల ఆలోచనలు, నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో వేగంగా పయనిస్తోందన్నారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రధాన ఇంగ్రీడియంట్‌గా నారా లోకేష్ మారారని పేర్కొన్నారు. "టైమే ఇప్పుడు పెట్టుబడి" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. పెట్టుబడిదారులకు ప్రాజెక్టులను వేగంగా ప్రారంభించడమే కీలకమని, ఏపీఐఐసీ సింగిల్ విండో మెకానిజం ద్వారా 6 నుంచి 12 నెలల్లో అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. దీంతో పెట్టుబడిదారులు రాష్ట్రంలో వేగంగా పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు వచ్చే 25 ఏళ్లలో జరగబోయే అభివృద్ధిని ముందుగానే ఊహించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. విశాఖపట్నం గేట్‌వే ఆఫ్ ఎకానమీ గా దేశంలో గుర్తింపు పొందుతోందని, అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ఆలోచన ఎంతో గొప్పదని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విజయ ప్రస్థానంలో భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి అన్నారు. కేవలం 31 నెలల్లో విమానాశ్రయ నిర్మాణం పూర్తవడం, నిర్ణీత గడువుకు ఆరు నెలల ముందుగానే ప్రాజెక్టు పూర్తిచేయడం రాష్ట్రంలో ప్రాజెక్టుల అమలులో ఉన్న వేగానికి నిదర్శనమన్నారు. కేంద్రం, రాష్ట్రం మధ్య మ్యూచువల్ రెస్పెక్ట్‌తో బంధం మరింత బలపడిందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన ఆలోచనలతో దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రానికి రైల్వే జోన్ రావడం కూడా కీలక పరిణామమని పేర్కొన్నారు. అహ్మదాబాద్ నుంచి ముంబై వరకు నిర్మితమవుతున్న బుల్లెట్ ట్రైన్ ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్లే అవకాశం ఉండటం ఆనందంగా ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 45 రోజులకు ఒక విమానాశ్రయాన్ని ప్రారంభించుకుంటూ ముందుకు సాగుతున్నామని, గతంలో ఎన్నడూ లేని విధంగా విమానయాన రంగంలో విస్తరణ జరుగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. విమానాశ్రయాలు కేవలం కనెక్టివిటీని మాత్రమే అందించడం లేదని, ఆయా ప్రాంతాలను మినీ ఎకనామిక్ సిటీలుగా మార్చుతున్నాయని చెప్పారు. విమానాశ్రయాల రాకతో కార్గో, వ్యవసాయం, పర్యాటకం, రవాణా, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు సైట్ క్లియరెన్స్ లభించడం శుభపరిణామమని తెలిపారు. ఈవిమానయాన రంగానికి అవసరమైన మానవ వనరులను తీర్చిదిద్దే దిశగా 5,000 మంది ఏవియేషన్ ప్రొఫెషనల్స్‌ను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గత రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో 216 మెగా ప్రాజెక్టుల ద్వారా రూ. 8.67 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2023--24లో 92 మిలియన్ డాలర్ల నుంచి 2025--26లో 608 మిలియన్ డాలర్లకు పెరిగాయని చెప్పారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్--నిప్పాన్ స్టీల్, ఎన్‌టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ వంటి ప్రపంచస్థాయి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులకు ముందుకు రావడం రాష్ట్రంపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. కర్నూలులో దేశంలో తొలి డ్రోన్ సిటీ రూపుదిద్దుకుంటోందని, పుట్టపర్తిలో ఏరోస్పేస్, డిఫెన్స్ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. కర్నూలులో రాష్ట్ర తొలి ఖీూ ప్రారంభించామని, మరో ఐదు ఖీూలు పైప్‌లైన్‌లో ఉన్నాయని చెప్పారు. కుప్పంలో దేశంలో తొలి హంస ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ కేంద్రం ఏర్పాటవుతోందని వివరించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇబ్బందులను అవకాశాలుగా మార్చుకుని దేశం అద్భుతాలను సృష్టిస్తోందని తెలిపారు. ప్రపంచ పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన 'స్వర్ణాంధ్ర' విజన్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. "ఈ దశాబ్దం భారతదేశానిది. ఇబ్బందులను అవకాశాలుగా మార్చుకుని అద్భుతాలు సృష్టిస్తున్నాం. వేగాన్ని ఎంచుకోండి.. ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోండి" అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. వివిధ సంస్థలతో కుదుర్చుకున్న 31 ఎంవోయూ లను కేంద్ర మంత్రి సమక్షంలో మార్చుకున్నారు. స్టాల్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించి వాటిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, ఎంపీలు మతుకుమిల్లి భరత్, కలిసెట్టి అప్పలనాయుడు, సీఐఐ అధికారులు, ఐఐఎం అధికారులు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల్లో విద్యుత్ శాఖ వేగం.. నాలుగు నెలల్లోనే ఉత్తర్వులు

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో ఏపీ జెన్‌కో ఎండీ నాగలక్ష్మి, ఐఏఎస్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 627 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశామని మంత్రి తెలిపారు. ఉద్యోగులను కోల్పోయిన కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. విద్యుత్ శాఖలో మానవ వనరుల కొరతను అధిగమించేందుకు సుమారు 7 వేల మంది ఎనర్జీ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించుకోనున్నట్లు చెప్పారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు 629 ఏఈ పోస్టులను భర్తీ చేస్తున్నామని, నియామక ప్రక్రియను అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేసినా ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొంటోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యుత్ సంస్థలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యుత్ శాఖను మరింత బలోపేతం చేసే దిశగా సాహసోపేత నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా లోఓల్టేజ్ సమస్యను నివారించడంతో పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 132, 220, 400 కేవీ సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నామని తెలిపారు. డిస్కంల పరిధిలోనూ 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్) ఏర్పాటు చేస్తున్నామన్నారు. గృహ, వ్యవసాయ, ఆక్వా, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో విద్యుత్ కొనుగోలు చేసి డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. రాత్రి పీక్ అవర్స్‌లోనూ రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. పునరుత్పాదక విద్యుత్‌కు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 2 లక్షల వరకు రాయితీ లభించే సూర్యఘర్ కనెక్షన్లను ఏర్పాటు చేశామని, దేశవ్యాప్తంగా ఈ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానానికి చేరిందన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు బొగ్గు నిల్వలు పెంచడంతో పాటు విద్యుత్ ప్లాంట్లలో మరమ్మతులు చేపట్టి ఉత్పత్తిని పెంచామని చెప్పారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరే సిబ్బంది పూర్తిస్థాయి శిక్షణ పొందిన తర్వాత విధుల్లో అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. విద్యుత్ రంగంలో భద్రత, బాధ్యత అత్యంత కీలకమన్నారు. ప్రజల సంతృప్తి మరింత పెరిగేలా, సంస్థకు మంచి పేరు వచ్చే విధంగా ఉద్యోగులు విధులు నిర్వహించాలని కోరారు. విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

మొదటి పేజీ తరువాయి

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రహదారిపై ఆగి ఉన్న ఒక ట్రక్కును కారు వెనుక నుంచి అతివేగంగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు, గాయపడిన వారందరినీ టెన్నిస్ క్రీడాకారులుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, అయోధ్య పరిధిలోని 97.500 మైలురాయి వద్ద బుధవారం వేకువజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లక్నోలో నిర్వహించిన ఒక టెన్నిస్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆరుగురు యువకులు తిరిగి దేవరియాకు కారులో బయలుదేరారు. మార్గమధ్యంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం ధాటికి కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. వాహనంలో చిక్కుకున్న వారిని యూపీఈఐడీఏ భద్రతా సిబ్బంది, స్థానిక పోలీసులు అతికష్టం మీద వెలికితీశారు. ఈ ఘటనలో దేవరియాకు చెందిన నిత్యా ప్రజాపతి (22), ఇర్ఫాన్ అన్సారీ (20), అనికేత్ (24) మృతి చెందారు. ఆనంద్ యాదవ్ (23), రాజు (22), జయంత్ శర్మ (30) తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను తొలుత స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అయోధ్యలోని దర్శన్ నగర్ మెడికల్ కాలేజీకి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో తామందరం నిద్రలో ఉన్నామని, అసలేం జరిగిందో కూడా తెలియలేదని గాయపడిన జయంత్ పోలీసులకు చెప్పాడు. ప్రమాదం జరిగిన వెంటనే ట్రక్కు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న ట్రక్కు డ్రైవర్‌ను గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

## ఢిల్లీలో ఇండియా కూటమి ఎంపీల నిరసన

అదుపులోకి తీసుకునే క్రమంలో మహిళా పోలీసులు కిందకు తోసేసి, గాయపరిచారని ప్రియాంక గాంధీ ఆరోపించారు. రాహుల్ గాంధీని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని వాహనంలో తరలించారు. కొందరు ఎంపీలు బస్సుల పైకెక్కి జాతీయ జెండాలు ఊపుతూ నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్, టీఎంసీ, సీపీఎం, సీపీఐ, ఆర్జేడీ, ఐయూఎంఎల్ పార్టీల ఎంపీలు పాల్గొనగా, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు గైర్హాజరు కావడం గమనార్హం.

## ఢిల్లీకి సీఎం చంద్రబాబు

వచ్చే ఏడాదిలో గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం కేంద్ర సహకారం అందించాలని ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం విజ్ఞప్తి చేయనున్నారు. అలాగే రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే అంశంపై కూడా కేంద్ర ఆర్థిక మంత్రితో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. గోదావరి నది నుంచి పెద్ద ఎత్తున సముద్రంలోకి వెళ్తున్న వరద నీటిని సద్వినియోగం చేసుకునే అంశంతో పాటు నదుల అనుసంధానంపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రితో భేటీలో చర్చించనున్నారు. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సు కర్టెన్ రైజర్ సదస్సులో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్‌తో కలిసి సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు. అనంతరం ఢిల్లీ నుంచి అమరావతికి చేరుకోనున్నారు.

# నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్‌గా భావిస్తా

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు. కాగా, మంవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

# పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..

సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది. ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది.

## రాయలసీమకు ఏం చేశారు? రూ.24,000 కోట్లు ఎక్కడ?

ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరవు, చంద్రబాబు కవలలని, ప్రస్తుత పాలనలో నీటి కొరత మరింత తీవ్రమైందని ఆమె వ్యాఖ్యానించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి, జగన్ హయాంలో చేపట్టిన సాగునీటి, వ్యవసాయ చర్యల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలని రోజా సూచించారు. 'రైజింగ్ రాయలసీమ' అంటూ నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో అధికారిక లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోటీ పడుతున్నారని ఆమె ఆరోపించారు.



# సీఎం చంద్రబాబును కలిసిన ఏపీకి చెందిన ఆసియా క్రీడల విజేతలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చిపెట్టిన క్రీడాకారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును ఆసియా క్రీడల విజేతలు రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సాధించిన పతకాలు, వారి అత్యుత్తమ ప్రదర్శనను సీఎం కొనియాడారు. అంతర్జాతీయ వేదికలపై మాతృభూమి పేరును నిలబెట్టిన క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయంగా రాణించాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబును కలిసిన వారిలో క్రీడాకారులు శ్రీ చరణి, గణేష్ మణిరత్నం, ధీరజ్ బొమ్మదేవర, వెన్నం జ్యోతిసురేఖ ఉన్నారు. మొత్తంగా 3 రకాల క్రీడాంశాల్లో 3 స్వర్ణాలు, 2 రజతాలు, 3 కాంస్యాలతో సహా మొత్తం 8 పతకాలను మన రాష్ట్ర క్రీడాకారులు కైవసం చేసుకున్నారని సీఎం చంద్రబాబుకు శాప్ ఎండీ భరణి వివరించారు. భవిష్యత్తులో రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా ప్రభుత్వం తరఫున పూర్తి ప్రోత్సాహం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్




2024 జనవరి, జులై డీఏలను విడుదల చేయనున్నట్లు పేర్కొంది. రెండు డీఏలు కలిపి 6.27 శాతం పెరుగుదల ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అక్టోబర్ వేతనంతో కలిపి పెరిగిన డీఏలను చెల్లించనున్నారు. డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమవుతాయి. సీపీఎస్ ఉద్యోగులకు మొదటి డీఏ 33, రెండో డీఏ 27 వాయిదాలలో చెల్లించనున్నారు.



# అక్రమాలను చూసీ చూడనట్లు వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు

## అధికారులకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అక్రమాలను చూసీ చూడనట్లు వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతుంటే, అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సీఎం, డిప్యూటీ మార్గదర్శకాలను తాను ప్రతి సమావేశంలోను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ తరహా అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోను ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. నాగాయలంకలో రేషన్ బియ్యం ఎవరో పట్టించే వరకూ పట్టుకోలేని పరిస్థితిలో ఉండకూడదని, ప్రభుత్వానికి ఎంత చెడ్డపేరు వస్తుందో ఆలోచించాలన్నారు. నియోజకవర్గంలో పనితీరుపై ముఖ్యమంత్రి సర్వేలు చేయిస్తూ ర్యాంకులు ఇస్తున్నప్పుడు మనం ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలో ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కంటే, అవినీతి, అక్రమాలు ర్యాంకులపై ప్రభావం చూపిస్తాయన్నారు. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం అక్రమ మార్గం పట్టకుండా శ్రద్ధ చూపాలని ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో రెవిన్యూ, పోలీస్ అధికారులు బాధ్యతగా పనిచేసి అక్రమ రవాణా అరికట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ఇలాంటి నిర్లక్ష్య వైఖరి కొనసాగించ వద్దని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల బాధ్యతలు చేపట్టిన మండల ప్రత్యేక అధికారులు పారదర్శకంగా, అవినీతి రహితంగా పరిపాలన చేయాలన్నారు. గ్రామాల్లో సురక్షిత త్రాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అసంపూర్తి భవనాలు పూర్తి చేసి ప్రారంభాలకు సిద్ధం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నిధులతో గ్రామ సచివాలయ భవనాలు, రక్షిత మంచినీటి పథకాలకు అవసరమైన పనులు, ప్రభుత్వం మంజూరు చేసిన జల జీవన్ మిషన్ నిధులతో త్రాగునీటి సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని సూచించారు. గతంలో అవనిగడ్డ నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్, జిల్లాలో మొదటి ర్యాంక్ వచ్చిందని, అధికార యంత్రాంగం అందుకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# మొవ్వ మండలంలో స్వచ్ఛ పథం కార్యక్రమం

## కూచిపూడి, మొవ్వలో పారిశుధ్య పనులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి



మొవ్వ మండలం, ప్రజాభూమి ప్రతినిధి:
స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా మొవ్వ మండలంలోని కూచిపూడి, మొవ్వ గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి బుధవారం పరిశీలించారు.కూచిపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని కళాక్షేత్రాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి అక్కడి పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అనంతరం మొవ్వ గ్రామ పంచాయతీలోని ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రం (SWPC షెడ్)ను సందర్శించి, కేంద్రం నిర్వహణ, తడి–పొడి చెత్త వేర్పాటు, చెత్త సేకరణ, ప్రాసెసింగ్ విధానాలను పరిశీలించారు. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, మూలస్థాయిలోనే వ్యర్థాల వేర్పాటును సమర్థవంతంగా అమలు చేయా లని సూచించారు.గ్రామాల్లో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని, అనంతరం వాటిని పచ్చదనం, సుందరీకరణతో కూడిన గ్రీన్‌స్పాట్లుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడంతో పాటు దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య సిబ్బంది, వాహనాలు, చెత్త సేకరణ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు నిరంతర చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, స్వర్ణ గ్రామ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో చేస్ అకాడమీ స్కేటర్స్ సత్తా .. 11 పతకాలు కైవసం



ప్రజాభూమి ప్రతినిధి ,విజయవాడ :
38వ కృష్ణా డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ - 2026 పోటీలలోయనమలకుదురు తాడిగడప డొంక రోడ్డు లోని చేస్ స్కేటింగ్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ నెల 2, 3, 4 తేదీలలో గన్నవరంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ లో చేస్ అకాడమీ విద్యార్థులు 2 గోల్డ్, 3 సిల్వర్, 6 బ్రాంజ్ మెడల్స్ తో సత్తా చాటారు.పతకాలు సాధించిన విజేతలు జీ రుద్వీర్, జీ జాన్వీ, కె కోరేష్, జంపాని సాయి దర్ష్, ఎం దక్షిత్, కె హరిన్, లను అకాడమీ యాజమాన్యం ఘనంగా అభినందించింది.ఈ సందర్భంగా తాడిగడప డొంక రోడ్డు వద్ద ఉన్న చేస్ స్కేటింగ్ రింక్ వద్ద విజేతలకు అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ గన్నవరం డాక్టర్ మౌనిక, డాక్టర్ హనీషా, పాల్గొని విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ జిల్లా స్థాయిలో పతకాలు సాధించడం గర్వకారణమని, రాబోయే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా ఇదే స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు.అకాడమీ అధినేతలు జె రఘురామ్, ఎం జయరాం, వి వెంకటేష్ లు మాట్లాడుతూ తమ అకాడమీ నుండి మరింత మంది స్కేటర్లను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం చేస్ అకాడమీ సిబ్బంది కోచ్ కె శ్రీధర్, కె విజయలక్ష్మి, వెంకటేష్ లను విజేతల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ స్కేటర్స్ వీరి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఐడి కార్డుల పంపిణీ



## సొర్లగొంది గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యువనేత సింహాద్రి వికాస్



ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కోసం శ్రమించే ప్రతి ఒక్కరికీ పదవులు, ఐడి కార్డు ఇచ్చి వారిని గౌరవించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం అవనిగడ్డ నియోజకవర్గం, నాగాయలంక మండలం, సొర్లగొంది గ్రా మంలో మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆదేశానుసారం వారి తనయులు యువనేత సింహాద్రి వికాస్ పార్టీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేసి వారికి ఐడి కార్డులు అందజేశారు, పార్టీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల విభాగం అధ్యక్షులు మద్ది వెంకటనారాయణ(చిన్న), అవనిగడ్డ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బండ్రెడ్డి లక్ష్మణ, నాగా యలంక మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ విభాగం అధ్యక్షులు వనమాల రమేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి వెంకట కృష్ణారావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- ఎంతమంది వచ్చినా ఎక్కడా ఇబ్బంది లేకుండా సౌకర్యాలు
- అధికారులు ప్రణాళికాయుత సమన్వయంతో పనిచేయాలి
- ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
విజయవాడకు ప్రత్యేకమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు సరస్ అజీవిక మేళా, విజయవాడ ఉత్సవ్–2.0 కూడా ఒకేసమ యంలో జరగనున్న నేపథ్యంలో సమన్వయ శాఖల అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని.. ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములు కావాలని ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులతో సమావేశ మయ్యారు. ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. ఈసారి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ప్రముఖులు హాజరుకానున్నారని.. అదే సమయంలో సామాన్య భక్తులు, సందర్శకులకు పెద్ద పీట వేస్తూ చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. ఇంకా ఏవైనా పనులు మిగిలియుంటే యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారుల ను ఆదేశించారు. దసరా ఉత్సవాలు ప్రశాం తంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను ముందస్తు ప్రణాళి కలకు అనుగుణంగా నిర్వర్తించాలని సూచిం చారు. భక్తులకు సంతృప్తికరమైన దర్శన అను భవం కల్పించడంతో పాటు వారికి నగర పర్య టన ప్రత్యేక ఉత్సవాల ద్వారా మధురానుభూతులను మిగిల్చేలా చూడాలన్నారు. సరస్ మేళా లో దేశం నలుమూలల నుంచి స్వయం సహాయ క సంఘాల మహిళల ఉత్పత్తులతో దాదాపు 650 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరుగు తోందని.. అదే విధంగా వినూత్న కార్యక్ర మాలతో విజయవాడ ఉత్సవ్ వేదిక కానుంద న్నారు. ప్రముఖుల పర్యటనలు, వేదికల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పోటీలు, ఫుడ్ ఫెస్టివల్స్, క్రీడాపోటీలు తదితరా లపైనా సమావేశంలో చర్చించి.. ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాల నిర్వహణను విజయవంతం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సోలార్ విద్యుత్ కనెక్షన్లు నూరు శాతం పూర్తి చేయాలి

-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ



ఎస్సీ, ఎస్టీ సోలార్ విద్యుత్ కనెక్షన్లు నూరు శాతం త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. బుధవారం అవనిగడ్డలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సేవా సేతు అభి యాన్ - సోలార్ విద్యుత్ కనెక్షన్ల మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పీఎం సూ ర్య ఘర్ పథకం ప్రయోజనాలు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు చేరవేయాలన్నారు. ఈ కేటగిరి కింద మూడు మండలాల్లో 7,019 గృహాలు ఉంటే, వారిలో ఇప్పటికి రిజిస్టర్ అయిన 1,834 మందిలో 628 ఇళ్లకు సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించిన అధికారులు మిగిలిన ఇళ్లకు సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించే ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. నిత్యం ప్రకృతి విపత్తులతో ఇబ్బంది పడే ఈ ప్రాంతంలో సోలార్ విద్యుత్ కనెక్షన్లు పెరిగితే, అంతరాయం లేని విద్యుత్తు ఉత్పత్తి ఇంటిలోనే చేసుకోవచ్చన్నారు. విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గించడంతోపాటు, ప్రధానం గా కాలుష్య కారకం కాని గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సా హం అందిస్తోందన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ ఉన్న కాలంలో అవనిగడ్డ శివారు కొత్తపేట అల్లుడు అయిన తిరుమలశెట్టి హరి నారాయణ రాష్ట్రంలో సోలార్ విద్యుత్తు వినియోగం విస్తృతంగా పెంచడంలో కీలక పాత్ర పోషించారన్నారు. గుజరాత్ రాష్ట్రంలో లభించిన సోలార్ విద్యు త్తు ప్రయోజనాలు ఈ రాష్ట్రంలో కూడా అందించేందుకు గత ప్రభు త్వంలో ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేసినప్పటికీ, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వ సహకారం లభించలేదన్నారు. పీఎం సూర్య ఘర్ ప్రయోజనాలు ప్రతి ఇంటికి అందించేందుకు కూటమి ప్రభుత్వం విశేష ప్రోత్సాహం అందిస్తోందన్నారు. సబ్ డివిజనులో 34,789 గృహాలు ఉంటే, ఇప్పటికి 849 కనెక్షన్ల ఏర్పాటు పూర్తయిందన్నారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు బ్యాంకు రుణాలు కూడా అందిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ సోలార్ వెండర్లు కనెక్షన్ కోసం అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం ఇచ్చే గ్యారెంటీకి అనుగుణంగా సోలార్ యూనిట్ పనిచేసేలా నాణ్యమైన మెటీరియల్ వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ




సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ స్టా ల్స్, సింగిల్ డెస్క్, ప్రదర్శన అంశాలను ఎమ్మెల్యే సందర్శించారు. విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ రాజేంద్ర బాబు, డీఈఈ నాగ రా జు, తహసీల్దార్ అంకాలు, ఎంపీడీఓవనజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 8 అక్టోబరు 2026


## ఎలమంచిలి మండలానికి 6 మీ మార్టులు మంజూరు

**-తహసిల్దార్ పవన్ కుమార్ వెల్లడి**

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలంకు ఆరు మీ మార్టులు మంజూరైనట్లు తహసిల్దార్ జి ఎన్ వి పవన్ కుమార్ తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. మండలం మొత్తం మీద ఆరు గ్రామాలకు మీ మార్టులు మంజూరయ్యాయని తెలిపారు. మంజూరైన వాటిలో అబ్బిరాజుపాలెం, దొడ్డిపట్ల, కట్టు కాలువ, వడ్డీ లంక, అడవి పాలెం, శిరగాలపల్లి గ్రామాలు ఉన్నాయని తెలిపారు. చౌక డిపోల వద్ద ఏర్పాటు చేసే ఈ మార్టుల ద్వారా 82 రకాల నిత్యవసర సరుకులు బయట మార్కెట్ కంటే తక్కువ ధరలకు తెల్ల రేషన్ కార్డుల దారులకు విక్రయిస్తారని తాసిల్దార్ తెలిపారు. నవంబర్ ఒకటవ తేదీ నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయని తెలిపారు. రేషన్ కార్డ్ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ పవన్ కుమార్ ఈ సందర్భంగా కోరారు.

## సర్ సీఆర్ రెడ్డి మహిళా కళాశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక సర్ సీ ఆర్ రెడ్డి మహిళా కళాశాలలో విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, హెల్త్ సెంటర, ఎన్ఎస్ఎస్ అడ్వైజరీ కమిటీ ఇన్ అసోసియేషన్ విత్ IQAC వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.గుడివాడకు చెందిన స్టాన్లీ నేత్ర హాస్పిటల్స్ సౌజన్యంతో డాక్టర్ కె. ప్రభు దాస్ విద్యార్థినులకు ఈ వైద్య పరీక్షలను అందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.సరళ మాట్లాడుతూ... ఉచిత నేత్ర వైద్య శిబిరం కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా కంటి పరీక్షలు,అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.శిబిరంలో భాగంగా కంటి చూపు పరీక్షలు,కంటి ఒత్తిడి పరీక్షలు నిర్వహించడంతో పాటు కంటి సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స పొందేలా సలహాలు అందించారు.?ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కీలారు ప్రభాకర రావు, ప్రిన్సిపాల్ జి. సరళ,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి.హిమబిందు విద్యార్థినులు పాల్గొన్నారు.

## దెందులూరులో వైసీపీకి షాక్: టీడీపీలో చేరిన 50 కుటుంబాలు

ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు



కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన,అభివృద్ధికి ఆకర్షితులై దోసపాడుకు చెందిన 50 వైసీపీ కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమక్షంలో టీడీపీలో చేరాయి.నూతన సభ్యులకు ఎమ్మెల్యే పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ.. పార్టీలో పాత, కొత్త తేడా లేకుండా అందరినీ సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తామని భరోసా ఇచ్చారు.నిలిచిపోయిన దోసపాడు - గుండుగొలను రోడ్డును త్వరలోనే డబుల్ రోడ్డుగా పూర్తి చేస్తామని, నిర్మాణంలో ఉన్న హెల్త్ సెంటర్‌ను క్రిస్మస్ నాటికి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు.అలాగే రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులందరికీ పింఛన్లు అందించాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మంజేరులో గ్రామ కంఠం భూమిలో హెచ్చరిక బోర్డులు.

**పంచాయితీకి పెరగనున్న ఆదాయం.**

**అన్యాక్రాంతం నుండి విముక్తి.**

**అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు.**

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.




కాకినాడ జిల్లా కాజులూరు మండలం మంజేరు స్వర్ణ గ్రామ పంచాయతీ పరిధిలో పాత మంజేరులో ఉన్న సర్వే నంబరు 21 నవదుర్గ ఆలయం 19 సెంట్లు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేశారు .దీంతో అధికారులు స్పందించి మండల సర్వే పూర్తి చేశారు. ఆ భూమిని గ్రామ కంఠం భూమిగా గుర్తించారు. ఐనా వారు వెంటనే స్పందించక పోవడంతో గ్రామానికి చెందిన బిజెపి కాజులూరు మండల అధ్యక్షులు పున్యమంతుల శివాజీ, పంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ పి.మానేశ్వరరావు లు ఇటివల హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ వేశారు.దీంతో అధికారులు అప్రమత్తమై గ్రామ పంచాయితీ ప్రభుత్వ భూమి ఎల్పీ నంబర్ 75, సర్వే నంబర్ 21: ఇందులో ఉన్న నవదుర్గ ఆలయం ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది. దీని చుట్టూ ఉన్న భూమి గ్రామ పంచాయితీకి చెందిందని ఎవరైనా అన్యా క్రాంతంగా ఆక్రమించినా , ప్రయత్నించినా చట్టరీత్య శిక్షలు ఉంటాయని మంగళవారం హెచ్చరిక బోర్డు పెట్టి అప్రమత్తమై ప్రజలకు తెలిసేవిదంగా ఏర్పాటు చేసారు.విషయం స్థానిక కార్యదర్శి ద్వారా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.ఇది ఇలా ఉండగా ఏళ్ళతరబడి అన్యాక్రాంతమైన ఈ గ్రామ కంఠం భూమి ఎట్టకేలకు పంచాయతీకి చెందినదిగా దృవీకరరించడంతో పంచాయితీకి ఇకమీదట ఆదాయం పెరుగుతుందని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.దీంతో గ్రామంలో ప్రజలు ఈసందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెత్త నుంచి సంపద సృష్టించాలి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి




చెత్తను సక్రమంగా నిర్వహించడం ద్వారా సంపదను సృష్టించవచ్చని స్వచ్ఛ భారత్ రీసోర్స్ పర్సన్ భీమేశ్వరి అన్నారు. తాళ్లపూడి సచివాలయం ఎదుట ఉన్న వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌లో షెడ్ల నిర్వహణ, వాటిని సంపద కేంద్రాలుగా మార్చే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భీమేశ్వరి మాట్లాడుతూ తడి, పొడి చెత్తను ఇంటి నుంచే వేర్వేరుగా సేకరించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేసి విక్రయించడం ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. వినియోగించిన ప్లాస్టిక్‌ను సేకరించి విక్రయించేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.చెత్త సేకరణ సమయంలో పారిశుధ్య సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యర్థాలను వేరు చేయడం, వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లను పరిశుభ్రంగా నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో చెత్తను వ్యర్థంగా కాకుండా వనరుగా మార్చే విధానాన్ని అమలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో బి. అమ్మిరాజు, డిప్యూటీ ఎంపీడీవో వీరన్న, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం డిపోకు నూతన బస్సులు ఏర్పాటు చేయండి బాబూ!

## ఎమ్మెల్యే గారు మా మొర ఆలకించండి

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

జంగారెడ్డిగూడెం బస్ డిపోకు నూతన బస్సులు ఏర్పాటు చేసి మెట్ట ప్రాంతపు ప్రజల ప్రయాణ సౌకర్యాలు మెరుగుపరచాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.1983లో ప్రారంభించిన ఈ బస్సు డిపోకు వేలాదిమంది ప్రయాణికులు పెరుగుతున్న సౌకర్యాలు సున్న. 40 సంవత్సరాలు పైబడి ఉన్నా బస్ డిపోకు అందరూ వాడేసిన బస్సులు మాత్రమే ఇస్తున్నారు. ఆ బస్సులు తిరిగి తిరిగి హుసూర్ మంటుంది. పేరుకు మాత్రమే జంగారెడ్డిగూడెం డిపో, డిపోలో ఉన్నాయని డొక్కు బస్సులు, కాలం తీరిన బస్సులు, జంగారెడ్డిగూడెం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఎక్కితే ఆ ప్రాంతాలకు చేరుతామో లేదా అన్న భయం ప్రయాణికుల్లో కలుగుతుంది. ఏ బస్సు ఎక్కడ ఆగుతుందో, ఏ టైర్ ఎక్కడ పడుతుందో, బస్సులో లోపం ఎక్కడ బయటపడుతుందో, లైట్లు ఎలుగుతాయో లేదో తెలియదు. కానీ అన్ని బస్సులు మాత్రనికి రేట్ ఎక్కువ పనితనం శూన్యం. జంగారెడ్డిగూడెం టు విజయవాడ, జంగారెడ్డిగూడెం టు భీమవరం, జంగారెడ్డిగూడెం టు చింతలపూడి, జంగారెడ్డిగూడెం టు కోయిదా, అనేక ప్రాంతాలకు వెళ్లే బస్సులు




తరచూ మొరాయిస్తుంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు మరియు ప్రభుత్వము బస్సు సౌకర్యం తప్ప ట్రైన్ సౌకర్యం లేని జంగారెడ్డిగూడెం పట్టణానికి కండిషన్లో ఉన్న బస్సులు నూతన బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు యాకరువు పెడుతున్న యాజమాన్యం కానీ, రాజకీయ నాయకులు గాని పట్టించుకునే పాపానలేదని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. చింతలపూడి శాసనసభ్యులు ఈ బస్సు డిపో పైన దృష్టి పెట్టి తీర్చిదిద్దాలని కోరుతున్నారు. చింతలపూడి డిపో మాట దేవుడెరుగు ఉన్న డిపోను బాగు చేయండి మహా బాబు అని ఏజెన్సీ ముఖా ప్రాంతపు జంగారెడ్డిగూడెం ప్రజలు కోరుతున్నారు . చింతలపూడి శాసనసభ్యులు "మా" "మీ "డిపో పై దృష్టి పెట్టి ఏజెన్సీ ముఖ ప్రాంతపు ప్రజల బస్సు సమస్యలను ఒక కొలిక్కి తేవాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## డిమాండ్ల సాధనకు సమ్మె బాట పట్టిన కాంట్రాక్టు వైద్య, ఆరోగ్యశాఖ కాంట్రాక్టు సిబ్బంది.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

తమ డిమాండ్ల సాధనకు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది సమ్మె బాట పట్టారు. మండలంలోని కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయం వద్ద బుధవారం శిబిరం ఏర్పాటు చేసి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు గిరిజన స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు ఘన నివాళులర్పించి సమ్మె బాట పట్టారు. ఏలూరు జిల్లా, గిరిజన ప్రాంతంలోని సుమారు 98 మంది కాంట్రాక్టు ఉద్యోగులు తమ సాధారణ మరియు అత్యవసర మెడికల్ సేవలను పూర్తిగా బహిష్కరించినట్లు చెప్పారు. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో



పనిచేస్తున్న అన్ని స్థాయిల కాంట్రాక్టు ఉద్యోగులు విధులు బహిష్కరించి ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు విధులకు హాజరయ్యే ప్రసక్తే లేదని జేఏసీ, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఖరాఖండిగా ప్రకటించారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు వచ్చేదాకా ఈ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. సంవత్సరాల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో సేవలు అందిస్తున్న తమ సర్వీస్ ను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించాలనే రెండే రెండు డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని అభ్యర్థించారు. తమ సేవలు క్రమబద్ధీకరించే వరకు రెగ్యులర్ ఉద్యోగులతో సమాన వేతనం అనగా 100% గ్రాస్ శాలరీ చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమ్మెకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ సిబ్బంది సేవలను గుర్తించి, రెగ్యులర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలిండియా ట్రైబల్ ఫోరం స్టేట్ కన్వీనర్ రాం మోహన్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారం రాఘవ, ఏలూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు సోదెం ముక్కయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బన్నే వినోదకుమార్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ దుర్గ ప్రసాద్, ఆదివాసీ మెడికల్ ఉ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ పూసం వెంకటేశ్వరావు, జిల్లా ప్రెసిడెంట్ సున్నం శ్రీ రాములు దొర వంగా శ్రీను, ముత్యాలమ్మ, పోశమ్మ , తదితరులు పాల్గొన్నారు

# కాలువ పూడికతీత, పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్: ఆర్. మహేష్ కుమార్.

ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కాలువల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా పూడికతీత, గుర్రపుడెక్క, చెత్త వ్యర్థాల తొలగింపు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అమలాపురం అర్బన్ కుమ్మరి కాలువ పూడిక తీత పనులు, నీటి ప్రవాహం పరిశీలించి వర్షాకాలం నేపథ్యంలో కాలువల్లో నీరు నిలిచిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కాలువ, పరిసర ప్రాంతాలను ఇంజనీరింగ్, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జేసీబీలతో జరుగుతున్న పూడికతీత, వ్యర్థాల తొలగింపు పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్రిడ్జి వద్ద ఇంజనీరింగ్ ప్లాన్‌లు, మ్యాప్‌లను పరిశీలించారు. కాలువలో పేరుకుపోయిన పూడిక, గుర్రపుడెక్క, చెత్తను పూర్తిస్థాయిలో తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పరిసర



ప్రాంతాల్లో పేరుకుపోయిన డంపింగ్ వ్యర్థాలను తొలగించి పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలన్నారు. ప్రజారోగ్యానికి ఇబ్బందులు కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.కాలువకు రక్షణ గోడ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.కాలువల నిర్వహణ, పారిశుధ్య పనుల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో మునిసిపల్ కమీషనర్ ఎం నిర్మల్ కుమార్ వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రిలయన్స్ గో బ్యాక్.

## యూసీజీ వద్దు..రిలయన్స్‌కు మా భూములు ఇవ్వం

ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి.

రిలయన్స్ గో బ్యాక్ అంటూ భూగర్భ బొగ్గు ఆధారిత గ్యాస్ ఉత్పత్తి ప్రాజెక్టు (యూ.సీ.జీ)కి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రేచర్ల లోని గ్రీన్ ఫీల్డ్ హైవే అండర్ పాస్ వద్ద రైతులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. మా భూమి మా హక్కు అంటూ నినాదాలు చేశారు. ముందుగా రేచర్ల బొగ్గు బోర్ వద్ద నిరసన వ్యక్తం చేసి గ్రీన్ ఫీల్డ్ వరకు రైతులు ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రిలయన్స్ యూసీజీ ప్రాజెక్టు కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం, అధికారులు ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. బొగ్గు ఆధారిత గ్యాస్ ఉత్పత్తి వలన పర్యావరణం నాశనం అవుతుందని, రైతుల పంటలు పూర్తిగా దెబ్బతింటాయని,




భూగర్భ జలాలు,గాలి, భూమి కలుషితం అయ్యి రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రిలయన్స్ కంపెనీకి ప్రజా సంపదను కట్టబెట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, ప్రజల జీవితాలను బొగ్గు పాలు చేయడం అన్యాయమన్నారు.ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి, అరటి మొక్కజొన్న, వరి తదితర పంటలు నాశనం అయితే రైతులు, ప్రజలు ఉపాధి కోల్పోతారని చెప్పారు.యూసీజీ ప్రాజెక్టు ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులు, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్.వి.ఎస్. నారాయణ,రైతు సంఘం నాయకులు పి. పాండు రంగారావు, రైతులు కంచర్ల శ్రీనివాసరావు, కొనకళ్ళ రాఘవరావు, పిడపర్తి ముత్తారెడ్డి, చిక్కాల శ్రీనివాసరావు, కొమ్మిన వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, కొనకళ్ళ శరత్ కుమార్, బలుసు సతీష్, చిట్లూరి సత్యనారాయణ, గార్లపాటి లక్ష్మణరావు, కొండిబోయిన శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 9న డిగ్రీ కళాశాలలో జాతీయ అంతర్జాల సెమినార్

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబు.**



ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈనెల 9 వ తేదీన హిందీ ,తెలుగు, ఇంగ్లీష్ విభాగాల ఆధ్వర్యంలో హిందీ , తెలుగు విభాగాల అధ్యక్షులు డాక్టర్ ఎన్వి రమణ కన్వీనర్ గా జాతీయ అంతర్జాల సెమినార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.చిట్టిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి కృత్రిమ మేధ యుగంలో హిందీ మరియు ఇతర భారతీయ భాషలు సాహిత్యము సవాళ్లు మరియు అవకాశాలు పేరున జాతీయ అంతర్జాల సెమినార్ జరుపబడుతున్నట్లు చిట్టిబాబు తెలియజేశారు. ఈ ఇష్టాగోష్టిలో విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షులు పద్మ భూషణ్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, భారతీయ భాష సమితి సభ్యులు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ప్రో- చాన్సులర్ న్యూఢిల్లీ ప్రొఫెసర్ ఆర్ ఎస్ సర్రాజు, తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ హిందీ విభాగ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్. వి. ఎస్. ఎస్. నారాయణ రాజు తదితరులు రిసోర్స్ పర్సన్ లుగా మరియు అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు దేశవ్యాప్తంగా భాగస్వాములు అవుతారని తద్వారా ఈకార్యక్రమంలో ఎన్నో విషయాలు చర్చించే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ సందర్భాన్ని అనుసరించి విద్యార్థులు రీసర్చ్ స్కాలర్లు ఎంతో ప్రయోజనాన్ని పొందుతారని ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న డాక్టర్ ఎన్ . శ్రీనివాస్ తెలియజేశారు.

## జగన్నాథగిరిలో అట్టహాసంగా అంగన్వాడీ ఉత్సవ్

- **అంగన్వాడి టీచర్స్ ,ఆయాలకు ఘనసత్కారం.**
- **జిల్లావ్యాప్తంగా 750 సెంటర్లో ఉత్సాహంగా కార్యక్రమాలు.**
- **సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్న ప్రసాద కార్యక్రమాలు.**

ప్రజభూమి ప్రతినిధి-కాజులూరు

జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు, సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా, అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమం జగన్నాథగిరి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు యల్లాన శకుంతల, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు విచ్చేశారు, ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్,ఆయాలను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు, అనంతరం అంగన్వాడి టీచర్ ఏర్పాటుచేసిన శ్రీమంతం,అక్షరాభ్యాసం, అన్న ప్రాసన, కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నరేంద్ర మోడీ అంగన్వాడి టీచర్స్ , ఆయాల సేవలను మెచ్చుకొని ప్రతి అంగన్వాడీ సెంటర్లో ఉన్న వారిని సత్కరించాలని తెలియజేయగా ఈ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని ఇప్పటికే ఈకార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా 750 సెంటర్లో పూర్తయ్యాయని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శకుంతల అన్నారు, ప్రతి అంగన్వాడీ కార్యకర్త బాధ్యతగా పనిచేసి పుట్టే బిడ్డకు బాలింతకు గర్భిణీ స్త్రీకి అందవలసిన కేంద్రం నుంచి వచ్చే పౌష్టికాహారం తప్పక వాళ్ళకి అందజేసి వాళ్ళు తప్పకుండా ఆచరణ చేసేలాగా వాళ్లని చైతన్య పరచి కోట్లాది రూపాయలు



వెచ్చించి చేస్తున్న కార్యక్రమ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అంగన్వాడీ టీచర్స్ని ఆయాలను కోరారు, అలాగే పిల్లలు సంఖ్య కూడా పెరిగేలాగా ప్రయత్నం చేయాలని వారిని కోరారు మండల అధ్యక్షులు శివాజీ ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఇచ్చిన సమస్యలను తెలుసుకున్నా రు, ఇది నేరుగా నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పన లక్ష్మి, అంగన్వాడి ఉత్సవ్ నియోజకవర్గ కన్వీనర్ తలాటం అమ్మాజీ,సలాది శేఖర్,, దేవు పట్టాభి, పైడికొండల రామకృష్ణ, బందారు సత్యనారాయణ, కే శ్రీనివాసరెడ్డి, పెద్దిరెడ్డి వీరభద్రం, పంపన రాంబాబు, నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ,జక్కా శ్రీనివాసరావు, పెదపాటి వసంత,అంగన్వాడీ టీచర్స్ ఆయాలు అధిక సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బీసీలకు అండగా టీడీపీ

- శెట్టిబలిజలంతా కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి.
- రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, వారి రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తోందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి శెట్టిబలిజ సామాజికవర్గం ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తపేట నియోజకవర్గంలోని వానపల్లి గ్రామంలో బొక్కా ప్రసాద్ గృహం వద్ద శెట్టిబలిజ సామాజికవర్గ నాయకులతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించడం ద్వారా బీసీలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. దీంతో సుమారు 17 వేల మంది బీసీలు పదవులను కోల్పోయారని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శెట్టిబలిజ సామాజికవర్గ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని సత్తిబాబు తెలిపారు. బోడసకుర్రు వంతెనకు దొమ్మేటి వెంకటరెడ్డి పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు, విగ్రహావిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై ప్రకటన చేయనున్నట్లు పేర్కొన్నారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి తనను రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించి సామాజికవర్గానికి గుర్తింపు కల్పించారని సత్తిబాబు అన్నారు. శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని తెలిపారు. వైద్య సహాయం అవసరమైన వారికి సహకారం అందిస్తున్నామని, ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను గుర్తించి ప్రోత్సాహకాలు, ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని చెప్పారు. ఆపద సమయంలో తనను సంప్రదిస్తే ప్రభుత్వ పరంగా సహాయం అందించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే వ్యక్తిగతంగా కూడా తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని సత్తిబాబు తెలిపారు. న్యాయపరమైన ఇబ్బందులను అధిగమించి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు శెట్టిబలిజ సామాజికవర్గం అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రెడ్డి రామకృష్ణ, గుబ్బల మూర్తి, బొంతు గౌరీశంకర్, కడలి భీమా, దూనబోయిన నరసింహమూర్తి, వనము పల్లంశెట్టి, దూనబోయిన బుజ్జి, మట్టపర్తి రామారావు, ఇళ్ల రాము, శీలం కొండబాబు, ముసిని వెంకటరమణ, దెంగేటి సాయి, కముజు వరప్రసాద్, రాయుడు బాబీ తదితరులు పాల్గొన్నారు.

## మడికి యువకుడి హత్య కేసులో నిందితుడి అరెస్ట్

- అనుమానాస్పద మృతి కాదు.. హత్యేనని నిర్ధారణ.
- వివాహేతర సంబంధమే హత్యకు కారణం
- పోలీసుల పత్రికా సమావేశంలో వెల్లడి.

ప్రజాభూమి ప్రతినిధి-ఆలమూరు

మండలంలోని మడికి గ్రామ పంచాయతీ పరిధిలో గత నెలలో చోటుచేసుకున్న మింగి రమేష్ (24) అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. ఇది అనుమానాస్పద మృతి కాదని, హత్యేనని నిర్ధారించిన పోలీసులు.. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని వెల్లడించారు. ఈ కేసులో నిందితుడైన గంపా దుర్గాప్రసాద్ (26)ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం.. చిలకలపాడు గ్రామానికి చెందిన మింగి రమేష్ నర్సరీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మడికి గ్రామానికి చెందిన గంపా దుర్గాప్రసాద్ భార్య అనూషతో రమేష్‌కు వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరగడంతో అనూష గత ఆరు నెలలుగా తన ఐదేళ్ల కుమార్తెతో కలిసి వేరుగా అద్దె ఇంట్లో నివసిస్తోంది. రమేష్ తరచూ అనూష ఇంటికి వచ్చి వెళ్తుండటాన్ని గమనించిన దుర్గాప్రసాద్ అతనిపై కక్ష పెంచుకున్నాడు. గత నెల 29వ తేదీ రాత్రి రమేష్ తన స్కూటీని అనూష ఇంటి వెనుక ఉన్న కార్తికేయ నర్సరీలో పార్క్ చేసి ఆమె ఇంటికి వెళ్లాడు. ఈ విషయాన్ని గమనించిన దుర్గాప్రసాద్ నర్సరీలోనే పొంచి ఉన్నాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు ఒంటిగంట సమయంలో రమేష్ స్కూటీ వద్దకు తిరిగి రాగా, దుర్గాప్రసాద్ అతనితో గొడవకు దిగాడు. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన




దుర్గాప్రసాద్ రమేష్ మెడలోని పూసల దండతో పీక నులిమి, చాకుతో పొట్టలో పొడిచినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం కిందపడిన రమేష్‌పై పిడిగుద్దులు గుద్ది ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 30న ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహకారంతో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో లభించిన ఆధారాల ఆధారంగా అక్టోబర్ 5న కేసును హత్య కేసుగా మార్చారు. అనంతరం రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్. విద్యాసాగర్ ఆధ్వర్యంలో దర్యాప్తు ముమ్మరం చేసి, అక్టోబర్ 6న సాయంత్రం మడికి గ్రామంలో నిందితుడు గంపా దుర్గాప్రసాద్‌ను అరెస్ట్ చేశారు. బుధవారం అతడిని కోర్టులో హాజరుపరిచారు. ఈ హత్యలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడి ఫోన్ కాల్ డేటాను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును వేగంగా దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేసిన కొత్తపేట డీఎస్పీ ఎస్. మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్. విద్యాసాగర్, ఆలమూరు ఎస్ఐ జి. నరేష్, ఏఎస్ఐ డి. స్వామి, హెడ్ కానిస్టేబుల్ అమ్మిరాజు, కానిస్టేబుళ్లు రాజు, హనుమంత్ రాములను కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## పల్లె పండుగతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి

కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

వాడపాలెంలో రూ.1.53 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో బుధవారం రూ. 1.53 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, కమ్యూనిటీ భవనాలు తదితర అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమపాళ్లలో అమలు చేస్తున్నామని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తామన్నారు. అనంతరం స్థానికులు ఎమ్మెల్యేకు తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ కన్నబాబు, కొత్తపేట ఏఎంసీ ఛైర్మన్ వైస్ పల్లి మంగాదేవి, అధికారులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి పెరట్లోనే ఆరోగ్యకరమైన పంటలు

మహిళా సంఘాల సభ్యులకు ఆకుకూరలు, కూరగాయల విత్తనాల పంపిణీ

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచన



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు ఇంటి పెరటి తోటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఇంటివద్దే వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు సాగు చేసుకుని, వాటిని ఆహారంగా వినియోగించడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వరలక్ష్మి వివరించారు. గ్రామ సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస్ ప్రోత్సాహం, సహకారంతో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయల విత్తనాలను ప్యాకెట్లుగా సిద్ధం చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, నాయకుల చేతుల మీదుగా మహిళా సంఘాల సభ్యులకు విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కైగాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంటి పెరట్లో సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం సులభంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి కుటుంబం మంచి ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మణికంఠ, వెంకటలక్ష్మి, స్పందన, ఏపీఎం మంగయమ్మతో పాటు గ్రామ నాయకులు, పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వట్లూరు పులుకొల్లులో న్యాయ సేవాధికారి సంస్థ సమావేశం.




ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్. శ్రీదేవి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యస్. శ్రీలక్ష్మి పునుకొల్లు ,వట్లూరు గ్రామాల్లో మధ్యవర్తిత్వం 3.0 జాతీయ న్యాయ సేవాధికార సంస్థ జాగృతి (సంక్షేమ పథకాల అవగాహన) 2025 లపై అవగాహన సదస్సులను ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ యస్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ కుటుంబ వివాదాల వల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుందని కావున చిన్న చిన్న గొడవలతో వివాదాలకు పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు, సమస్యల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఒక ఉత్తమ మార్గమని, పోలీస్ శాఖ వారు, న్యాయవాదులు ఈ కేసులు పైన ప్రత్యేక దృష్టి సారించి కేసులు పరిష్కారం కృషి చేయాలని సూచించారు. కక్షిదారులు నేరుగా కాని, న్యాయవాది ద్వారా కాని సంబంధిత కోర్టులలో కేసులను మధ్యవర్తిత్వం కార్యాలయానికి రిఫర్ చేయించుకుని పరిష్కారానికి సహకరించాలని సూచించారు, అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలను పొందటంలో అవసరమైన న్యాయ సహాయని న్యాయ సేవ అధికార సంస్థలు అందిస్తాయని కావున అర్హులైన అభ్యర్థులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను, లేదా ఆయా గ్రామాల పరిధిలోని మండల లీగల్ సర్వీసెస్ కమిటీలను సంప్రదించవచ్చని సూచించారు. అవసరమైన న్యాయ సలహాల కోసం 15100 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మూడో పట్టణ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు, పునుకొల్లు , వట్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వరాలయంలో ఉత్సాహంగా వరుణ యాగం.

- దిగ్విజయంగా పూర్తయిన యాగాలు, కరుణించిన వరుణుడు
- కొద్దిసేపటికే పరిసర ప్రాంతాల్లోవర్షం.
- భారీస్థాయిలో పాల్గొన్న భక్తులు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశర్వ స్వామి వారి దేవస్థానం నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు స్థానిక మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు వర్షాలు సమృద్ధిగా కురవాలని రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో పంచారామ క్షేత్రాల్లో, అష్టా దశ శక్తి పీఠాలలో,త్రిలింగాలలో ప్రసిద్ధి చెందిన భీమేశ్వరస్వామి దేవాలయం నందు వరుణ జపం, వరుణ యాగం మరియు సహస్ర ఘటాభిషేకం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని పర్యవేక్షణలో దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 06-54 నిమి సంకల్పం చేసి గణపతి పూజ, పుణ్యహావాచనం, ఋష్యశృంగ మహర్షి ప్రతిమని ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజ ఇత్యాది కార్యక్రమాలు పవిత్ర సప్తగోదావరి నదిలో వరుణ జపం,వేదపారాయణ, వరుణ యాగం తదుపరి వాయులింగేశ్వరునికి పంచామృతాభిషేకం మరియు సహస్రఘటాభిషేకం శాస్త్రోక్తకంగా నిర్వహించారు. అనంతరం ఋష్యశృంగుని పల్లకీసేవగా సమీపంలోని వరుణగుండం చేరుకుని శ్రీ వరుణేశ్వరస్వామి వారికి అభిషేకం నిర్వహించి చివరిగా సప్తగోదావరిలో ఋష్యశృంగుని విగ్రహ నిమజ్జనంతో కార్యక్రమం పూర్తి చేయుట జరిగింది. కార్యక్రమం పూర్తయిన కొద్ది సమయానికే వరుణ దేవుడు కరుణించి ద్రాక్షారామంలో వర్షం కురవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,వేద పండితులు, స్వస్తి వాచకులు,హోమం పండితులు, గ్రామ పురోహితులు, గ్రామస్తులు, కూటమి నాయకులు, దేవస్థానం సిబ్బంది అందరూ పాల్గొనుట జరిగినది.

## ఆల్ ఇండియా పెడియేట్రిక్స్ డివిజన్ క్విజ్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న సచిత్

పలవురు ప్రముఖులు అభినందనలు.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.




ఆల్ ఇండియా పెడియేట్రిక్స్ డివిజన్ క్విజ్లో కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ దాకారపు సచిత్ పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కోరుమిల్లి వాస్తవ్యులు, ప్రస్తుతం గొల్లపాలెం నివాసి అయిన దాకారపు వెంకటరామరాజు విశ్రాంత జు. వెటరినరి అధికారి రెండవ కుమారుడు డాక్టర్ సచిత్ ఎం డి పెడియేట్రిక్స్ లొ జూనియర్ డాక్టర్ గా ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్సస్ లో చేస్తున్నారు. దీంతో సచిత్ 20వ అల్ ఇండియా పెడియేట్రిక్స్ డివిజన్ క్విజ్ లో పాల్గొని మొదటి స్థాన్న న్ని కైవసం చేసుకున్నట్లు సచిత్ తండ్రి వెంకటరామరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా విజేత డాక్టర్ సచిత్ కు అయిన కుటుంబ స భ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అభినందనలు తెలియజేసారు.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో, ఇళ్ల ప్యాకేజీలపై గ్రామసభలు

అందరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతోనే ఈ గ్రామ సభలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివి శర్మ

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మరి ప్రతి ఒక్క కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివి శర్మ పేర్కొన్నారు. మంగళ, బుధవారాల్లో వేలేరుపాడు మండలంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల ఇంటి విలువలపై ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వి వి శర్మ ఆధ్వర్యంలో రుద్రంకోట,రేపాకగోమ్ము వేలేరుపాడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న గ్రామాలలో ఉన్న నిర్వాసితులను డిసెంబర్ నాటికి తరలించే ప్రక్రియలో భాగంగా నిర్వాసితులందరికీ ఇంటి పరిహా



రాలు అందేలా చూస్తామని, అందరికీ న్యాయం జరిగేలా గ్రామాలలోనే గ్రామ సభలు నిర్వహించి, వారికి అర్హత ఉన్నటువంటి వారందరికీ పరిహారాలు చెల్లిస్తామని అన్నారు. ఈ గ్రామ సభలోనే నిర్వాసితులు వారి వారి సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. అవార్డు లో పేరు వచ్చి చనిపోయినట్లు అయితే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ పత్రం అందజే యాలనీ అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అందుబాటులో లేనటువంటి వారు ఎవరైనా ఉన్నట్లయితే సంబంధిత రెవెన్యూ శాఖ వారి కి వారి యొక్క పత్రాలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ప్రతి ఒక్క నిర్వాసితులకు కూడాను న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. అదేవిధంగా భూములకు పరిహారం రాని వారి వద్ద నుండి కూడా అర్జీలు తీసుకోవడం జరు గుతుంది అని అన్నారు. ఈ గ్రామ సభలకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తో పాటు తన సిబ్బం ది సిహెచ్ తులసి,సీనియర్ అసిస్టెంట్, జి.జ్యోతి జె ఈ , శ్రీమతి వి . యామిని సి ఓ , ఏ.పద్మజ సీనియర్ అసిస్టెంట్,మరియు రెవె న్యూ సిబ్బంది పెంటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుకొండలో పెద్దపులి సంచారం!

పంట పొలాల వైపు వెళ్లొద్దని ప్రజలకు అధికారుల హెచ్చరిక

ట్రాప్ కెమెరాలు, బోనుతో పులి జాడ కోసం అటవీశాఖ గాలింపు





ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు సమాచారం వెలువడటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా పోచవరం పంచాయతీ పరిధిలోని ఎలుగుకొండ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు వెల్లడించడంతో పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తమయ్యారు. ఊరికి దూరంగా ఉన్న తుపాకులగూడెం పంట పొలాల వైపు కూడా రైతులు, కూలీలు వెళ్లేందుకు భయపడుతున్నారు. బుధవారం ఉదయం పులి సంచారంపై సమాచారం అందడంతో తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మి లావణ్య సిబ్బందితో కలిసి పోచవరం పరిధిలో అటవీశాఖ అధికారులు పరిశీలిస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం అటవీశాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ప్రజలకు పలు సూచనలు చేశారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ ఒంటరిగా పొలాల్లోకి వెళ్లవద్దని అధికారులు సూచించారు. ముఖ్యంగా సాయంత్రం 4 గంటల తర్వాత అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఇళ్ల వద్దనే ఉండాలని హెచ్చరించారు. పశువులను కూడా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పులి జాడను గుర్తించేందుకు ఆర్.ఆర్.ఆర్.టీ బృందం, అటవీశాఖ అధికారులు ఎలుగుకొండ ప్రాంతంలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పులి సంచారాన్ని గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు బోనును కూడా సిద్ధం చేశారు. ఈ ఆపరేషన్‌లో ఏ. సూరిబాబు, నల్లజర్ల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కార్తీక్, ఇతర అటవీశాఖ అధికారులు, ఆర్.ఆర్.ఆర్.టీ బృందం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దాహం తీర్చండి మహాప్రభూ...!

**కంబదూరు మండలం చెన్నంపల్లిలో తాగునీటి ఎద్దడి**
**రోడ్డుపై బైఠాయించి గ్రామస్తుల నిరసన -- వాహనాల రాకపోకలకు అంతరాయం**

ప్రజాభూమి ప్రతినిధి అనంతపురం



అనంతపురం జిల్లా కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గత నెల రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. దాహం తీర్చండి మహాప్రభూ..అంటూ ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటూ తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఇంటి అవసరాలకు, తాగునీటికి నీరు దొరకక మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. గత నెల రోజులుగా సమస్య అధికంగా ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో తమ నిరసనలో భాగంగా ప్రధాన రహదారిపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. తక్షణమే గ్రామానికి తాగునీటిని సరఫరా చేయడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రజల దాహార్తిని తీర్చడంలో అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## మీనుగ నారాయణస్వామి మృతి పట్ల సంతాపం

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి**

ప్రజా భూమి నార్పల



నార్పల మండలం సిద్ధరాచర్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మీనుగ రామాంజనేయులు తండ్రి మీనుగ నారాయణస్వామి (వయస్సు...) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి సిద్ధరాచర్ల గ్రామానికి చేరుకుని మీనుగ నారాయణస్వామి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్, ఎస్టీ సెల్ నాయకులు అంజనామూర్తి, గ్రామ అధ్యక్షులు రవీంద్రారెడ్డి, గుగుడు శివశంకర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, సిద్ధరాచర్ల శివయ్య, నాగిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, పెద్దిరాజులు తదితరులు పాల్గొన్నారు.

## పారామెడికల్ కోర్సులకు ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలి

**డాక్టర్ ఎం.విజయశ్రీ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్**

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల 2026-27, విద్యా సంవత్సరానికి గాను ఈ కింద కనబరిచిన పారామెడికల్ కోర్సులకు అర్హత గల అభ్యర్థులు ఈనెల 5వ తేదీ నుండి అక్టోబర్ 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఎంఎల్ టి కోర్సుకు సంబంధించి 30 సీట్లు, డి ఓ ఏ కోర్సు కు సంబంధించి 10,సీట్లు, డి ఆర్ జి ఎ కోర్సు సంబంధించి 10, సీట్లు, డిఇ సి జి కోర్సు కు సంబంధించి 10, సీట్లు, డిఎంఐటి కోర్సుకు సంబంధించి 40 సీట్లు, డి ఎ ఓ టి టి కోర్సు కు సంబంధించి 30 సీట్లు మొత్తం 130 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ కోర్సులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. దరఖాస్తులు అనే వెబ్సైట్ నుండి పొందవచ్చునన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈనెల 14వ తేదీ లోపు ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపురం. అనే చిరునామాకు దరఖాస్తులు పంపాలన్నారు.

## న్యాయవాదులు రక్షణ చట్టం అమలు చేయాలి

**-రిలే నిరాహార దీక్షలు ప్రారంభం-ప్రజా సంఘాల మద్దతు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

న్యాయవాదులకు ఎంతో ప్రయోజనకరంగా మారిన న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని హిందూపురం బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని కోరుతూ న్యాయవాదులు బుధవారం విధులను బహిష్కరించి స్థానిక సద్భావన సర్కిల్ లో రిలేధ నిరాహార దీక్షలను ప్రారంభించారు. న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలకు వివిధ ప్రజా సంఘాలు సంఘీభావం తెలియజేశాయి. సీనియర్ న్యాయవాదులు హిదయతుల్లాఖాన్, శ్రీరాములు, తిమ్మారెడ్డి, మనోహర్ రెడ్డి, రవిచంద్ర, వెంకటేష్, రామిరెడ్డి, ఇందాద్, శ్రీనివాసులు, రఘునాథ్ రెడ్డి తదితరులు దీక్షలో బైఠాయించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, విధి నిర్వహణలో న్యాయవాదులు అనేక దాడులను ఎదుర్కోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక రాష్ట్రాల్లో న్యాయవాదులు రక్షణ కోసం స్వతహాగా బిల్లులు, చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలో తొలిసారిగా న్యాయవాదుల రక్షణ కోసం రాజస్థాన్ ప్రభుత్వం 2023లో న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును ఆమోదించడం జరిగిందన్నారు. దీనికి తోడు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన లు వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. న్యాయవాదులను ప్రజా సేవకులుగా భావించి రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగరాజు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, నాగేంద్ర, రకీబ్, అతిక్, గురునాథ్, అభిజిత్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.




## డి.హీరేహాల్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విస్తృత పర్యటన..

**- : మండలంలో అంగన్ వాడి కేంద్రాన్ని, డీఆర్డీఏ వెలుగు కార్యాలయాన్ని, విలేజ్ హెల్త్ క్లినిక్ ను, మడేనహళ్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..- : శానిటరీ కాంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలి**
**- : డ్రాప్ అవుట్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదు..జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా డి.హీరేహాల్ మండలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విస్తృతంగా పర్యటించారు. బుధవారం డి.హీరేహాల్ మండల కేంద్రంలోని కోట వీధిలో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న మెనూ వివరాలను, భోజన వసతులను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం డి.హీరేహాల్ మండల కేంద్రంలోని డీఆర్డీఏ వెలుగు కార్యాలయాన్ని తనిఖీ చేసి స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపడుతున్న శానిటరీ కాంప్లెక్స్/మరుగుదొడ్ల నిర్మాణ పనులను, వాటి పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శానిటరీ కాంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల పనితీరు, సంఘాల



రికవరీ, ఆర్థిక పురోగతి తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు బాగా పనిచేస్తున్నాయా లేదా, ఓవర్ డ్యూ ఏమైనా ఉందా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం డి.హీరేహాల్ లోని విలేజ్ హెల్త్ క్లినిక్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, వైద్యసేవలు నాణ్యతగా అందించాలని సూచించారు. ఆ తర్వాత మండలంలోని మడేనహళ్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, డ్రాప్ అవుట్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని, నాణ్యమైన విద్య బోధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ దాస నాయక్, ఏపీఎం రామకృష్ణ, సీసీలు, యానిమేటర్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి.. నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**అక్టోబర్ 26న చలో విజయవాడ -- అసెంబ్లీ ముట్టడి**

ప్రజా భూమి నార్పల

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నార్పల మండల కేంద్రంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో నియోజకవర్గ ముఖ్యుల సమావేశం హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జె. రాజారెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జె. రాజారెడ్డి మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో సింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, రైతుల బ్యాంకు రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సొంత ఇల్లు, ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 26న చలో విజయవాడ, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిపిఐ పిలుపునిచ్చిందని తెలిపారు. అనంతరం నార్పల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నార్పల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 94/1లో ఉన్న ప్రభుత్వ భూమిలో అనర్హుల పేర్లను తొలగించి, నిజమైన అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సర్వే




నంబర్ 94/1లో సుమారు 4 ఎకరాల 38 సెంట్ల ప్రభుత్వ భూమి ఉందని, గతంలో కొంత భూమిని ఇంటి స్థలాల కోసం కేటాయించి కొంతమందికి పట్టాలు కూడా ఇచ్చారని తెలిపారు. మిగిలిన భూమిని సొంత ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరారు. ఈ మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్కు సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నప్ప యాదవ్, పుట్లూరు మండల కార్యదర్శి డి. పెద్దయ్య, నార్పల మండల కార్యదర్శి ఎస్. గంగాధర, సింగనమల మండల కార్యదర్శి మధు యాదవ్, నార్పల సహాయ కార్యదర్శి సుధాకర్, బీకేఎస్ మండల సహాయ కార్యదర్శులు ఎస్. రామాంజనేయులు, ఆనంద్, కడువకల్లు రామంజి, పెద్ద పెద్దయ్య, నాగరాజు, వెంకటరమణ, శ్రీనివాసరావు, చిన్న తిరుపతయ్య, లలితమ్మ, భాష, డీహెచ్పీఎస్ పుట్లూరు మండల కార్యదర్శి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో అభివృద్ధి కనిపించలేదా?

**ఆర్భాటాలకే పరిమితమైన కూటమి ప్రభుత్వం నాయకులు - అభివృద్ధి లేదు ప్రచారాలే బోలెడు**
**మాజీ సమన్వయకర్త - వీరాంజనేయులు విమర్శలు**

ప్రజా భూమి శింగనమల

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో శింగనమల నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వానికి, నాయకులకు కనిపించడం లేదాఅని వైసీపీ శింగనమల మాజీ సమన్వయకర్త వీరాంజనేయులు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా, నియోజకవర్గంలో చెప్పుకోదగిన అభివృద్ధి పనులు ఎక్కడ చేపట్టారో చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం సింగనమలలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరాంజనేయులు మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో శింగనమల నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.శింగనమల చెరువును లోకలైజేషన్ చేసి ఒక టీఎంసీ నీటి కేటాయింపు



సాధించామని, ఎల్లనూరు, పుట్లూరు మండలాల పరిధిలోని చెరువులకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. తద్వారా సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు కృషి చేసినట్లు తెలిపారు. అలాగే వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన 'నాడు--నేడు' కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పరిచి, ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రతి పంచాయతీకి గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే), ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుతో పాటు మండల స్థాయిలో ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. తరిమెల గ్రామ సమీపంలో ని పెన్నా నదిపై వంతెన నిర్మాణం, నాయనవారిపల్లి--పోతురాజు కాలువ నుంచి సలకం చెరువు వరకు, సింగనమల నుంచి గార్లదిన్నె తదితర ప్రాంతాలకు రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వీరాంజనేయులు తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వానికి, నాయకులకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. కేవలం ఆర్భాటాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గ యూత్ కన్వీనర్ దిద్దుకుంట భాస్కర్రెడ్డి, తిరుపతయ్య, వీరనారాయణ, నాగేంద్ర, సాయినాథ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ను తొలగించాలి

**కళ్యాణదుర్గంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ -- రఘువీరారెడ్డి సంచలన వ్యాఖ్యలు**

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం




అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో బుధవారం మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కరణం భవన్ నుంచి గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల అధికారులపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "ఫేక్ ప్రధాని మోదీ.. ఫేక్ హోమ్ మినిస్టర్ అమిత్ షా.. ఫేక్ ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్" అంటూ రఘువీరారెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు కలిగించే విధంగా వ్యవహరిస్తున్న అధికారులను తొలగించాలని డిమాండ్ చేశారు. 2029లో కాంగ్రెస్దే అధికారం. 2029లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రఘువీరారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టబోతున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, మైనార్టీ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ శాలి దాదా గాంధీ, స్టేట్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నవాబ్ జాకీర్ హుస్సేన్, మహబూబ్బాషా, ఇమామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## సేవా జ్యోతి ర్యాలీలో పాల్గొన్న 'పురం' బిజెపి నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో బుధవారం సేవా జ్యోతి యాత్ర కార్యక్రమం భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్ష పసారం, ర్యాలీ జిల్లా పార్టీ కార్యాలయం నుండి సత్యమ్మ సర్కిల్ వరకు జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అధ్యక్షతన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సేవా జ్యోతి జిల్లా కన్వీనర్ మేడికుర్తి హరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఆల్ సెల్ స్టేట్ కన్వీనర్ కె.చిరంజీవి రెడ్డి పాల్గొని మోదీ 25 సంవత్సరాల పాలన గురించి వివరించారు. ఈ కార్యక్రమములో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఈ. భాగ్యలక్ష్మి గౌడ్, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పార్థసారథి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర దేవేంద్ర, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బిల్లు కుళ్ళాయప్ప యాదవ్, లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహ మూర్తి, రూరల్ అధ్యక్షులు చక్రపాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి రూ.2.01 లక్షల విరాళం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిర్మాణానికి మార్కెట్ యార్డు చైర్మన్ అశ్వర్థరెడ్డి రూ.2,01,116 విరాళంగా బుధవారం అందజేశారు. దేవస్థానం శాశ్వత సభ్యత్వం కోసంఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా అశ్వర్థరెడ్డి మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూలకుంట రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కే.ఎల్. ఆదినారాయణ, కే. హనుమంతరాయుడు, నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, నిమ్మకాయల రాము పాల్గొన్నారు.



ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
గురువారం 08 అక్టోబరు 2026

# హరిహర పుత్రునికి విశేష పూజలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వార్చన, అష్టోత్తర శతనామావళి తదితర పూజా కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సులతో కార్తీక మాసంలో 365 రోజులు ప్రతి బుధవారం విశేష పూజలు, ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం రోజున కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సాయంకాలం భజన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# తులసి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి

## - ఈపీఎఫ్, పారిశుధ్యం, రైతుబజారు సమస్యలపై చర్చ



ప్రజాభూమి, వేంపల్లె

శాసనమండలి సభ్యుడు (ఎమ్మెల్సీ), టిడిపి సీనియర్ నాయకుడు రామ్‌గోపాల్ రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు డా. నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఆయన వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, అధికారులతో స్థానికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చర్చించారు. అనంతరం సమీపంలోని తులసి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి శాలువా కప్పి రామ్‌గోపాల్ రెడ్డికి సాదర స్వాగతం పలికారు. గ్రామపంచాయతీ సిబ్బందికి గత 36 నెలలుగా అపరిష్కృతంగా ఉన్న ఈపీఎఫ్ సమస్య, పారిశుధ్య సమస్య, రైతుబజారులో రైతులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు ఇతర స్థానిక సమస్యలపై ఇరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, టిడిపి నాయకులు జి.వి. రమణ, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్వి. రమేష్, పోతిరెడ్డి శివ, జనసేన పార్టీ నాయకులు హరీష్, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంపురం, చిన్న కొండారెడ్డి కాలనీల్లో సమస్యలు పరిష్కారానికి కృషి - వైఎస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురం, చిన్న కొండారెడ్డి కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి మరియు వర్షపు నీటి కాలవల సమస్యలను వైకాపా నాయకులు వైఎస్ మనోహర్ రెడ్డి బుధవారం పరిశీలించారు.పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్య క్షుడు పార్నపల్లి కిషోర్ లతో కలిసి కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణంలో భూగర్భ మురుగునీటి పనుల వల్ల రోడ్లపై ఏర్పడిన ఇబ్బందులు, వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు అవసరమైన కాలవల వ్యవస్థపై అధికారులతో చర్చించి పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షుడు హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురం జడ్పీ పాఠశాలలో మంచినీటి శుద్ధి యంత్రం ప్రారంభం

## విరాళమిచ్చిన భూమిరెడ్డి సాయిశ్రీనివాస్ రెడ్డి

## - ప్రారంభించిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, సింహాద్రిపురం

సింహాద్రిపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తనయుడు భూమిరెడ్డి సాయిశ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో మంచినీటి శుద్ధి



యంత్రాన్ని విరాళంగా అందజేశారు.ఈ యంత్రాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ఈ యంత్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి అనురాధ, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు ఖాదర్ బాషా, అరుణకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రవిచంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఆర్థిక వ్యవహారాలపై ఎమ్మెల్సీ పరిశీలన

## - జీతాలు, పీఎఫ్ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

## - భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య, ఎంపీడీవో కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, పంచాయతీ ఈఓ కవితతో కలిసి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీ ఆర్థిక వ్యవహారాలను పరిశీలించారు. నిధుల కొరత కారణంగా పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, సిబ్బంది జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన ఈపీఎఫ్, ఎల్ఐసీ సొమ్ము కూడా నిలిచిపోయిందన్నారు. ఈ సమస్యలపై పంచాయతీరాజ్ కమిషనర్, సంబంధిత అధికారులతో చర్చించామని, రెండు మూడు రోజుల్లో జీతాలు, పీఎఫ్ సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించడం ద్వారా పంచాయతీకి సుమారు రూ.10 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. ప్రజలు పన్నులు చెల్లించే సమయంలో తప్పనిసరిగా సరైన రశీదు తీసుకోవాలని సూచించారు. స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో పన్నులు కూడా చెల్లించవచ్చని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవీ రమణ, పోతిరెడ్డి శివ, ఆర్వీ రమేష్, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, పూర్ణచంద్ర రెడ్డి, ప్రకాష్, జనసేన పార్టీ నాయకులు హరీష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ

## - వివిధ సంక్షేమ ప్రయోజనాలు పొందొచ్చు

## - జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు



ప్రజాభూమి, వేంపల్లె

భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పట్టణంలో 15 మంది కార్మికులకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బల్లారపు రామాంజనేయులు మాట్లాడుతూ గుర్తింపు కార్డు కలిగిన కార్మికులకు వివాహం, ప్రసవం, ప్రమాదాలు, మరణం తదితర సందర్భాల్లో వివిధ సంక్షేమ ప్రయోజనాలు అందే అవకాశం ఉందన్నారు. వివిధ ప్రయోజనాల ద్వారా గరిష్ఠంగా రూ.80 వేల వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కార్మికులకు మరింత ఆర్థిక భద్రత కల్పించేలా ప్రభుత్వం అదనపు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అర్హులైన కార్మికులు సంక్షేమ ప్రయోజనాల కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, అయితే వేంపల్లె మండలంలోని కొన్ని సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం లేదని తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాలాజీ, నాగేశ్వరరావు, భాషా, బాబా, ఫక్రుద్దీన్, శివ, శీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోశాల అభివృద్ధికి సహకరించాలి

## -ట్రస్ట్ అధినేత వెంకట నరసింహస్వామి



ప్రజాభూమి, సిద్ధవటం: గోశాల అభివృద్ధికి దాతలు, ప్రజలు తమవంతు సహకారం అందించాలని పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి గోశాల ట్రస్ట్ అధినేత వెంకట నరసింహస్వామి కోరారు. మండలంలోని మొహిద్దిన్ సాహెబ్ పల్లె సమీపంలోని గోశాల వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో గోమాతలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఆవులమర్రి గుట్ట కింద నుంచి గోశాల వరకు పైప్‌లైన్ ఏర్పాటు పనులు చేపట్టినట్లు తెలిపారు. సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఈ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. గోశాల అభివృద్ధి, గోమాతల సంరక్షణకు మరింత సహకారం అవసరమని, దాతలు ముందుకు వచ్చి తమ వంతు చేయూత అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత వెంకట నరసింహస్వామి, హరికృష్ణ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సమాయత్తం - ఉన్నత స్థాయి అధికారుల సమీక్ష



ప్రజాభూమి, పులివెందుల

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధివిధానాలపై మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ఛాంబర్లో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ తానూజ, మున్సిపల్ ప్రత్యేక అధికారి చిన్నయ్య, పోలీస్ సబ్ డివిజన్ అధికారి మురలీనాయక్, సీఐ, ఎస్ఐలు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, అనుసరించా ల్సిన విధివిధానాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసే ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# కడప జిల్లా హాకీ క్రీడాకారులకు జాతీయ స్థాయి అవకాశం



ప్రజాభూమి,పులివెందుల

కడప జిల్లా హాకీ అసోసియేషన్‌కు చెందిన పరాన్ ఖాన్, హేమంత్ లు 16వ హాకీ ఇండియా సీనియర్ మెన్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన హాకీ ఆంధ్రప్రదేశ్ జట్టులో స్థానం సంపాదించారు.ఈ జాతీయ స్థాయి పోటీలు ఝాన్సీలో ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహించబడను న్నాయి. అదేవిధంగా కడప జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎం. శేఖర్ హాకీ ఆంధ్రప్రదేశ్ జట్టు మేనేజర్‌గా ఎంపికయ్యా రు.ఈ సందర్భంగా కడప జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు రవిచంద్రన్ , హాకీ కడప అడ్వైజర్ శ్రీనివాసులు, కడప జిల్లా సీనియర్ హాకీ క్రీడాకారులు పరాన్ ఖాన్, హేమంత్ లను మేనేజర్‌గా ఎంపికైన ఎం. శేఖర్ లను అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.కడప జిల్లా హాకీకి గర్వకారణమైన ఈ ఎంపికతో క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# న్యూఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఎంపీ అంబికా ఘన స్వాగతం



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ఢిల్లీ పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సహచర ఎంపీలతో కలిసి ఢిల్లీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో పాటు పలువురు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ కానున్నారు. సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమం లో పాల్గొననున్నారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి అంశాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు, నదుల అనుసంధానం, గోదావరి వరద జలాల సద్వినియోగం తదితర అంశాలపై కేంద్రంతో చర్చించనున్నారు.

# యువత భవిష్యత్‌కు కూటమి ప్రభుత్వం భరోసా

## - పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్.. యువతకు నైపుణ్య శిక్షణ

## - టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్రంలోని యువత భవిష్యత్‌కు టిడిపి కూటమి ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, నిరుద్యోగ యువత సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్ తదితర పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఉన్నత విద్యను ప్రోత్సహిస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తోందన్నారు. రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలు, పెట్టుబడులను ప్రోత్సహించడంతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# వ్యసనాలకు దూరంగా ఉండాలి

## నషా ముక్త్ భారత్ అభియాన్‌లో పోలీసుల ప్రతిజ్ఞ



ప్రజాభూమి, సిద్ధవటం: భాకరపేటలోని 11వ బెటాలియన్ ఏపీఎస్పీలో బెటాలియన్ కమాండెంట్, ఎస్పీ (ఎన్‌సీ) కె. ఆనందరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్--అడిక్షన్ ఫ్రీ ప్లెడ్జ్ మెగా క్యాంపెయిన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కమాండెంట్ కె. ఆనందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బెటాలియన్ అధికారులు, సిబ్బంది, నూతనంగా నియమితులైన పోలీసు కానిస్టేబుళ్లతో వ్యసన రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలు, మద్యం, పొగాకు తదితర వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో భాగంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు, మాదకద్రవ్యాల వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించే వీడియోను ప్రదర్శించారు. 'వ్యసనానికి నో చెప్పండి--ఆరోగ్యకరమైన జీవితానికి స్వాగతం పలకండి' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ కె. వెంకటప్ప, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్‌సీటీపీసీలు, బెటాలియన్ సిబ్బంది, నూతనంగా నియమితులైన పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మోదీ ప్రజాసేవకు సంఘీభావంగా నమో సేవా సంకల్ప పాదయాత్ర



ప్రజాభూమి, సిద్ధవటం: భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పురస్కరించుకొని కడప నుంచి ఒంటిమిట్ట దేవాలయం వరకు చేపట్టిన నమో సేవా సంకల్ప పాదయాత్ర బుధవారం సిద్ధవటం మండలంలోని సాయినగర్, ఉప్పరపల్లి గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ పాదయాత్రలో పాల్గొన్న డీజేవైఎం రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జి గుడిపాటి సుబ్బరాజు, జిల్లా అధ్యక్షుడు మల్లికార్జునను శాలువాలతో సత్కరించి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ఏపీ అభివృద్ధికి ప్రధాని మోదీ చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు తపస్య విద్యార్థి సన్నీ బాబు ఎంపిక



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు నగిరిగుట్టలో ఉన్న తపస్య జూనియర్ కళాశాల విద్యార్థి సన్నీ బాబు రాష్ట్రస్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ చంద్రప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ రవిశంకర్ రెడ్డి తెలిపారు.సెప్టెంబర్ 19న కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన సెలక్షన్లలో మంచి ప్రతిభ కనబరచి సన్నీ బాబు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని వారు తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ సీనియర్స్ పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సన్నీ బాబు ముందు ముందు క్రీడారంగంలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తూ అభినందించారు.తపస్య జూనియర్ కళాశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలోనూ రాణిస్తున్నారని వారు పేర్కొన్నారు.

# నూతన మద్యం దుకాణాలకు 14 దరఖాస్తులు

## - నేడు లక్కీ డ్రా ద్వారా ఎంపిక



ప్రజాభూమి, సిద్ధవటం: అట్లూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో నూతన మద్యం దుకాణాల ఏర్పాటుకు 14 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా అందినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. బుధవారం సిద్ధవటంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భాకరాపేటకు ఒకటి, మాధవరానికి రెండు, మాచుపల్లికి ఒకటి, కొత్త మాధవరానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు వివరించారు. మిగిలిన దరఖాస్తులు ఆయా మండలాల్లోని దుకాణాలకు సంబంధించినవని తెలిపారు. నూతన మద్యం దుకాణాలకు దరఖాస్తుదారుల ఎంపికను గురువారం జిల్లా కలెక్టరేట్‌లో లక్కీ డ్రా ద్వారా నిర్వహించనున్నట్లు సీఐ రాజశేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల ఆహ్వాన పుస్తకాల ఆవిష్కరణ

## - 11 నుంచి 21 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు..

## - 20న శ్రీ వాసవి మాత గ్రామోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించనున్న 2026 దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పుస్తకాలను బుధవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో పుస్తకాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 నుంచి 21వ తేదీ వరకు శరన్నవరాత్రి దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 20వ తేదీ రాత్రి వివిధ వేషధారణలు,మంగళ వాయిద్యాలు, కనకతప్పెట్లు, బాణసంచా, విద్యుత్ దీపాలంకరణల నడుమ వాసవి మాత గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ శ్రీ వాసవి కళ్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాల విశిష్టత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలు, అమ్మవారి అలంకరణల వివరాలను భక్తులకు తెలియజేసేలా ప్రత్యేక పుస్తకాలను రూపొందించినట్లు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా స్వాగత ముఖద్వారాలు, పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణతో పాటు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 08 అక్టోబరు 2026

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పసుపు -కుంకుమతో ఘన సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర వన్నె కుల డైరెక్టర్ తేజవతి, బీడీ బాలాజీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి సిడిపిఓ కృష్ణవేణి గర్భిణీ స్త్రీలకు పసుపు--కుంకుమ పెట్టి, వారిని సత్కరించడంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణుల ఆరోగ్యం, పౌష్టికాహారం, తల్లి--బిడ్డ సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాధాన్యత, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను వివరించారు. పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, బాలల ప్రాథమిక విద్యలో అంగన్వాడీ కార్యకర్తల సేవలు కీలకమని కార్యక్రమంలో పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా దీదీలను ఘనంగా సత్కరించారు. వారి సేవలను అభినందిస్తూ శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకుడు సామంచి శ్రీనివాస్ పాల్గొని సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బిడి బాలాజీ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నరేష్, పురుషోత్తం రెడ్డి,అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, మహిళలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి నాయకుడురాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన(సిసి రోడ్లకు) భూమి పూజ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట మండలం జి పాలెం పంచాయితీ పరిధిలోని పద్మా నగర్ లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం అధికారులు శ్రీకారం చుట్టారు. టిడిపి సీనియర్ నాయకులు జీపాలెం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్ల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవిచంద్ర టిడిపి మండల అధ్యక్షులు ముని చంద్రారెడ్డి సీనియర్ నాయకులు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయపాలం పంచాయతీ సెక్రటరీ సుబ్బారెడ్డి, నాయుకులు, పద్మా నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి కారు నడిపినందుకుగాను 10 రోజులు సామాజిక సేవ శిక్ష విధించిన కోర్టు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట మండలానికి చెందిన ఏ మునికృష్ణ మద్యం సేవించి కారును నడిపిన నేరానికి సంబంధించి నిందితుడు నేరాన్ని అంగీకరించినందున న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిందితుడికి కమ్యూనిటీ సర్వీస్ (సామాజిక సేవ) విధించడం సముచితమని ఈ న్యాయస్థానం తీర్పునిచ్చింది. అందువల్ల, ( బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 23 ప్రకారం కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా, నిందితుడు రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను మరియు రేణిగుంట ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి, పరిశుభ్రతను నిర్వహించాలి. ఈ సేవను 10 రోజులపాటు, 07-10-2026 నుండి 16-10-2026 వరకు నిర్వహించాలి. కమ్యూనిటీ సర్వీస్ నిర్వహించే సమయంలో రేణిగుంట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ) జారీ చేసే సూచనలను నిందితుడు తప్పనిసరిగా పాటించాలి అని తెలిపారు. నిందితుడు నిర్వహించే కమ్యూనిటీ సర్వీస్ పనులను రేణిగుంట పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పర్యవేక్షించాలి. నిందితుడు అప్పగించిన పనులను పూర్తి చేసినట్లు ధృవీకరించే ఫోటోలతో కూడిన కంప్లయన్స్ రిపోర్టును 17-10-2026 ఉదయం 10:30 గంటలలోపు ఈ న్యాయస్థానానికి సమర్పించాలి కోరారు. పై ఆదేశాలను నిందితుడు పాటించడంలో విఫలమైతే, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయి వివరించారు. 2026 అక్టోబర్ 07వ తేదీన బహిరంగ న్యాయస్థానంలో శిక్ష విధించినట్టు రేణిగుంట పోలీసులు తెలిపారు.

## పల్లె పండుగతో గ్రామాభివృద్ధికి ఊతం

### తిరుమూరులో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ పనులకు శ్రీకారం చుట్టిన తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి కుంచం దయాకర్

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పనుల్లో భాగంగా వాకాడు మండలం తిరుమూరు పంచాయతీలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు.తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి కుంచం దయాకర్ సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కుంచం దయాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారుల నిర్మాణం కీలకమన్నారు.సిమెంట్ రోడ్ల నిర్మాణంతో గ్రామంలోని ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.తిరుమూరు పంచాయతీలో చేపడుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసి, ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ అవసరాలను గుర్తించి దశలవారీగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంకయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం..!

## ఫార్మా, బయో, మెడికల్ సైన్సెస్‌పై విద్యార్థులకు అవగాహన..

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:





మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ సౌజన్యంతో "ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, బయోసైన్సెస్ అండ్ మెడికల్ సైన్సెస్ " అనే అంశంపై 4వ అంతర్జాతీయ సదస్సు బుధవారం నుంచి అట్టహాసంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సులో ఫార్మా, బయో, మెడికల్ సైన్సెస్ అనుసంధానం చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి మలేషియాలోని యూనివర్సిటీ ఆఫ్ మలయాకి చెందిన ట్రోపికల్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ రీసెర్చ్ సెంటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ 'లో వాన్ లున్" ముఖ్య అతిథిగా అలాగే 'డాక్టర్ విపిన్స్ క్లాస్‌రూమ్' వ్యవస్థాపకులు, కంప్యూటేషనల్ బయాలజిస్ట్ డాక్టర్ విపిన్ సింగ్ విశిష్ట అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఇటువంటి అంతర్జాతీయ సదస్సులు విద్యార్థులు, యువ పరిశోధకులలో కొత్త ఆలోచనలను రేకెత్తించడమే కాకుండా, వినూత్న పరిశోధనల పట్ల ఆసక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయి నిపుణుల అనుభవాలు, పరిశోధనా ఫలితాలను పంచుకోవడం ద్వారా బయో, ఫార్మా, మెడికల్ రంగాలలో ఎదురవుతున్న నూతన సవాళ్లకు తగిన పరిష్కారాలను కనుగొనడానికి, సమాజ ఆరోగ్య రక్షణకు ఉపయోగపడే ఆవిష్కరణలు రూపుదిద్దుకోవడానికి ఈ వేదిక ఎంతగానో తోడ్పడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివి రమణ మాట్లాడుతూ వైద్యరంగంలో ప్రస్తుతం 'పర్సనలైజ్డ్ మెడిసిన్' విప్లవాత్మక మార్పులు తెస్తోంది. ప్రతి ఒక్కరి శరీర తత్వానికి తగినట్లుగా చికిత్స అందించడమే దీని ప్రధాన ఉద్దేశం. మరి వైద్యంలో ఇన్ని కొత్త పద్ధతులు వస్తున్న వేళ, మన విద్యా విధానంలో ఆవిష్కరణలు ఎందుకు వెనుకబడుతున్నాయి? దేశమంతటా విద్యార్థులంతా ఒకే రకమైన సిలబస్, ఒకే రకమైన డిగ్రీలు చదవాల్సి రావడం ప్రధాన సమస్యగా మారుతోంది. నచ్చిన పుస్తకాలు చదివే వెసులుబాటు ఉన్నప్పటికీ, సొంతంగా ప్రయోగాలు చేసి అనుభవం సంపాదించే అవకాశాలు లేకపోవడమే కొత్త ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తోంది ఇలాంటి సమయంలోనే సెమినార్లు, కాన్ఫరెన్సుల పాత్ర అత్యంత కీలకమవుతుంది. మన విద్యా విధానంలోనూ, విద్యార్థుల ఆలోచనల్లోనూ అలాంటి ప్రత్యేకత, ప్రయోగపూర్వక జ్ఞానం తోడైనప్పుడే నిజమైన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఫార్మా, బయో ప్రాణ విజ్ఞాన వైద్య రంగాల్లో వస్తున్న నూతన పరిశోధనలు, ఆవిష్కరణలపై చర్చించేందుకు ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందని రిజిస్ట్రార్ డాక్టర్ కె. సారధి, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ అవిరేణి శ్రీనివాసులు , డీన్ ఆఫ్ ది స్కూల్ డాక్టర్ జయప్రకాష్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, ఆసుపత్రులు, ఫార్మసీ రంగానికి చెందిన నిపుణులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

### -సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. బుధవారం హిందూపురం తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హియరింగ్ అనంతరం తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. మరణించిన వారు, ఒకటికి మించి చోట్ల ఓటు కలిగి ఉన్నవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వారు తదితర కారణాలతో తొలగించిన ఓట్లను పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించాలని తెలిపారు. ఓటు తొలగించిన వ్యక్తి అర్హుడని తేలితే, నిబంధనల ప్రకారం పునఃపరిశీలించి ఓటర్ల జాబితాలో పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుత జాబితాలో పేరు లేని అర్హులైన వ్యక్తులు నిర్దేశిత దరఖాస్తు ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. 18, 19 సంవత్సరాల యువతతోపాటు తొలిసారి ఓటు హక్కు పొందనున్న యువతీ యువకుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హత కలిగిన యువతను గుర్తించి ఓటర్లుగా నమోదు చేసేలా క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ఇంటింటి స్థాయిలో పరిశీలన చేపట్టాలని సూచించారు. అనర్హులైన ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించడంతోపాటు అర్హులైన ఏ ఒక్కరి ఓటు హక్కు కోల్పోకుండా చూడటం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. హియరింగ్ అనంతరం తొలగించిన ఓట్లపై ఆధారాలతో కూడిన విచారణ జరిపి, అర్హులైన వారికి తిరిగి నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం పాటించాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ వెంకటేశు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, సహాయ కమిషనర్ క్రాంతికుమార్, మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారి అబ్దుల్ సత్తార్, మండల ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ మహేష్‌తోపాటు పట్టణ, రూరల్ మండలాల పరిధిలోని పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## నకిలీపత్రాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడుతున్న

# అక్రమ దారుడు పై చర్యలు తీసుకోండి: బంగారమ్మ..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, వాటిని నకిలీ పత్రాలను సృష్టించి కబ్జాలకు పాల్పుతున్న భూ ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలంటూ వృద్ధురాలు బంగారమ్మ వేడుకుంది. మండలంలోని గంగుడుపల్లి పంచాయతీకి చెందిన కేపి. గంగిరెడ్డి, అతని కుమారుడు హరికిషన్‌లు ప్రభుత్వం భూములతో తమ భూములను సైతం ఆక్రమించుకుని తమపైనే తప్పుడు కేసులు పెట్టి వేధించడంపై ఆమె మంళవారం చంద్రగిరిలో విలేకర్ల సమావేశంలో ఆమె ఆవేదన వ్యక్తపరిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గంగుడుపల్లి పంచాయతీలోని వాగు, గుట్ట పోరంబోకులను గంగిరెడ్డితో పాటు ఆయన కుమారుడు ఆక్రమణలకు పాల్పడుతూ దౌర్జన్యాలకు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. గత కొన్నేళ్లుగా ఈ తంతు జరుగుతున్నప్పటికి తనకు ఉన్న పలుకుబడితో చెలామణి చేస్తున్నారంటూ ఆమె ఆరోపించింది. గండుగుపల్లికి చెందిన కేపి. గంగిరెడ్డి రికార్డులను సృష్టించి అధికారులను సైతం బురిడి కొట్టిస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. దోర్నకంబాల లెక్కదాఖల సర్వే నంబరు 365/8, 369/19, 365/11, 365/22లోని సుమారు 12 ఎకరాలకు పైగా గుట్ట, వాగు పోరంబోకులను ఆక్రమించుకుని తను అక్రమంగా ఫెన్సింగ్ వేసుకున్నట్లు ఆమె తెలిపారు. దీనికి తోడు తన కుమారుడుకు చెందిన సర్వే నంబరు 365/18లోని 43 సెంట్లను గంగిరెడ్డి ఆక్రమించుకున్నాడని, ఇదేమిటని అడిగితే తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేసింది.తమ భూములను ఆక్రమించుకున్న గంగిరెడ్డిను ఇదేమిటని ప్రశ్నిస్తే తమపై తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నాడని బంగారమ్మ వాపోయింది. గత కొన్నేళ్లుగా గంగిరెడ్డి ఆక్రమలపై తాము పోరాడుతున్నామని, ఇప్పటికే కోర్టుల్లో సైతం సివిల్ కేసులు నడుస్తున్నట్లుగా ఆమె తెలిపింది.

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, ఆర్డీఓ, జేసీ కోర్టులో సైతం కేసులు వేయడంతో అవి నకిలీ పత్రాలను అధికారులు గుర్తించామని, నకిలీ ఎఫ్ఎంబి జిల్లా సర్వేయర్ సైతం ధృవీకరించినట్లు ఆమె తెలిపింది. సాక్ష్యాధారాలతో తాము న్యాయం పోరాటం చేస్తుంటే పోలీసులకు తప్పుడు ఫిర్యాదులు చేసి, తనతో పాటు తన కుటుంబాన్ని గంగిరెడ్డి వేధిస్తున్నాడని ఆమె ఆవేదన లోనైంది. దీనిపై జిల్లా అధికారులు స్పందించి, తప్పుడు పత్రాలను సృష్టించి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని, అలాగే తన కుమారుడు భూమిని అక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే బొజ్జల ఆశీస్సులతో గోకులం షెడ్లకు భూమి పూజ

### -: గాలి మురళి నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

నియోజకవర్గంలోని , తొట్టంబేడు మండలం కొనతనేరి గ్రామపంచాయతీ నందు కొనతనేరి గ్రామంలో ఆరు ఆవుల ఉన్న షెడ్డు కు రెండు లక్షల రూపాయలు, గుర్రప్ప నాయుడు కండ్రిగ హరిజనవాడ నందు నాలుగు ఆవుల ఉన్న షెడ్డు కు ఉపాధి హామీ ద్వారా ఒక లక్ష 85 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ షెడ్లకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు భూమి పూజ చేసి త్వరగా ప్రారంభోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని గ్రామస్తులను మరియు లబ్ధిదారులను కోరడం జరిగింది. ఈ షెడ్లను త్వరగా పూర్తిచేసిన వెంటనే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం చేయాలని గ్రామస్తులు లబ్ధిదారులను కోరడం జరిగింది.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో భారీ జాబ్ మేళా

### శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం జనసేన పార్టీ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి సారి జనసేన పార్టీ కార్యాలయంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనుంది. బ్లూ స్టార్ ఏసీ కంపెనీ ఆధ్వర్యంలో భారీ ఉద్యోగ నియామక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన నాయకులు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థాన చైర్మన్, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయి ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం జాబ్ మేళా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని, ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది మంచి అవకాశమని, శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు ఎప్పుడు జనసేన పార్టీ అందుబాటులో ఉంటుందని ప్రజల కష్టాలను సమస్యలను ఎప్పుడూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో తాము ముందుంటామని మాట్లాడడం జరిగింది.



# తొట్టంబేడు మండల ఎంపీపీ రేసులో కన్న - ప్రతాప్ రెడ్డి వైపే

## ఎమ్మెల్యే ఆశీస్సులు కూడా ఈయనకే..!

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ తొట్టంబేడు మండల రాజకీయం తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. ప్రస్తుతం మండలంలో అందరి చూపు టీడీపీ సీనియర్ నాయకుడు, ప్రజాదరణ పొందిన నేత కన్నలి ప్రతాప్ రెడ్డి వైపే నిలిచింది. పార్టీ కష్టకాలంలో కొండంత అండగా నిలిచి, కార్యకర్తలకు ధైర్యాన్ని నూరిపోసి, మండలంలో టీడీపీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంలో ప్రతాప్ రెడ్డి వహించిన పాత్ర అద్వితీయం. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి సమీప బంధువైన ఆయన.. కేవలం బంధుత్వంతో కాకుండా తన స్వయం కృషి, నిరంతర ప్రజాసేవతో ఎంపీపీ (మండల పరిషత్ అధ్యక్షులు) రేసులో ముందువరుసలో నిలిచారు. ఎమ్మెల్యే ఆశీస్సులు కూడా ఈయనకే పుష్కలంగా ఉండటంతో, తొట్టంబేడు మండల పీఠం కన్నలి ప్రతాప్ రెడ్డిని వరించడం ఖాయమనే ప్రచారం సర్వత్రా వ్యక్తమవుతోంది.

**పార్టీ కష్టకాలంలో కొండంత అండ..!**

వైసీపీ హయాంలో రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అణచివేత ధోరణి సాగిన సంగతి తెలిసిందే. కనీసం టీడీపీ జెండా ఎగరవేసేందుకు కూడా భయపడే పరిస్థితులు నెలకొన్న తరుణంలో, కన్నలి ప్రతాప్ రెడ్డి అడ్డంకులను ఎదుర్కొని నిలబడ్డారు. ఎటువంటి బెదిరింపులకు లొంగకుండా తొట్టంబేడు మండలంలో పార్టీని ముందుకు నడిపించారు. వైసీపీకి చెందిన జడ్పీటీసీని టీడీపీలోకి ఆహ్వానించి, పార్టీలో చేర్పించడంలో ఆయన కీలక భూమిక పోషించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సాగినప్పుడు, ప్రతాప్ రెడ్డి అత్యంత క్రియాశీలక పాత్ర పోషించి పాదయాత్ర దిగ్విజయానికి అహోరాత్రులు శ్రమించారు.

**270 కుటుంబాలకు ఉపాధి.!**

పెద్దకన్నలికి చెందిన ప్రతాప్ రెడ్డి కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా స్వయం సమృద్ధి సాధించిన పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. తన సొంత గ్రామం సమీపంలో అట్టల తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేసి, స్థానికంగా సుమారు 270 మంది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నారు. అనేక కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తూ, గ్రామీణ ప్రాంతంలో పారిశ్రామిక వికాసానికి బాటలు వేశారు.

**ఆలయ పునరుద్ధరణ -- ఆధ్యాత్మిక సేవ**



పెద్దకన్నలి సమీపంలోని చారిత్రాత్మక అగస్తీశ్వరస్వామి ఆలయం తీవ్ర శిథిలావస్థకు చేరడంతో, దానిని పునర్నిర్మించాలని ప్రతాప్ రెడ్డి సంకల్పించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో, ఆలయానికి విస్తృత స్థాయిలో మరమ్మతులు చేయించి నూతన వైభవాన్ని తీసుకువచ్చారు. పురాతన ఆలయ పునరుద్ధరణ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా భక్తుల నుంచి ప్రశంసలు అందుకని ఆధ్యాత్మిక రంగంలోనూ తన ప్రత్యేకతను చాటుకున్నారు.

**రైతన్నల ఆపద్బాంధవుడు -- నిరంతర ప్రజాసేవ**

"పిలిస్తే పలికే నేత"గా కన్నలి ప్రతాప్ రెడ్డికి మండల వ్యాప్తంగా మంచి పేరుంది. పేదలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించి ఆర్థిక, నైతిక సాయం అందించడం ఆయనకు అలవాటు. ముఖ్యంగా తొట్టంబేడు మండలంలో రైతు సమస్యలపై ఆయన ఎల్లప్పుడూ ముందుండి పోరాడారు. రైతాంగానికి ఏ సమస్య వచ్చినా అధికారులతో మాట్లాడి పరిష్కరించడంలో ప్రతాప్ రెడ్డి నిరంతరం శ్రమిస్తుంటారు.

**ప్రతాప్ రెడ్డితోనే తొట్టంబేడు సమగ్రాభివృద్ధి..!**

కష్టకాలంలో పార్టీని కాపాడుకుని, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కన్నలి ప్రతాప్ రెడ్డికి ఎంపీపీ పదవి ఇవ్వడమే సముచితమని మండల ప్రజలు, పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో కోరుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ బాటలో సాగుతూ, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మార్గదర్శకత్వంలో పనిచేస్తున్న ఆయనకు ఎంపీపీ బాధ్యతలు అప్పగిస్తే తొట్టంబేడు మండలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతారని స్థానికులు బలమైన నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పోషణతోనే ఆరోగ్యకరమైన తరానికి బలమైన పునాది...!

- పోషకాహార లోపం లేని జిల్లాగా కడపను తీర్చిదిద్దడమే లక్ష్యం
- 'మన అంగన్‌వాడీ--మన బాధ్యత'తో పోషణ మాసం విజయవంతం
- అంగన్‌వాడీల బలోపేతానికి సమాజ భాగస్వామ్యం అవసరం
- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి ప్రతినిధి,కడప : జిల్లాలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది గత కొన్నేళ్లుగా చేస్తున్న సమష్టి కృషి వల్ల ఆరోగ్యం, పోషణకు సంబంధించిన సూచీల్లో గణనీయమైన పురోగతి సాధ్యమైందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివరించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం--2026 జిల్లా స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో పోషణ మాసం విజయవంతంగా కొనసాగడానికి చేపట్టిన చర్యలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెల రోజుల పాటు నిర్వహిస్తున్న "పోషణ మాసం" కేవలం ప్రభుత్వ శాఖల కార్యక్రమంగా కాకుండా ప్రజలందరి భాగస్వామ్యంతో నిర్వహించాల్సిన సామాజిక ఉద్యమంగా భావించాలన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సమతుల్యమైన పోషకాహారం అందించడం, రక్తహీనతను తగ్గించడం, తల్లులు, పిల్లల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం, బాలల సమగ్ర వికాసానికి అవసరమైన వాతావరణం కల్పించడం వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో చేపట్టిన నిరంతర చర్యలు అభినందనీయం అన్నారు. ఆకాంక్ష జిల్లా, ఆకాంక్ష మండల కార్యక్రమాల్లో ఆరోగ్యం, పోషణ అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ఈ అంశాల్లో కడప జిల్లా వరుసగా త్రైమాసికాల్లో దేశంలో అగ్రస్థానంలో నిలవడం వెనుక క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావం, పటిష్టమైన అమలు విధానం ప్రధాన కారణమని తెలిపారు. ఈ విజయానికి కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగం, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బందిని అభినందించారు. ఆరోగ్యం, పోషణ రెండు వేర్వేరు అంశాలు కాదని, రెండూ పరస్పరం అనుసంధానమై ఉంటాయని కలెక్టర్ వివరించారు. తల్లి ఆరోగ్యం, శిశువు ఆరోగ్యం, చిన్నారుల ఎదుగుదలతో పాటు పెద్దల ఆరోగ్యానికి కూడా సమతుల్యమైన, సంపూర్ణమైన పోషకాహారమే పునాది అని తెలిపారు. శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాల్లో ఏదైనా లోపిస్తే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు వారి అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సమతుల్యమైన పోషకాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందని, అందించే ఆహార నాణ్యత, పంపిణీ, అమలును నిరంతరం పర్యవేక్షించే విధానాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే పోషకాహారం అందించడంతో పాటు కుటుంబాల్లో ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకురావడం కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లలకు ఏం తినాలో చెప్పడంతో పాటు ఏం తినకూడదో కూడా స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, అధికంగా తయారీ ప్రక్రియకు గురైన చిరుతిళ్లు, శీతల పానీయాలు, బిస్కెట్లు, చాక్లెట్లు తదితరాలకు చిన్నారులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఆకర్షణీయమైన రుచి, రూపం, ప్యాకింగ్‌తో మార్కెట్లోకి వస్తున్న ఇలాంటి పదార్థాల్లో సహజమైన పోషక విలువలు తక్కువగా ఉండే అవకాశం ఉందని, అధిక తయారీ ప్రక్రియ కారణంగా పీచు వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గే అవకాశం ఉందని వివరించారు. అందువల్ల




పిల్లలకు ఇటువంటి ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి సహజమైన, స్థానికంగా లభించే పోషకాహారాన్ని అలవాటు చేయాలని సూచించారు. మంచి ఆహారపు అలవాట్లను చిన్న వయస్సు నుంచే పిల్లలకు నేర్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా రెండు నుంచి ఐదేళ్ల వయస్సు వరకు పిల్లలకు ఆటలు, కథలు, మాటలు, బొమ్మలు వంటి సులభమైన పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం, అనారోగ్యకరమైన ఆహారం మధ్య తేడాను వివరించాలని సూచించారు. చిన్న వయస్సులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు చెప్పే విషయాలు పిల్లల మనసుల్లో బలంగా నాటుకుపోతాయని, అందువల్ల ఈ దశలో కల్పించే అవగాహన వారి జీవితాంతం ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. స్థానికంగా తక్కువ ఖర్చుతో లభించే పోషకాహారాన్ని కుటుంబాలు ఎక్కువగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బొప్పాయి తక్కువ ఖర్చుతో విటమిన్ 'ఎ', 'సి' వంటి ముఖ్యమైన పోషకాలను అందించే మంచి పండు అని, ఇలాంటి స్థానికంగా లభించే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు తదితరాలను రోజువారీ ఆహారంలో భాగం చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు దక్షిణ భారతదేశంలో బియ్యం ఆధారిత ఆహారం ఎక్కువగా తీసుకునే అలవాటు ఉందని, ఫలితంగా ఆహారంలో కార్బోహైడ్రేట్ల శాతం అధికంగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. బియ్యం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభించినప్పటికీ, కేవలం శక్తిని అందించే ఆహారంతో సంపూర్ణ పోషణ సాధ్యం కాదని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు శరీర నిర్మాణం, ఎదుగుదల కోసం ప్రోటీన్ తగిన మోతాదులో అందాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా చిన్నారుల మెదడు అభివృద్ధికి అవసరమైన ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు, ఒమేగా కొవ్వు ఆమ్లాలు కూడా తగిన మోతాదులో లభించేలా ఆహారంలో వైవిధ్యం ఉండాలని సూచించారు. అన్నంతో పాటు కొద్దిపాటి కూర లేదా పప్పుతో భోజనం పూర్తయిందని భావించకుండా ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు తదితర పోషక పదార్థాలను సమతుల్యంగా ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల ఆహారంలో ప్రోటీన్, విటమిన్లు, ఖనిజ లవణాలు, ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు తగిన మోతాదులో ఉండేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. పిల్లల జీవితంలో తొలి రెండేళ్లు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైన దశ అని కలెక్టర్ వివరించారు. పుట్టిన తర్వాత తొలి 15--18 నెలల్లో మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని, ఐదేళ్ల వరకు కూడా ఈ అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. ఈ దశలో అవసరమైన పోషకాలు సరైన మోతాదులో అందకపోతే పిల్లల శారీరక, మానసిక, మేధో వికాసంపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసి, ప్రతి చిన్నారికి మెరుగైన పోషకాహారం, ఆరోగ్యం, ప్రాథమిక విద్య, సురక్షిత వాతావరణం అందించడంతో పాటు పోషకాహార లోపం లేని, ఆరోగ్యకరమైన తరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు.

# ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ ప్రకటించడం స్వాగతనీయం

## - పూర్తి హక్కులు కల్పించాలి - ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలి - ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు పరచాలి - కె హేమావతి ఏ చాముండేశ్వరి డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం స్వాగతించదగిన నిర్ణయమే. అయితే కేవలం గ్రాట్యుటీతో ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం కావని ప్రధానంగా కోరుతున్న ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి వేతనాల పెంపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు పరచడం డిఎంహెచ్వో సంతకంతో గుర్తింపు కార్డులు ఇవ్వడం అర్హత కలిగిన ఆశ లను ఏఎన్ఎంలు గా ప్రమోషన్లు కల్పించడం ఆశా కార్యకర్తలను గౌరవంగా చూడటం ఆశాల కార్యకర్తల వద్ద వ్యాప్స్ టార్గెట్ మాత్రమే చేయించడం ఏ ఎన్ ఎం లు చేయవలసిన పనులు కూడా ఆశ కార్యకర్తలతో చేయించడం వంటి సమస్యలను కూడా ప్రభుత్వం చర్చించి పరిష్కరించాలని గతంలో ఎన్నికల సందర్భంగా





కూటమి నేతలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరుస్తూ జీవోలు ఇవ్వాలి అని ఏఐటియుసి అనుబంధ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ తిరుపతి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే హేమావతి ఏ చాముండేశ్వరి లు ఒక ప్రకటనలుతెలియజేశారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా కార్యకర్తలు సంవత్సరాల తరబడి అతి తక్కువ పారితోషికంతో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. అయినప్పటికీ వారికి ఇప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లేదు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26,000 అమలు చేయాలి.ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కల్పించాలి.గ్రాట్యుటీతో పాటు ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ, పెన్షన్, ఆరోగ్య బీమా వంటి సామాజిక భద్రత కల్పించాలి.విధి నిర్వహణలో మరణించిన ఆశా కార్యకర్తలకుటుంబాకు ఎక్స్‌గ్రేషియా,ఉద్యోగద్త కల్పించాలి.రిటైర్మెంట్ సమయంలో గౌరవప్రదమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన గ్రాట్యుటీ పథకాన్ని ఎటువంటి కోతలు, షరతులు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని ఏఐటియుసి కోరుతుందని అన్నారు. ఆశా కార్యకర్తలను కేవలం "స్కీమ్ వర్కర్లు"గా కాకుండా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో భాగంగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత మరియు సామాజిక భద్రత కల్పించాలి.గ్రాట్యుటీ ప్రకటనకు స్వాగతం --- ఆశా కార్యకర్తలకు సంపూర్ణ ఉద్యోగ హక్కులు కల్పించే వరకు ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుంది తెలిపారు.

# కడప జిల్లా పద్మశాలీయుల కార్తీక వనభోజన మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి,కడప:

కడప జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం కనుమలోపల్లె సమీపంలోని శ్రీ మానసాదేవి దేవస్థానం వద్ద నిర్వహించనున్న కార్తీక మాస వనభోజన మహోత్సవం కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. బద్వేలులో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్, కడప జిల్లా ఉపాధ్యక్షులు సోమల సంజీవ, బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పుత్తా శ్రీనివాసులు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా పద్మశాలీయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు చుప్పల ప్రహ్లాద, జొన్నాదుల చిన్న సుబ్బారాయుడు, మలాయతుల చెంద్రాయుడు, జొన్నాదుల వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




# నాయుడుపేటలో సేవా సేతు అభియాన్ కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి(నాయుడుపేట)

తిరుపతి జిల్లా నాయుడుపేట ఆపరేషన్ సబ్-డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో "సేవా సేతు అభియాన్-పీఎం సూర్య ఘర్,ముఫ్త్ బిజ్లీ యోజన" కార్యక్రమాన్ని అక్టోబర్ 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని డిప్యూటీ ఎగ్సిక్యూటివ్ ఇంజనీర్,నాయుడుపేట సబ్ డివిజన్ కె,వరప్రసాద్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో డిస్కమ్ అధికారులు మరియు సిబ్బంది, బ్యాంకు అధికారులు,అలాగే డిస్కమ్ ఆమోదించిన సోలార్ విక్రేతలు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులకు క్రింది సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 1-గృహాలపై సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు గురించి పూర్తి సమాచారం తెలియజేస్తారన్నారు. 2-స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం.3-బ్యాంకు రుణ సౌకర్యం మరియు రుణ ప్రక్రియకు సంబంధించిన వివరాలు.4-పీఎం సూర్య ఘర్ పథకం కింద అందుబాటులో ఉన్న సౌకర్యాలు మరియు విధానాలపై అవగాహన కల్పిస్తామన్నారు. 5-డిస్కమ్ ఆమోదించిన సోలార్ విక్రేతల ద్వారా ఏర్పాటు, నెట్ మీటరింగ్ తదితర అంశాలపై సమాచారం. 6-సోలార్ ఏర్పాటు, రిజిస్ట్రేషన్, బ్యాంకు రుణం మరియు ఇతర సంబంధిత అంశాలపై వినియోగదారుల సందేహాలకు తెలుపుతారు.నాయుడుపేట ఆపరేషన్ సబ్-డివిజన్ పరిధిలోని వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కార్యక్రమానికి హాజరై తమ గృహాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు కోసం స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, బ్యాంకు రుణ సౌకర్యం మరియు ఇతర సందేహాలపై సంబంధిత అధికారుల నుండి పూర్తి వివరాలను తెలుసుకోవాలని అలాగే సౌర విద్యుత్ వైపు అడుగు విద్యుత్ ఆదా భవిష్యత్‌కు భద్రత అని ఈ సందర్భంగా కోరారు.

# రాచగున్నేరి పంచాయతీలో వర్మీ తయారీపై పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణా తరగతులు




ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి రూరల్

మండలంలోని అందరూ పంచాయతీ కార్యదర్శులకు మరియు హరిత రాయబారులకు వర్మీ కంపోస్ట్ తయారుచేయు విధానము మరియు బిన్- బ్యాగ్ విదానం అమలు పై క్షేత్రస్థాయి అవగాహన కోసం శ్రీకాళహస్తి మండలం, రాచగున్నేరి గ్రామపంచాయతీనందు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి . పెంచల శ్యామ్ వారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉప మండల అభివృద్ధి అధికారి కే . పద్మజ, మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు పిడిఓ జి . వెంకట శివ మరియు మండలంలో గల 46 పంచాయతీల పిడిఓఎస్ , గ్రీన్ అంబాసిడర్లు పాల్గొనడం జరిగినది. ఈ ఎస్ డబ్ల్యూ బి సి షెడ్డు వద్ద వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం మరియు ప్రతి ఇంటి వద్దనే బిన్ బాగ్ విధానం తడిచెత్త , పొడిచెత్త ను వేరు చేయాలి అని, తడిచెత్త నుండి ప్రతి గ్రామపంచాయతీ కనీసం నెలకు ఒక టన్నుకు తగ్గకుండా వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని మరియు దీనిపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించి గ్రామాలను చెత్త రహితంగా చేయాలని ఎంపీడీవో ,వివరించి ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఈ డి ఓ లను ఆదేశించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు పాల్గొని రాచగున్నేరి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపే విధంగా చర్యలు చేపడుతాం అని తెలియజేశారు.

# పనపాకం పంచాయతీ అమాసవారిపల్లిలో ఘనంగా పల్లె పండుగ 3.0 కార్యక్రమం.!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా అమాసవారిపల్లి గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు





ఘన స్వాగతం పలికారు. తొలుత ఎమ్మెల్యే పులివర్తి నాని అమాసవారిపల్లి గ్రామంలో వెలసిన సత్యమ్మ తల్లి అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలోని వీబీ రామ్ జీ పథకం ద్వారా 9 పనులకు సుమారు 1 కోటి 34 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.గ్రామంలోని సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలోని చిన్న-చిన్న సమస్యలను సాధ్యమైన త్వరగా పరిస్కరిస్తా అని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేనపార్టీలోకి శెట్టిపల్లి సురేష్‌కు ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



అమరావతి, తాడేపల్లిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన తర్వాత నియోజకవర్గ ప్రముఖులను కలిసే ఆత్మీయ భేటీలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖులు, పారిశ్రామికవేత్త ,మాజీ శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ చైర్మన్ శెట్టిపల్లి సురేష్ ని ఆయన స్వగృహంలో జనసేన నాయకులు మిద్దెల హరి, సత్ర వాడ ప్రవీణ్ ఇరువురు కలిసి శాలువాతో సన్మానించి జనసేన పార్టీలోకి ఆహ్వానించడమైనది. శెట్టిపల్లి సురేష్ మాట్లాడుతూ త్వరలోనే పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటించడం అయినది. అనంతరం ఇరువురి నాయకులను సన్మానించడం జరిగింది, ఆత్మీయ భేటీలో మాజీ కౌన్సిలర్ జయదేవన్ గిరి, పోలస్వామి వేణు, మునిశేఖర్, పోలి గణేష్, లీలా కుమార్ పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థ బలోపేతంతోనే ఆర్థిక అంతరాలు తగ్గుముఖం

## -ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జె.వి. సత్యనారాయణ మూర్తి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక అంతరాలను తగ్గించి, సామాన్య ప్రజలకు ఆర్థిక సేవలను చేరువ చేయవచ్చని ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జె.వి. సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు.ఙ హిందూపురం పట్టణంలోని లేపాక్షి రోడ్డు, అష్టలక్ష్మి వాసవి గుడి ఎదురుగా బ్యాంకు 61వ నూతన శాఖను గురువారం ప్రారంభించనున్న సందర్భంగా బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1916 ఫిబ్రవరి 5న ప్రారంభమైనది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో 60 శాఖలతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకుగా కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం రూ.4,744 కోట్ల డిపాజిట్లు, రూ.3,982 కోట్ల రుణాలతో మొత్తం రూ.8,726 కోట్ల వ్యాపారం నిర్వహిస్తున్నామని చెప్పారు. 1,20,224 మంది సభ్యుల నుంచి రూ.427 కోట్ల షేర్ క్యాపిటల్ సమీకరించిఙదేశంలోని 1,433 అర్బన్ బ్యాంకుల్లో మొదటి స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. బ్యాంకు వద్ద రూ.504.95 కోట్ల రిజర్వు నిధులు ఉన్నాయని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.66.15 కోట్ల నికర లాభాన్ని ఆర్జించామని, సభ్యులకు 10 శాతం చొప్పున రూ.39.33 కోట్ల డివిడెండ్‌ను చెల్లించామని వెల్లడించారు. కరోనా కాలాన్ని మినహాయిస్తే గత 43 ఏళ్లుగా ప్రతి ఏటా సభ్యులకు డివిడెండ్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే 33 ఏళ్లుగా బ్యాంకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వస్తోందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హిందూపురం, మార్కాపురం, నంద్యాల, ఖమ్మం తదితర ప్రాంతాల్లో మరో ఎనిమిది నూతన శాఖలను ప్రారంభించనున్నట్లు చైర్మన్ తెలిపారు. బ్యాంకు మొత్తం వ్యాపారాన్ని రూ.9,500 కోట్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, హిందూపురం శాఖ ద్వారా ఐదేళ్లలో రూ.100 కోట్ల లావాదేవీలను సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. బ్యాంకు ప్రత్యేకతలను వివరిస్తూ ప్రతి శాఖలో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఆదివారం కూడా బ్యాంకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. తనఖా రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ, బంగారు రుణాలపై జీరో ప్రాసెసింగ్ ఫీజు వంటి సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. వృద్ధులకు ఇంటి వద్దకే బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని ధపేర్కొన్నారు. గృహ, బంగారం, వ్యాపార, వాహన, విద్యా రుణాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సభ్యుల సంక్షేమానికి బ్యాంకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వైద్య ఖర్చుల చెల్లింపులు, రూ.లక్ష వరకు జీవిత బీమా, విద్యా ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో 21,580 మంది సభ్యులకు రూ.44.51 కోట్ల మేర సంక్షేమ ప్రయోజనాలను అందించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, డైరెక్టర్లు పి.నారాయణస్వామి, చిన్నం కోటేశ్వరరావు, సీఈఓ వి.వి.బి. వరలక్ష్మి, ప్రొఫెసర్ ఎన్. అంజయ్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. రామకృష్ణారావు, జోనల్ మేనేజర్ పెద్ది ప్రసాదరావు, బంగారు బాబు, హిందూపురం బ్రాంచ్ మేనేజర్ సాయి రాం కోటి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్య వృద్ధుడికి మానవీయ చేయూత -ఆస్పత్రికి తరలించి.. చికిత్స

## -సొంత ఖర్చులతో స్వగ్రామానికి చేర్చిన అల్-ఇమ్దాద్ ట్రస్ట్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనారోగ్యంతో రోడ్డుపై దీనస్థితిలో ఉన్న ఓ వృద్ధుడికి అల్-ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మానవీయ చేయూత అందించారు. ఆపదలో ఉన్న వ్యక్తిని చూసి చలించిన స్థానికులు ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందించగా, వారు వెంటనే స్పందించి ఆస్పత్రికి తరలించి వైద్యం అందేలా చర్యలు చేపట్టారు. చికిత్స అనంతరం ఆరోగ్యం మెరుగుపడటంతో సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు చేసి సురక్షితంగా స్వగ్రామానికి చేర్చారు. నల్లమల మండలం చాలుపల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్‌రెడ్డి (63) అనారోగ్యంతో రోడ్డుపై ఉన్న విషయాన్ని స్థానికులు గుర్తించారు. ఆయన పరిస్థితిని గమనించిన స్థానికులు వెంటనే అల్-ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యులు సోమశేఖర్‌రెడ్డిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. చికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం మెరుగుపడటంతో తిరిగి స్వగ్రామానికి పంపించేందుకు ట్రస్ట్ సభ్యులు ముందుకొచ్చారు. ట్రస్ట్ సొంత ఖర్చులతో ప్రైవేట్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి బుధవారం సోమశేఖర్‌రెడ్డిని చాలుపల్లి గ్రామానికి సురక్షితంగా తరలించారు. ఆపదలో ఒంటరిగా మిగిలిపోయిన వ్యక్తికి ఆస్పత్రి నుంచి స్వగ్రామం చేరే వరకు అండగా నిలిచిన ట్రస్ట్ సభ్యుల సేవలను స్థానికులు అభినందించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డి.ఎస్. అమన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమన్నారు. కష్టాల్లో ఉన్న మనిషికి సమయానికి అందించే సహాయం అతనికి ఎంతో భరోసా నిస్తుందని తెలిపారు. 'మానవ సేవే మహా సేవ' అనే ఆశయంతో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఉమర్ ఫరూక్, బ్లడ్ ప్రెసిడెంట్ సాదిక్, సుల్తాన్, రెహ్మాన్, ఉజెఫా, జైద్, షాహిద్, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

# చూపునిచ్చిన సర్కారు వైద్యం

## -షుగర్, బీపీ ఉన్నా విజయవంతంగా కంటి శస్త్రచికిత్స -వైద్యుల సేవలను కొనియాడిన బాధితురాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు నిరాకరణకు గురైన ఓ మహిళకు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అండగా నిలిచి విజయవంతంగా కంటి శస్త్రచికిత్స నిర్వహించారు. షుగర్, బీపీ వంటి సమస్యలు ఉన్నప్పటికీ వైద్యులు ప్రత్యేక శ్రద్ధతో చికిత్సఙ అందించి ఆమెకు చూపును మెరుగుపరిచారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందుతున్న కంటి వైద్య సేవలపై బాధితులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన సిరాజ్ ఉన్నిసా చాలా కాలంగా కంటి చూపు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆమెకు షుగర్, బీపీ సమస్యలు కూడా ఉండటంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో కంటి శస్త్రచికిత్సకు నిరాకరించినట్లు తెలిపారు. దీంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించగా కంటి వైద్యురాలు డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సెప్టెంబర్ 21న కంటి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం తన కంటి చూపు ఎంతో మెరుగుపడిందని, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అందించిన సేవలు మరువలేనివని సిరాజ్ ఉన్నిసా తెలిపారు. బుధవారం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులతో కలిసి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆఫ్తాబ్ ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు మాట్లాడుతూ, అక్టోబర్ 8న ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్దల్లో క్యాటరాక్ట్, పిల్లల్లో దృష్టి లోపాలు, గ్లాకోమా, డయాబెటిక్ రెటినోపతి, కంటి గాయాల కారణంగా చూపు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. కంటి సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మందులు వాడకూడదని, ముఖ్యంగా వైద్యుల సూచన లేకుండా స్టెరాయిడ్ కంటి చుక్కలను వినియోగించకూడదని సూచించారు. కంటి సమస్య తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని కోరారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆఫ్తాబ్ మాట్లాడుతూ, షుగర్ స్థాయిలు అధికంగా ఉన్నప్పటికీ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మన అంగన్వాడీ -- మనందరి బాధ్యత"

## సి రామాపురంలో వైభవంగా అంగన్వాడి ఉత్సవం.



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం,

చిన్నారుల విద్యాభ్యాసంలో మొట్టమొదటి గురువులు మన అంగన్వాడీ అమ్మలని, మన అంగన్వాడీ.... మన బాధ్యతని స్వమాక్స్ సీఈఓ సంగీతం విశ్వనాథం అన్నారు. బుధవారం మండలంలోని లోకమాతాపురం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. .గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. వే ఫౌండేషన్ అధ్యక్షులు పైడి.అంకయ్య మిషన్ వాత్సల్య, బాల్య వివాహాల నివారణ, యుక్త వయస్సు బాలికల సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల లైఫ్ స్కిల్స్, సంరక్షణపై తల్లిదండ్రులకు సూచనలు అందించారు. సిర్డ్స్ కార్యదర్శి మరుపూరి శేఖర్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల లైఫ్ స్కిల్స్, సంరక్షణపై తల్లిదండ్రులకు సూచనలు అందించారు. పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని సూచించారు అనంతరం స్వమాక్స్, వే ఫౌండేషన్, సిర్డ్స్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అంగన్వాడీ కార్యకర్తలు , హెల్పర్లను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం క్లస్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మనీలా, సుబ్రహ్మణ్యం, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, తల్లులు, గర్భవతులు, కిశోర బాలికలు పాల్గొన్నారు

# భూ రీ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకుని ..... భూ వివాదాలకు చెక్ పెడదాం.



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

మండలంలోని రైతులందరూ భూ రీ సర్వేను సద్వినియోగం చేసుకొని భూ వివాదాలకు చెక్ పెట్టడానికి సహకరించాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు కోరారు. బుధవారం మండలంలోని సి రామాపురం రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది నిర్వహించే భూ రీ సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వేలో రైతులందరూ పాల్గొని తమ భూముల సరిహద్దులను, విస్తీర్ణాన్ని సరిచూసుకోవాలన్నారు. భూ రి సర్వే సమాచారాన్ని సంబంధిత రైతులకు ముందు రోజే సమాచారమిచ్చి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. రే సర్వేలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను, పంట కాలువలను గుర్తించి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించి భూ విభాగాలను పరిష్కరించాలన్నారు. రీ సర్వే పూర్తయిన అనంతరం రైతులందరికీ ప్రభుత్వం మీ భూమి... మీ హక్కు కార్యక్రమంలో క్యూఆర్ కోడ్, భూమికి సంబంధించిన ఛాయాచిత్రం, రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. రీ సర్వేలో రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ అమృత, డిప్యూటీ సర్వేయర్ తరుణ్, స్వర్ణ గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీకి ఆదాయం వచ్చేలా అధికారులు పని చేయాలి - ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికులకు సంబంధించిన ఈఫిఎఫ్, హరియర్స్, ఎల్ఐసి, జీతాలు సమస్యలు త్వరగా పరిష్కరం అవుతాయని కాబట్టి కార్మికులు అందరూ విధులు సక్రమంగా చేపట్టాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం వేంపల్లెలోని స్మార్ట్ కిచెన్ ను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే మధ్యాహ్నం భోజనంకు చెందిన వంటలను పరిశీలించారు. నాణ్యమైన ఆహరం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులకు కడుపు నిండా భోజనం చేసేలాగా వంట చేయాలని తక్కువ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్మార్ట్ కిచెన్ పై పిర్యాదులు వస్తున్నాయని పిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్మార్ట్ కిచెన్ నిర్వహకులపై ఉందని తెలిపారు. అనంతరం వేంపల్లె గ్రామ పంచాయతీని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సందర్శించి కార్మికుల సమస్యలపై డిడిఓ వెంకటసుబ్బయ్య, ఎంపిడిఓ కుళాయమ్మ, పంచాయతీ కార్యదర్శి కవిత, డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్యలతో పులివెందుల జనసేనా సమన్వయకర్త డాక్టర్ హరీష్ తో కలిసి చర్చించారు. కార్మికులకు చెందిన ఈఫిఎఫ్, హరియర్స్, ఎల్ ఐసి, జీతాలపై డిపిఓ, సంబంధిత అధికారి బాలాజీ తో ఫోన్ లో చర్చించారు. అలాగే మార్కెట్ యార్డుకు గ్రామ పంచాయతీ నుండి నెలకు రూ 80 వేలు చెల్లించే వాటిపై కూడ సంబంధిత మార్కెట్ యార్డు జిల్లా అధికారితో చర్చించి పంచాయతీ నుండి ప్రతి నెల రూ 80 వేలు వసూలు చేయడం సరికాదని తెలిపారు. పంచాయతీకి, మార్కెట్ యార్డుకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. కార్మికులకు జీతాలు ఇచ్చేందుకే దిక్కు లేదని మళ్లీ ఎక్కువ ఒత్తిడి పెట్టి పంచాయతీ డబ్బులను మార్కెట్ యార్డు అధికారులు వసూలు చేసే కార్యక్రమాన్ని నిలిపి వేయాలని కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో పని చేసిన అధికారులు ప్రజలు కట్టిన ఇంటి, నీటి పన్నులతో పాటు ఇతర పన్నులు పంచాయతీలోకి జమ చేయకుండా పోవడంతో కొట్లాది రూపాయలు దుర్వినియోగం అయ్యిందని తెలిపారు. అవినీతిపై విచారణ చేపట్టి అవినీతికి బాధ్యులైన అధికారులపై సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందని తెలిపారు. నిధులు దుర్వినియోగం కావడంతో పంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి గాని ఇతర కార్మికులకు గాని నెల నెల జీతాలు ఇవ్వని దుస్థితి నెలకొందని తెలిపారు. జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవడంతో ఇప్పుడప్పుడే పంచాయతీ గాడిన పడుతున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాలుగా ఇట్కడ పని చేస్తున్న 71 మందికి చెందిన ఈఫిఎఫ్, ఎల్ఐసి డబ్బులు రూ 69 లక్షలు కట్టకుండా గతంలో పని చేసిన అధికారులు నిర్లక్ష్యం చేయడం వలనే కార్మికులు కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. డిపిఓ, స్పెషల్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య, ఎంపిడిఓ కుళాయమ్మ, పంచాయతీ కార్యదర్శిలతో ఈపిఎఫ్, ఎల్ఐసి, జీతాలపై చర్చించడం జరిగిందని తెలిపారు.సోమవారం లోగా ఈఫిఎఫ్ ను జమ చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఎన్నికల అవకతవకలపై కాంగ్రెస్ నిరసన

## -ప్రధాన ఎన్నికల అధికారిని తప్పించాలి

## -కేసులు నమోదు చేయాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడి బీజేపీకి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్‌కుమార్ ను ఎన్నికల విధుల నుంచి తప్పించి, కేసులు నమోదు చేసి చట్టపరంగా అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షానవాజ్ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశమై నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయనే అనుమానాలు, ఆరోపణలు దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయన్నారు. ఈవీఎంలపై కూడా రాజకీయ పార్టీలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసేలా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీతో పాటు పలు రాజకీయ పార్టీలు ఎన్నికల పారదర్శకత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగానే హిందూపురంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జమీల్, పీసీసీ సభ్యులు శ్యామ్ కిరణ్, సీనియర్ నాయకులు అమానుల్లా, రవూఫ్, యూనస్, సమీవుల్లా, పీరు సాబ్, హనుమంతరాయప్ప, సద్రుల్లా, వెంకటేష్, కలీం, థౌశిఫ్, ఫైరోజ్, గౌస్ ముబారక్, భక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా వైద్య పర్యవేక్షా సిబ్బందికి సమీక్ష సమావేశం

## - డి ఎం హెచ్ ఓ డాక్టర్ యుగంధర్




ప్రజా భూమి, కడప సిటీ :

బుధవారం కడప జిల్లా డిఎంహెచ్ఓ ఆఫీస్ నందు సమావేశ మందిరం నందు జిల్లాలో పని చేయుచున్న పర్యవేక్షక సిబ్బంది సి హెచ్ ఓ.లు,డిప్యూటీ హెచ్ ఇ ఓ లు.,ఎం.పి.హెచ్. ఈ.ఓ. లు, పి.హెచ్.ఎన్.లు,సూపర్ వై సర్లకు నెలలు వారి సమీక్ష స మావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 2026 వ నెలలో జరిగిన ప్రగతి నివేదికల గూర్చి రివ్యూచేశారు, ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ 14 సంవత్సరములు వయస్సు కల్గిన బాలికలకు గర్భ శయ కాన్సర్ నివారణకు ఇ చ్చే హెచ్ పి వివాక్సిన్ అందిశీచడంలో రాష్టంలో ప్రథమ స్థానంలో కడప జిల్లా ఉన్నం దుకు సిబ్బందికి అభినందన లు తెలిపారు, అలాగే అన్ని కార్యక్రమాలలో కూడ ఇలా శీటి పురోగతినే ప్రదర్శించా లని తెలిపారు.పర్యవేక్షక సి బ్బంది తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో జరుగు పనిని సి బ్బందితో కలిసి పనిచేస్తూ నాణ్యతను పెంచే తనిఖీలు చేయాలని,క్షేత్రస్థాయిలో ని రంతర సేవల ద్వారా మాత శిశు మరణాలు నివారించవ చ్చని తెలిపారు.వ్యాధి నిరో ధక టీకాల కార్యక్రమము 100 శాతంఅమలు చేసి 12 రకాల జబ్బులనుండి పిల్లల ను రక్షంచాలని, పర్యవేక్షణ సిబ్బంది చెక్ లిస్ట్ ద్వారా టీ కాల కార్యక్రమాన్ని తనిఖీచే యాలి,కార్యక్రమం అయినా వెంటనే ఆన్ లైన్ యందు నమోదు చేయుంచాలని, క్షేత్ర స్థాయిలో గర్భవతుల కు ఇచ్చేమాత శిశు సంరక్షణ కార్డు యందు అన్నిసేవల వివరాలు నమోదు చేయాల ని,పిల్లలకు ఇచ్చే ఐరన్ సిర ప్ వారానికి రెండు పర్యా యములు అందించాలని తెలిపారు.లెప్రసి కేసుల ఇం టింటి సర్వే ఈ నెల 09వ తేదీ లోపుపూర్తి చేయాలని, పక్కా ప్రణాళికల ద్వారా అ న్ని జాతీయ కార్యక్రమాలల ప్రగతి సాధించాలని, కార్యక్ర మాల రివ్యూ ఇకమీదట ఇం డికేటర్స్ వారీగా ఉంటుంది, కావున అందరు కలిసి పని చేసి జిల్లాను రాష్టంలో మొ దటి స్థానంలో ఉంచాలని తెలియచేశారు.ఈ కార్యక్ర మంలోజిల్లాటీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా స్టాటిస్టికల్ అధికారి రమేష్ రెడ్డి,ఫిజియో థెరపిస్ట్ మనో హర్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రిప్పర్ కిందపడి యువకుడు మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని మేళాపురంలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. కంకర తీసుకొస్తున్న ట్రిప్పర్ ఢీకొనడంతో మేళాపురానికి చెందిన బాబా (36) తీవ్రంగా గాయపడి మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు కంకర లోడుతో వెళ్తున్న ట్రిప్పర్ మేళాపురం ప్రాంతంలో వెళ్తున్న బాబాను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి తీవ్రంగాగాయపడిన బాబాను చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించేందుకు ప్రయత్నించిన ప్పటికీ అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో మేలాపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రమాదానికి కారణమైన ట్రిప్పర్ డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# ఐటీఐ పాసైన అభ్యర్థులకు అప్రెంటీస్‌షిప్ మేళా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 12న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ బుధవారం తెలిపారు. ఈ మేళాకు హిందూపురంతో పాటు శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అప్రెంటీస్‌షిప్ అవకాశాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో శిక్షణ పూర్తి చేసి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అప్రెంటీస్‌షిప్ ద్వారా ప్రముఖ పరిశ్రమలు, సంస్థల్లో శిక్షణ పొందడంతో పాటు సంబంధిత రంగాల్లో పనిమ అనుభవాన్ని సంపాదించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఎలాంటి ఆలస్యం చేయకుండా మేళాకు హాజరై తమకు అనుకూలమైన కంపెనీల్లో అవకాశాలను పొందాలని కోరారు. మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్‌సీ, ఐటీఐ ఉత్తీర్ణత ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకురావాలని తెలిపారు. వీటితో పాటు అన్ని ధ్రువపత్రాల ఒక సెట్ జెరాక్స్ కాపీలు, బయోడేటా కూడా సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు ఐటీఐ ఉత్తీర్ణులై అప్రెంటీస్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోని అభ్యర్థులకు మేళా సందర్భంగా అప్రెంటీస్‌షిప్ రిజిస్ట్రేషన్ చేసే అవకాశం కల్పించనున్నట్లు ప్రిన్సిపాల్ మురళీకృష్ణ తెలిపారు. జిల్లాలోని ఐటీఐ ఉత్తీర్ణులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9440748821, 8523831381, 6302025591 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ మురళీకృష్ణ కోరారు.

ప్రజాభూమి
పోలవరం
గురువారం, అక్టోబర్ 08, 2026


# తండ్రి పేరు పిల్లల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదు




ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.
తండ్రి పేరు అందుబాటులో లేకపోవడం లేదా వెల్లడించలేని పరిస్థితి కారణంగా ఏ చిన్నారికీ విద్య, గుర్తింపు పత్రాలు, సంక్షేమ ప్రయోజనాలు లేదా ఇతర అవసరమైన ప్రభుత్వ సేవలు నిరాకరించబడకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏ పి ఎస్ సి పి సి ఆర్) సభ్యుడు ఉండవల్లి గాంధీబాబు అన్నారు. ఈ విషయంలో దేశవ్యాప్తంగా అమలు చేయగల ఏకరీతి విధానం, పరిపాలనా వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. బెంగళూరులోని ది క్యాపిటల్ హోటల్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ సేవా సంస్థ మరియు చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశంలో గాంధీబాబు ప్రసంగించారు. జనన ధృవీకరణ పత్రాలు, పాఠశాల రికార్డులు, గుర్తింపు పత్రాలు, ప్రభుత్వ సేవలు పొందే సమయంలో తండ్రి వివరాలకు సంబం ధించిన ప్రశ్నలను ఎదుర్కొంటున్న పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బంది లను ఆయన సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమస్యను సంప్రదాయ కుటుంబ గుర్తింపు భావనల ఆధారంగా కాకుండా, ప్రధానంగా బాలల హక్కు లు, గౌరవం, గోప్యత అనే దృక్కోణంలో చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా తండ్రి ఎవరో తెలియని సందర్భాల్లో, తండ్రి వివరాలు అందుబాటులో లేని పరిస్థితుల్లో లేదా వాటిని వెల్లడించలేని సందర్భాల్లో, పిల్లలు తమ జనన పరిస్థితుల పర్యవసానాలను భరించే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. వ్యభిచార వృత్తిలో ఉన్న మహిళలకు జన్మించిన పిల్లలు, వివాహానికి ముందే గర్భం దాల్చిన యువతుల పిల్లలు, అలాగే ప్రత్యేక సామాజిక పరిస్థితులను ఎదుర్కొంటున్న తల్లుల పిల్లలు ఇటువంటి సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని గాంధీబాబు పేర్కొన్నారు. "నీ తండ్రి ఎవరు?" అనే ప్రశ్నను పదేపదే ఎదుర్కోవడం వల్ల చిన్నారులు తమ విద్య, భవిష్యత్తును నిర్మించు కునే కీలక దశలోనే సామాజిక ముద్ర, అవమా నం, వివక్షకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. రాజ్యాంగ సూత్రాలు, న్యాయస్థానాల తీర్పులు, విద్యా హక్కు చట్టం ( రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్) ను ప్రస్తావిస్తూ, పరిపాలనా విధానాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లల ప్రాథమిక హక్కులకు అడ్డంకిగా మారకూడదని గాంధీ బాబు అన్నారు. కేవలం అధికారిక పత్రాలను పూర్తి చేయడం కోసం తప్పుడు లేదా కల్పిత తండ్రి పేరును నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో పిల్లలు మరిన్ని గుర్తింపు సంబంధిత సమస్యలు, సామాజిక వివక్షను ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ శాఖలు, విద్యాసం స్థలు, ప్రజలకు సేవ లు అందించే అన్ని వ్యవస్థల్లో స్పష్టమైన, ఏకరీతి మరియు బాలల హక్కులకు అనుకూలమైన విధానం అమలు చేయాలని ఆయన కోరారు. తండ్రి వివరాలు అందుబాటులో లేని కారణంగా పిల్లలు తప్పుడు సమాచారం ఇవ్వాల్సిన పరిస్థితి లేకుండా, అవసరమైన పత్రాలు, సేవలను సులభంగా పొందే విధానం ఉండాలని సూచిం చారు. తన క్షేత్రస్థాయి అనుభవాలను పంచు కుంటూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం జిల్లాలో గిరిజన మహిళలకు సంబం ధించిన కొన్ని సంఘటనలను గాంధీబాబు ప్రస్తావిం చారు. వ్యాపార నిమిత్తం గిరిజన ప్రాంతాలకు వచ్చిన కొంతమంది వ్యక్తులు గిరిజన మహిళ లతో సంబంధాలు ఏర్పరచుకుని, కొందరిని వివాహం చేసుకున్న అనంతరం వారిని వదిలి వెళ్లిపోయిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. ఫలితంగా సుమారు 270 మంది యువతులు గర్భం దాల్చారని, ఆ తరువాత వారి పిల్లలు తండ్రి వివరాలు లేకపోవడం లేదా స్పష్టత లేకపోవడం వల్ల అనేక సామాజిక సమస్యలను ఎదుర్కొన్నారని చెప్పారు. ఈ మహిళలు వారి పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్య క్షంగా గమనించిన అనంతరం, తాను నిర్వహి స్తున్న అగ్రికల్చర్ అండ్ సోషల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా వారికి న్యాయ సహాయం అందించినట్లు గాంధీబాబు తెలిపారు. ఇటువంటి అనుభవాలు ఒక్కో కేసును విడివిడిగా పరిష్కరించడం కంటే, వ్యవస్థాగతమైన, శాశ్వత పరిష్కారం అవసరమని స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. పిల్లల గౌరవం, గోప్యత, హక్కులను పరిరక్షించే విధానాలను ప్రభుత్వాలు, సంస్థలు రూపొందించాలని గాంధీబాబు కోరారు. అదే సమయంలో విద్య, గుర్తింపు పత్రాలు, సంక్షేమ పథకాలు, ఇతర చట్టబద్ధమైన ప్రయోజనాలను పిల్లలు ఎలాంటి అంతరాయం లేకుండా పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక చిన్నారి భవిష్య త్తు ఆ చిన్నారి తండ్రి పేరు చెప్పగలడా లేదా అనే అంశంపై ఆధారపడకూడదు. పిల్లలు తమ జనన పరిస్థితులకు సంబంధించిన సామాజిక పరిణామాలను మోయాల్సిన పరిస్థితి రాకూడదు" అని గాంధీబాబు అన్నారు. ప్రతి చిన్నారికి హక్కులు, అవకాశాలు సమానంగా అందేలా బాలల హక్కు ల ఆధారిత వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. పిల్లలను ప్రభావితం చేస్తున్న వ్యవస్థాగత, పరిపాలనా అడ్డంకులను తొలగించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని గాంధీబాబు తెలిపారు. పిల్లలు జన్మించిన పరిస్థితులు లేదా తండ్రి పేరు అందుబాటులో లేకపోవడం కారణంగా ఎలాంటి వివక్షకు గురికాకుండా, ప్రతి చిన్నారికి విద్య, గుర్తింపు, రక్షణ మరియు సమాన అవకాశాలు లభించే వ్యవస్థ కోసం తాను కృషి కొనసాగిస్తానని ఆయన అన్నారు.

## బైక్ యాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

ప్రజాభూమి ప్రతినిధి, వి.ఆర్.పురం.



పోలవరం నిర్వాసితుల పునరా వా సం, పోడు భూముల హక్కులు, మన్యం ప్రజల సమస్యల పరిష్కారం తది త ర డిమాండ్ల సాధన కోసం సిపి ఎం ఆధ్వర్యంలో ఈ నెల 1న ఎటపాకలో ప్రారం భమైన మోటార్ సైకిల్ యాత్ర 5న చింతూరు ఐటీడీఏ వద్ద ధర్నాతో ముగిసిందని సిపిఎం నాయకులు తెలిపారు. యాత్రకు సహకరించిన ప్రజలకు, నాయకులు, కార్యకర్తలకు, మహిళలకు సిపిఎం మండల కమిటీ ధన్య వాదాలు తెలిపింది. బుధవారం రేఖపల్లి బొప్పెన భీమయ్య కార్యాలయంలో సిపిఎం ముఖ్య నాయ కుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు, మండల కార్యదర్శి పులి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ యాత్రలో పాల్గొ న్న నాయకులు, కార్యకర్తలకు స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు, మీడియా మిత్రులకు యాత్రికులకు భోజనం, టిఫిన్ తదితర సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాత్ర విజయవంతానికి వివిధ గ్రామాల్లో ప్రజలు అందించిన సహకారం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు అందించిన మద్దతు తమకు మరింత బాధ్యతను పెంచిందని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకుడు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు పంకు. సత్తిబాబు, కారం. సుందరయ్య, తొర్రం. బాబురావు మండల నాయకులు వడ్లది. రమేష్ సిరపు. తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఓటర్ల నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల



తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు అడ్డతీగల ఏఈఆర్‌ఓ, తహసీల్దార్ తేజస్విని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు ఫారం-19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను నవంబర్ 6వ తేదీలోగా సంబంధిత కార్యాలయంలో సమర్పించాలని, అలాగే ceoandhra.nic.in పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని పేర్కొ న్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు ప్రతితో పాటు, కనీసం ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు ధ్రువీకరణ, ప్రస్తుతం పనిచేస్తున్న విద్యాసంస్థకు సంబంధించిన అనెక్సర్-2 ధ్రువపత్రం, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో నివాసానికి సంబంధించిన ఆధారం, ఈపీఐసీ నంబర్, పాస్‌పోర్టు సైజు ఫొటో, మొబైల్ నంబర్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ప్రైవేటు సంస్థల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు సంబంధిత ఆర్‌జేడీ/ప్రిన్సిపాల్/హెచ్‌ఓడీ కౌంటర్ సంతకంతో ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు గడువులోగా దరఖాస్తు చేసుకుని ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తేజస్విని కోరారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ

### ఆంధ్రప్రభ విలేకరి సూరిబాబు అత్తగారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా

రాజవొమ్మంగి ప్రజా భూమి



రావొమ్మంగి మండలానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరి సూరిబాబు అత్తగారు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న రాజవొ మ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి సూరిబాబు ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైఎస్సార్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనిబాబు కూడా సూరిబాబు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అత్తగారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.జర్నలిస్టులు నిత్యం ప్రజల సమస్యలను వార్తలుగా ప్రజల ముందుకు తీసుకువస్తుంటారు. సమస్య ఎక్కడ ఉన్నా అక్కడికి వెళ్లి వివరాలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వారి వృత్తిలో భాగం. అయితే జర్నలిస్టు కుటుంబంలోనే సమస్య వచ్చినప్పుడు తన ఇంటి పరిస్థితిని తానే వార్తగా రాసుకోలేడు.ఇతరుల కష్టాలను రాసే జర్నలిస్టు తన కుటుంబ కష్టాన్ని మాత్రం బయటకు చెప్పుకోలేడు. అలాంటి సమయంలో ఒక ఫోన్ చేసి పలకరించడం లేదా ఇంటికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇస్తుంది. అందుకు జర్నలిస్టులు ప్రత్యేకంగా ఏదీ ఆశించరు. కష్ట సమయంలో తమను గుర్తు పెట్టుకున్నారనే భావనే వారికి ముఖ్యం.సూరిబాబు అత్తగారి అనారోగ్య విషయం తెలుసుకుని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, శ్రీనిబాబు పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను వార్తలుగా చెప్పే జర్నలిస్టు తన కుటుంబ కష్టాన్ని మాత్రం వార్తగా చెప్పుకోలేడు. అందుకే కష్ట సమయంలో చేసే ఒక పలకరింపు కూడా జర్నలిస్టుకు, అతని కుటుంబానికి విలువైన అండగా నిలుస్తుంది.



## వైఎస్సార్‌సీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి

ప్రజాభూమి, ప్రతినిధి ,అడ్డతీగల
మండలంలోని దుచ్చార్తి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు విశ్వేశ్వరరావు పెద్ద రోజు కార్యక్రమానికి రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నాగులపల్లి ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కా మోహన్, మండల నాయకులు కుప్పాల ప్రసాద్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సబ్బుద్దీన్, అడ్డతీగల మాజీ ఉపసర్పంచ్ ముప్పనశెట్టి శ్రీను, మండల యువజన అధ్యక్షుడు సమిదల రాజరమేష్, సీనియర్ కార్యకర్త సయ్యద్ తంబి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం
క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్ ఎస్పీ జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్ – జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 9 న పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.పర్యటనలో భాగంగా కాకవాడలో హెలిప్యాడ్, బహిరంగ సభ, అభివృద్ధి కార్యక్రమాలు, రాకోట గ్రామంలో గ్రామస్థులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టర్ కే. దినేష్ కుమార్, ఎస్పీ కె. చక్రవర్తి, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, రంపచోడవరం సబ్ కలెక్టర్ డొనక పృథ్వి రాజ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు శ్రీనివాసరావు, భవాని తదితరులతో కలిసి సోమవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు.కాకవాడలో హెలిప్యాడ్, సభా ప్రాంగణం వద్ద భద్రత, ప్రజలు-వాహనాల రాకపోకలు, పార్కింగ్, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య, అగ్నిమాపక సదుపాయాలపై కలెక్టర్ సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.రాకోటలో రచ్చబండ కార్యక్రమం నేపథ్యంలో గ్రామస్థుల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత శాఖల అధికారులు శాఖల వారీగా నమోదు చేసి, సాధ్యమైన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేలా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఎస్పీ కె. చక్రవర్తి పోలీసు అధికారులకు సూచించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అక్టోబరు 7వ తేదీలోగా ఏర్పాట్లను పూర్తి చేసి, తుది స్థాయి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.



## ఆసుపత్రి లో నిఘా నేత్రంసీసీ కెమెరాలతో భద్రతకు భరోసా

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల




సామాజిక ఆరోగ్య కేంద్రంలో భద్రతను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ట్లు సూప రిం టెండెంట్ డాక్టర్ మహేష్ రెడ్డి తెలిపారు. ప్రధాన ద్వారాలు, ఓపీ, అత్యవసర విభాగంతో పాటు ఆసుపత్రిలోని కీలక ప్రాంతాలు, ప్రాంగణాన్ని కవర్ చేసేలా కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొ న్నారు. గతంలో వైద్యులు, సిబ్బందిపై దురుసు ప్రవర్తన ఘటనలు చోటుచేసుకున్న నేప థ్యంలో భద్రత కు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. సీసీ కెమెరాల నిఘాతో అవాంఛనీయ ఘటనలను నియం త్రించ డంతో పాటు రోగులు, వారి సహాయకులు, సిబ్బందికి సురక్షిత వాతావరణం కల్పించవచ్చున్నా రు. ఆసుపత్రి భద్రత కోసం సూపరింటెండెంట్ తీసుకున్న చర్యను రోగులు, సిబ్బంది అభినందించారు.

## డ్రైనేజీ దుస్థితి.. దోమల బెడద!

### మురుగునీటితో ప్రజలకు అవస్థలు..

### పారిశుద్ధ్యంపై అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల
మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ లోపాలతో అధ్వానంగా మారింది. ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న డ్రైనేజీల్లో మట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు ముందుకు వెళ్లకుండా నిలిచిపోతోంది. పాత ఎక్సైజ్ కార్యాలయం రోడ్డులోని డ్రైనేజీ తుప్పలతో నిండిపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మురుగునీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని, పరిసరాల్లో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. దోమల బెడద పెరగడంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై ఆందోళన నెలకొంది. మరోవైపు గాంధీ బొమ్మ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే మార్గంలోని డ్రైనేజీలోనూ భారీగా మట్టి పేరుకుపోయి మురుగునీటి ప్రవాహం స్తంభించినట్లు స్థానికులు తెలిపారు.వ్యాధులు ప్రబలిన తర్వాత స్పందిస్తారా?ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న డ్రైనేజీ సమస్యపై అధికారులు ఇప్పటికైనా స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజీలను తక్షణమే శుభ్రం చేసి, మురుగునీరు సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టడంతోపాటు దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

### పోలవరం జిల్లాలో హెచ్ఐవీపై రెడ్ రన్ ద్వారా అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం




హెచ్ఐవీ,ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నియంత్రణాధికారి డాక్టర్ ఎం.శ్రీ హర్షిణి పిలుపునిచ్చారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో పాటు లైంగి కంగా సంక్రమించే వ్యాధులు (ఎస్.టీ. ఐ ),పునరుత్పత్తి మార్గ ఇన్ఫెక్షన్లు (ఆర్.టీ ఐ )పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో బుధవారం రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు రెడ్ రన్ 5కే మారథాన్ నిర్వహించారు.జిల్లా లెప్రసీ,ఎయిడ్స్,టీబీ నియంత్రణాధికారి డాక్టర్ ఎం.శ్రీ హర్షిణి జెండా ఊపి రెడ్ రన్‌ను ప్రారంభించారు.పోలవరం జిల్లాలోని కళాశాలలకు చెందిన 17 నుంచి 25 ఏళ్ల వయస్సు గల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్.శ్రీ హర్షిణి మాట్లాడుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ,జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.సరిత పర్యవేక్షణలో 5 k రెడ్ రన్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు.హెచ్ఐవీతో పాటు అనుబంధ వ్యాధులపై యువతకు,ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.ఈ రెడ్ రన్‌లో మహిళల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పి.వీరలక్ష్మి కు రూ.10,000 నగదు బహుమతి అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు.పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన జే.దుర్గా ప్రసాద్ రూ.10,000 బహుమతి పొందడం జరిగిందని అదేవిధంగా ద్వితీయ స్థానంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పి.వసంత కుమారి కి రూ.7,000 నగదు బహుమతులు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ రెడ్ రన్‌లో ప్రతిభ కనబరిచిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ ప్రభాకర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధులు,క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రామచందర్,క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ స్పందన, సీపీఓ రామనాయుడు తదితరులు,ప్రభుత్వం డిగ్రీ కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అగ్రిగోల్డ్ బాధితులు ఒరిజినల్ బాండ్లు తీసుకురావాలి

**అక్టోబర్ 8 నుంచి మచిలీపట్నం జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిశీలన**

**ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రక్రియ**



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :
అగ్రిగోల్డ్ డిపాజిటర్లు, బాధితులు, ఏజెంట్లకు న్యాయం అందించే లక్ష్యంతో బాండ్లు, సంబంధిత పత్రాల పరిశీలన, నమోదు ప్రక్రియను నిర్వహించనున్నట్లు కృష్ణా జిల్లా పోలీస్ శాఖ తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక మంత్రుల బృందం నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిశీలన ప్రక్రియను చేపడుతున్నారు.CID డీజీ ఆదేశాల మేరకు, కృష్ణా జిల్లా ఎస్పీ సహకారంతో CID, స్థానిక పోలీస్ బృందాల ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో అక్టోబర్ 8వ తేదీ నుంచి అగ్రిగోల్డ్ బాండ్ల పరిశీలన చేపట్టనున్నారు. పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.పరిశీలనకు హాజరయ్యే డిపాజిటర్లు, చట్టబద్ధ వారసులు, ఏజెంట్లు సంబంధిత ఒరిజినల్ బాండ్లను తప్పనిసరిగా తీసుకురావాలని పోలీసులు సూచించారు. ఒరిజినల్ బాండ్లను పరిశీలనకు మాత్రమే చూపించాలని, వాటిని అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బాండ్ల కలర్ జిరాక్స్ ప్రతులపై సంబంధిత వ్యక్తి సంతకం చేసి అధికారులకు సమర్పించిన అనంతరం రసీదు పొందాలని సూచించారు.డిపాజిటర్ జీవించి ఉంటే..ఒరిజినల్ బాండ్, కలర్ జిరాక్స్, ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, మొబైల్ నంబర్, ఏజెంట్ వివరాలు (తెలిసినట్లయితే) తీసుకురావాలి.డిపాజిటర్ మృతి చెంది, నామినీ జీవించి ఉంటే..పై పత్రాలతో పాటు డిపాజిటర్ మరణ ధ్రువీకరణ పత్రం, నామినీ గుర్తింపు పత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు, నామినీ బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించాలి.డిపాజిటర్, నామినీ ఇద్దరూ మృతి చెంది ఉంటే..ఇద్దరి మరణ ధ్రువీకరణ పత్రాలు, చట్టబద్ధ వారసుడి ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలు, కుటుంబ సభ్యుల లేదా చట్టబద్ధ వారసత్వ ధ్రువీకరణ పత్రంతో పాటు ఇతర సంబంధిత పత్రాలను సమర్పించాలి.డిపాజిటర్ హాజరు కాలేని పరిస్థితిలో..డిపాజిటర్‌కు సంబంధించిన పత్రాలతో పాటు హాజరయ్యే కుటుంబ సభ్యుడి గుర్తింపు పత్రం, కుటుంబ సంబంధాన్ని నిర్ధారించే పత్రం, డిపాజిటర్ ఇచ్చిన అధికారిక లేఖను సమర్పించాలి.ఏజెంట్లు తీసుకురావాల్సిన పత్రాలుఏజెంట్లు సమర్పించే ప్రతి ఒరిజినల్ బాండ్‌ను పరిశీలనకు చూపించాలి. బాండ్ కలర్ జిరాక్స్, బాండ్ ఐడెంటిఫికేషన్ నంబర్, ఏజెంట్ ఆధార్, పాన్, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో, మొబైల్ నంబర్, ఏజెంట్ కోడ్ వివరాలను అందించాలి.బ్యాంక్ వివరాలు స్పష్టంగా ఉండాలిసమర్పించే కలర్ జిరాక్స్ ప్రతులపై సంబంధిత డిపాజిటర్, నామినీ లేదా చట్టబద్ధ వారసుడు సంతకం చేయాలని పోలీసులు సూచించారు. బ్యాంక్ ఖాతా పేరు, ఖాతా సంఖ్య, IFSC కోడ్ స్పష్టంగా కనిపించేలా పత్రాలు సమర్పించాలని, సంబంధిత బ్యాంక్ ఖాతాకు మొబైల్ నంబర్ అనుసంధానమై ఉండాలని తెలిపారు. స్వీకరించిన పత్రాలకు ధృవీకరణ రశీదు అందజేస్తామని పేర్కొన్నారు.అగ్రిగోల్డ్ బాధితులు, డిపాజిటర్లు, ఏజెంట్లు తమ వద్ద ఉన్న ఒరిజినల్ బాండ్లు, సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకుని అక్టోబర్ 8వ తేదీ నుంచి పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మచిలీపట్నం జిల్లా పోలీస్ కార్యాలయానికి హాజరై ఈ పరిశీలన ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# యువతీ యువకులకు సువర్ణావకాశం



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి
విజయవాడలో ఏఐ–ఎలక్ట్రానిక్స్ సాంకేతి క రంగంలో ఉచిత శిక్షణ తో పాటు భోజనం, వసతి, పుస్తకాలు, యూనిఫామ్‌తో పాటు బ్యాగ్, క్యాప్. DDU-GKY and SEEDAP ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహి స్తున్న ఈ ఉచిత నైపుణ్యాభివృద్ధి పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది .ఏఐ–ఎలక్ట్రానిక్స్ సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలనుకునే గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణావకాశం లభించింది . ట్రై లాజిక్ సాఫ్ట్ సొల్యూషన్స్ (ఏపీ) ప్రైవేట్ లిమిటెడ్ వారి విజయవాడ (భవానీపురం, నున్న) లో ఉన్న కేంద్రం నందు ఏఐ–ఎలక్ట్రానిక్స్ సాంకేతిక కోర్సు ల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రవికుమార్ సిరిమల్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ, బిటెక్ , ఐటిఐ ,డిప్లొమా పాస్/ఫెయిల్ అయిన ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నాలుగు నెలల వ్యవధి గల ఈ కోర్సులో అత్యుత్తమ తరగతి గది బోధనతో పాటు ప్రయోగశాలల్లో ప్రాక్టికల్ శిక్షణ, ఇంగ్లిష్, సాఫ్ట్ స్కిల్స్ పైన ప్రత్యేక తరగతులు నిర్వహించినట్టు తెలిపారు.శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు తదుపరి హైదరాబాద్(తెలంగాణ), హోసూర్ మరియు బెంగళూరు (కర్ణాటక), శ్రీ సిటీ, విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్), చెన్నై (తమిళనాడు) ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.వయస్సు 18 నుంచి 35 సంవత్సరాలు ఉండాలి అని తెలిపారు ఏఐ–ఎలక్ట్రానిక్స్ సాంకేతిక రంగంలో భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు ఎంబెడెడ్, హార్డ్‌వేర్ తయారీ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఆసక్తి ఉన్న గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సభ్యులు కోరారు. మరిన్ని వివరాల కోసం కోఆర్డినేటర్ కల్పనా – 96528 61315, సెంటర్ మేనేజర్ సుధీర్ – 81252 46397 నంబర్లను సంప్రదించాలని అన్నారు .

# మీకు అమ్మ ఆశీస్సులుండాలి

**❖ దాతలు ముందుగా కలెక్టరేట్ (9154970454) నంబరులో సంప్రదించండి**

**❖ భక్తుల ఆరోగ్యం, భద్రత విషయంలో భాగస్వాములుకండి ❖ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ఇంద్రకీలాద్రి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ప్రభుత్వం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేస్తోందని.. అయితే మరోవైపు స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు కూడా భక్తులకు బిస్కట్లు, ఇతర ఆహార పదార్థాలు పంపిణీ చేస్తుంటారని.. అయితే ఇలా పెద్ద మనసుతో, భక్తిభావంతో భక్తులకు ఆహార సేవ చేసేందుకు ముందుకొచ్చే వారు తొలుత కలెక్టరేట్ (91549 70454) నంబరులో సంప్రదించి, నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారమిక్కడ ఓ ప్రకటనలో కోరారు.

భక్తుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను అధికారుల ధ్రువీకరణ అనంతరం నిర్వహించాలన్నారు. స్వచ్ఛందంగా సేవలందించేందుకు ముందుకొచ్చే వారికి అధికారులు తగిన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అవసరమైన భక్తులకు ఆహార పదార్థాలు చేరేలా సమన్వయం చేసి సహాయ సహకారాలు అందిస్తారని వివరించారు. అమ్మవారి సేవలో భక్తులు నిమగ్నమై ఉంటే.. ఆ భక్తులకు సేవలందిస్తున్న అధికార యంత్రాంగానికి సహకరిస్తూ, దసరా మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు, దాతలు కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.




# బాలల అక్రమ రవాణా నివారణకు సమన్వయంతో పనిచేయాలి




**పోక్సో చట్టం పటిష్ట అమలుపై కృష్ణాజిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శిక్షణా సదస్సు**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :
బాలల భద్రత, అక్రమ రవాణా నివారణ, పోక్సో చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా పోలీస్ శాఖ, వాసవ్య మహిళా మండలి, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సదస్సులో పోలీస్ అధికారులు, మహిళా సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయ సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ వి.వి. నాయుడు మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా కేసుల్లో సమర్థ వంతమైన దర్యాప్తు, సాంకేతిక ఆధారాల సేకరణ, అంతర్రాష్ట్ర ముఠాల కదలికలపై నిఘా వంటి అంశాలపై పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. బాలల భద్రతకు సంబంధించి అందే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, అక్రమ రవాణాకు పాల్పడే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమాలను విస్తృతం గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బొల్లినేని కీర్తి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, హిం స, అక్రమ రవాణా నివారణకు పోలీస్, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.DLSA న్యాయమూర్తి వరలక్ష్మి, న్యాయవాది ముసలయ్య పోక్సో చట్టం అమలు, కేసుల దర్యాప్తు, న్యాయ ప్రక్రియ, బాధితులకు అందే ఉచిత న్యాయ సహాయం, పరిహారం తదితర అంశాలపై అవగాహన



కల్పించారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐ. విమల మాట్లాడుతూ బాలల రక్షణలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (DCPU), చైల్డ్ హెల్ప్‌లైన్, సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థల పాత్రను వివరించారు.మహిళా పోలీస్ స్టేషన్ సీఐ వాసా వెంకటేశ్వరరావు రక్షించబడిన చిన్నారులతో బాధ్యతాయుతంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. బాలల అక్రమ రవాణా నివారణలో భాగంగా GMSKలు, శక్తి టీమ్స్ ద్వారా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో చేపడుతున్న నిఘా చర్యలను వివరించారు.పోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. నరసింహారావు బాలలకు అనుకూలమైన వాతావరణంలో దర్యాప్తు నిర్వహణ, సాక్ష్యాధారాల సేకరణ, కోర్టు విచారణ సందర్భంగా తీసుకోవాల్సిన చట్టపరమైన జాగ్రత్తలను వివరించారు.సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన రవీంద్రనాథ్ ఠాగూర్ సోషల్ మీడియా, ఇంటర్నెట్ ద్వారా చిన్నారులపై జరుగుతున్న ఆన్‌లైన్ లైంగిక వేధింపులు, సైబర్ బెదిరింపులు, డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించారు.బాలల భద్రత, అక్రమ రవాణా నివారణ, పోక్సో కేసుల దర్యాప్తులో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, బాధిత చిన్నారులకు సత్వర న్యాయం, అవసరమైన రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని సదస్సులో సూచించారు.కార్యక్రమంలో జిల్లాకు చెందిన పోలీస్ అధికారులు, మహిళా సిబ్బంది, వివిధ శాఖల




ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విఆర్ పురం టీడీపీ యూనిట్ సమావేశం



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.
అక్టోబర్ నెలలో మొదటి బుధవారం వి ఆర్ పురం తెలుగుదేం పార్టీ యూనిట్ సమావేశం యూనిట్ ఇంచార్జ్ బొర్రా నరసింహారావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత వరదల్లో ఇవ్వవలసిన ప్రభుత్వం ప్రకటించిన మూడు వేల రూపాయల వరద బాధితుల సహాయం ఇంతవరకు ఇవ్వలేదని, అలాగే వడ్డీగూడెం పంచాయితీ లోని బీసీ కాలనీ పోలవరం ఇంటి నష్టపరిహారం త్వరిత గతిన ఇప్పించాలని పార్టీని ప్రభుత్వానికి విన్నవించాలని కోరీ, తీర్మానించారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, కో కన్వీనర్ ముత్యాల శ్రీధర్, జిల్లా పరిషత్ స్కూల్ వైస్ చైర్మన్ మోదుగు వెంకన్న బాబు, మాజీ సొసైటీ అధ్యక్షుడు ముత్యాల చంద్రశేఖర్, శ్రీ సతీ పార్వతీ రుద్ర కోటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు బొర్రా ఆదినారాయణ, సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, పత్తి సత్యనారాయణ, బింగి విష్ణు, ముత్యాల శంకర్రావు, ముత్యాల చక్రపాణి, ముత్యాల నరేషు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**కాకవాడ, రాకోటలో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు**



రాజవొమ్మంగి, ప్రజాభూమి :
పోలవరం జిల్లా పర్యటనకు ఈ నెల 9న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రానున్న నేపథ్యంలో పర్యట న ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పర్యటన తేదీ మార్పుతో మిగిలిన సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ పృథ్వి రాజ్ కుమార్, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులు బుధవారం కాకవాడ, రాకోట గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. కాకవాడలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, రాకోటలో వెదురు హస్తకళల ప్రదర్శన, రహదారి పనుల శిలాఫలక ఆవిష్కరణ ప్రాంతం, రచ్చబండ కార్యక్రమం, గ్రామస్థులతో పరస్పర కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు.అలాగే కాకవాడలో నిర్వహించనున్న 'అడవి తల్లి బాట' బహిరంగ సభా వేదికను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. హెలిప్యాడ్ కాంక్రీట్ పనులు పూర్తికాగా ప్రస్తుతం క్యూరింగ్, బారికేడింగ్ పనులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, బారికేడింగ్, ప్రజల రాకపోకలు, వేదిక ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు. మిగిలిన 24 గంటల సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని అన్ని పనులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రతి శాఖ చేపట్టిన పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.




# వయోవృద్ధుల అనుభవాలు భావితరాలకు మార్గదర్శకం

**వారి రక్షణకు చట్టాలు ఉన్నాయి.. ధైర్యంగా ఉండాలి: జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మచిలీపట్నం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులు ఎటువంటి పరిస్థితుల్లోనూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, వారి రక్షణకు ప్రభుత్వం పలు చట్టాలు, నిబంధనలను అమలు చేస్తోందని తెలిపారు. వయోవృద్ధులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులను గౌరవిస్తూ వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని సూచించారు.వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యం లేదా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడే వారిపై చట్టప్ర కారం చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. వయోవృద్ధుల అనుభవాలు భావితరాలకు ఎంతో విలువైనవని, వారి జీవితానుభవాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఉందని, మండల స్థాయిలోనూ కమిటీలు ఉన్నాయని తెలిపారు. కొన్ని మండలాల్లో కమిటీల ఏర్పాటు ఇంకా పూర్తి కాలేదని, వాటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా 80 నుంచి 100 సంవత్సరాల వయస్సు కలిగిన పలువురు వయోవృద్ధులను, వృద్ధాశ్రమాల నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. జిల్లా వయోవృద్ధుల సంఘాలు, వివిధ వృద్ధాశ్రమాలకు చెందిన సుమారు 100 మంది వయోవృద్ధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.కృష్ణా జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు చండిక గంగాచలరావు, మోతుకూరి వెంకటేశ్వరరావు, మచిలీపట్నం డివిజన్ ట్రిబ్యునల్ సభ్యుడు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

**న్యాయవాదుల రక్షణ చట్టం కోసం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు**

**మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంగల హరిబాబు**

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంగల హరిబాబు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం అత్యవసరమని అన్నారు.పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ఇకనైనా కాలయాపన చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

కక్షిదారుల మధ్య తలెత్తే వివాదాల్లో న్యాయవాదులు సైతం బెదిరింపులు, దాడులకు గురవుతున్నారని, వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, న్యాయశాఖ మంత్రి వెంటనే స్పందించి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పలు బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో న్యాయవాదులు శాంతియుతంగా నిరాహార దీక్షలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు.జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల స్టైఫండ్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి రెండున్నరేళ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోలేదని హరిబా బు పేర్కొన్నారు. న్యాయవాదులకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, వృద్ధాప్యంలో ఉన్న న్యాయవాదులకు పెన్షన్ వంటి సంక్షేమ సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండో రోజు రిలే నిరాహార దీక్షల్లో సీనియర్ న్యాయవాదులు పుప్పాల వెంకట్రావు, గుండు ప్రకాష్, మాజీ బార్ అసోసియేషన్ కార్యదర్శి గాదే శామ్యూల్, బండి బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సంఘ కార్యదర్శి సర్వ లలితకుమారి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, కమ్మిల విజయకుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు పల్లపోతు అంకరాజు, రాజ్‌గురు తదితరులు దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ప్రసంగించి న్యాయవాదుల ఆందోళనకు మద్దతు తెలిపారు.

# అడ్డతీగల A4 మద్యం దుకాణానికి 7 తుది దరఖాస్తులు

ప్రజా భూమి ,ప్రతినిధి అడ్డతీగల
మండలంలోని A4 మద్యం దుకాణం ఎంపిక ప్రక్రియకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దుకాణం ఎంపికకు సంబంధించి ఆన్‌లైన్‌లో మొత్తం 23 దరఖాస్తులు నమోదుకాగా, వాటిలో 7 దరఖాస్తులు తుది సమర్పణకు చేరాయి. ఈ దుకాణానికి సంబంధించిన గెజిట్ సీరియల్ నంబర్ ASR/28గా ఉంది.అక్టోబర్ 8న రంపచోడవరం ITDA ప్రాజెక్ట్ అధికారి, PGRS ఫిర్యాదుల హాలులో ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రక్రియను నిర్వహించనున్నారు. తుది సమర్పణ చేసిన దరఖాస్తుదారులు అసలు ధ్రువపత్రాలు, గుర్తింపు పత్రాలు, ఇతర అవసరమైన పత్రాలతో హాజరు కావాలని అధికారులు సూచించారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# అసంక్రమిత వ్యాధులపై అవగాహన అవసరం




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన పెంచుకుని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నూజివీడు ఉప జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ పద్మావతి సూచించారు. ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సాయి సుధ ఆధ్వర్యంలో సింహాద్రి అప్పారావుపేట ఆరోగ్య కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ సమతుల ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 61 మందికి ఆరోగ్య, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ప్రాథమిక వైద్యశాల సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పీ లు ఉమా ముషరాఫాలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల అనుసంధానంలో ఆగిరిపల్లి మండల అగ్రస్థానం లక్ష్యం

## ఆధార్, ఫోన్ నంబర్ల అనుసంధానాన్ని వేగవంతం చేయాలని డీలర్లకు డీఎస్ఓ విలియం బాబు ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

రేషన్ కార్డులకు ఆధార్, ఫోన్ నంబర్ల అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేసి ఆగిరిపల్లి మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలపాలని ఏలూరు జిల్లా పౌరసరఫరాల అధికారి ఈవూరి విలియం బాబు రేషన్ డీలర్లను ఆదేశించారు. బుధవారం ఆగిరిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశమైన ఆయన రేషన్ పంపిణీ విధానం, కార్డుదారులకు అందుతున్న సేవలు,



పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులకు ఆధార్, ఫోన్ నంబర్ల అనుసంధానంతో కార్డుదారుల వివరాలు స్పష్టంగా నమోదవడంతో పాటు ప్రభుత్వ సేవలు సక్రమంగా అందించేందుకు వీలుంటుందని తెలిపారు. అర్హులైన కార్డుదారుల వివరాలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న అనుసంధాన ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కార్డుదారులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సహకారం అందించి అనుసంధాన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు సమన్వయంతో పనిచేయాలని డీలర్లకు విలియం బాబు సూచించారు.

# చీపురుగూడెం పేకాట స్థావరంపై దాడి

## పేకాట ఆడుతున్న వారు ఆరుగురు అరెస్ట్

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

పేకాట స్థావరంపై తడికలపూడి ఎస్ఐ వల్లి పద్మ వారి యొక్క సిబ్బంది తో పాటు దాడి చేసి 06 గురుని అరెస్ట్ చేశారు.పోలీసులు కథనం ప్రకారం జంగారెడ్డి గూడెం ఇన్స్పెక్టర్ ఎం వి సుభాష్ గారి యొక్క ఆదేశాలపై తడికలపూడి మహిళా ఎస్సై వల్లి పద్మ కి రాబడిన సమాచారం మేరకు వారి యొక్క సిబ్బందితో కలిసి కామవరపుకోట మండలం చీపురుగూడెం గ్రామము సాగిపాడు పంచాయతీ గ పేకాట ఆడుతున్న వారిపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. దాడిలో 06 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.3,200 నగదు, ఒక మోటార్ సైకిల్ మరియు 05 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు మహిళా ఎస్ఐ తెలిపారు.జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తాయని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఎక్కడైనా పేకాట,



జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే డయల్-112 లేదా 9440796678 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

# ఉపాధి హామీ శ్రామికులకు ఆటలు పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పల్లె ప్రగతికి చెమటోడ్చే ఉపాధి హామీ శ్రామికుల శ్రమకు గౌరవం ఇవ్వడంతో పాటు వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు మంత్రి నిమ్మల రామానాయుడు చేపడుతున్న ఆత్మీయ కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ శ్రామికుల ఆత్మీయ భోజనాల కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలకొల్లు మండలం కాపవరం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రామిక మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు

## బహుమతులు అందజేత

బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన లక్కీడ్రాలో మహిళలకు చీరలను అందించారు. శ్రామికులతో కలిసి ఆత్మీయంగా భోజనం చేశారు.ఈ సందర్భంగా అంగర రామమోహన్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల అభివృద్ధికి శ్రమిస్తున్న కూలీలను ప్రోత్సహించేందుకు మంత్రి నిమ్మల రామానాయుడు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. వేసవిలో శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు ఆత్మీయ భోజనాలు, ఆటల పోటీలు నిర్వహిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుతున్నారని అన్నారు. శ్రామికుల శ్రమను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమం, వారి ఆత్మీయతకు ప్రాధాన్యమిస్తూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా శ్రమకు తగిన గౌరవం దక్కేలా చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, మా జీ సర్పంచ్ కోలాటి రాధ, నాయకులు అంగర వీరభద్ర కుమార్, గూడూరి నరసింహమూర్తి, కట్ట సత్యనారాయణ, పాల శ్రీనివాస్, పాల విజయ్ కుమారి, బంగార్రాజు, కొత్తలంక లక్ష్మీనారాయణ, పెనుమత్స రంగరాజు,



కోలాటి వెంకట్రావు, పాల సూర్యనారాయణ, జుత్తిగ విష్ణుమూర్తి , కామిశెట్టి అయ్యప్పనాయుడు, పాముల రజిని కుమార్, కలిదిండి రామచంద్ర రాజు, ఇంటి శ్రీరాముడు, ఎల్లపు లోకేష్ ఎంఈఓ గంగాధర్ శర్మ, నీలం నారాయణమూర్తి, పెనుమత్స సత్యనారాయణ రాజు, అందెకోటి వీరభద్రశీ , మల్లా వెంకట మురళి, పీతల శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమన్వయంతో గెలుపు కోసం పనిచేయాలి

## మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు, కూటమి నాయకులతో రానున్న స్థానిక ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలిచే లక్ష్యంగాపని చేయాలన్నారు. రానున్న పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కూటమి సభ్యులందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామని, గత ప్రభుత్వం ఒక్క తట్ట మట్టి కూడా వేయకుండా రోడ్లను ధ్వంసం చేసి రవాణా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వేల కిలోమీటర్ల రోడ్లను వేల కోట్లతో అభివృద్ధి చేశామన్నారు.బడుగు బలహీన, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్రం ముందు వరుసలో ఉందని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పంపిణీ, పింఛన్ల పంపిణీ, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇళ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే



అన్నారు.

తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టి సుమారు 16,000 ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ముఖ్యమంత్రి పరపతి ఉపయోగించి ప్రపంచ దిగ్గజ సంస్థలన్నీ ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాయని, దీని ద్వారా నిరుద్యోగులకు సుమారు 8 లక్షల ఉద్యోగ కల్పన జరిగిందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని అన్నారు.

ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ చీఫ్ విప్ పి. అనురాధ మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, కానీ వైఎస్ఆర్సీపీ పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి నైజం కులం, మతం, ప్రాంతం, రౌడీయిజం మాత్రమే అని అన్నారు. జనరల్ ఎన్నికల్లో విజయానికి స్థానిక ఎన్నికలు బలమని, నూటికి నూరు శాతం గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు.

మూడు పార్టీల కలయిక కాబట్టి ఎవరికి కేటాయించిన సీటుకు వారే కాకుండా మూడు పార్టీల గెలుపుకు అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. వైఎస్ఆర్సీపీ డీఎన్ఏ రౌడీయిజం, గూండాయిజం అనే పునాదులపై స్థాపించారని ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాలని అన్నారు.జగన్ మోహన్ రెడ్డికి ధన దాహం, భూ దాహం తప్ప వేరే ఆలోచన లేదని, ప్రజలను, ప్రాజెక్టులను, రైతులను గాలికి వదిలేసి లిక్కర్ మాఫియా, ల్యాండ్ మాఫియా పెంచి పోషించి వేల కోట్లు కొల్లగొట్టారని, తల్లి, చెల్లి, మహిళ అనే గౌరవం లేకుండా అందరినీ అవమానపరిచారని విమర్శించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా ప్రజలకు ఉన్న స్థిరాస్తి, వ్యవసాయ భూములను బలవంతంగా లాక్కొని తన దగ్గర ఉంచుకుని జిరాక్స్ కాపీలు మాత్రమే మనకు ఇచ్చే కుట్ర చేశారని, మళ్లీ పొరపాటున జగన్ ప్రభుత్వం వస్తే మన ఆస్తులను లాక్కుంటారని ప్రజలకు తెలియజేయాలన్నారు.జగన్ కు సైకో అనే పదం కూడా తక్కువని, దుర్మార్గుడని, హిందూ మతం పట్ల గౌరవం లేకుండా తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వును కలిపి హిందూ మతాన్ని మంట కలిపారని తీవ్రంగా విమర్శించారు. 11 లక్షల కోట్ల అప్పు చేసి ఒక్క అమరావతి నిర్మించలేదు, ఒక్క పోలవరం ప్రాజెక్టు నిర్మించలేదు, ఒక్క రోడ్డు వేయలేదని తెలియజేశారు.ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ. టీడీపీ పార్టీ బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉందని, స్థానిక ఎన్నికల్లో పార్టీ తరఫున బీసీలకు 34 శాతం రిజర్వేషన్ తప్పక పాటిస్తామని, టీడీపీ ఎజెండా అభివృద్ధి, సంక్షేమం మాత్రమే అని అన్నారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ అడ్డం పెట్టుకుని ప్రజల ఆస్తులు లాక్కోవడానికి చూసిందన్నారు.

జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీ ముగ్గురు కలిసి పోటీ చేస్తున్నాం కాబట్టి అన్నదమ్ముల్లా కలిసి పనిచేసి అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని నిర్దేశించారు. ప్రపంచంలో పలుకుబడి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకుడు నారాచంద్రబాబునాయుడని, ఆయన పలుకుబడిని ఉపయోగించి ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి తీసుకొచ్చి 20 లక్షల కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ప్రభుత్వ చీఫ్ విప్ అనురాధ, ఆంధ్రప్రదేశ్ అగ్రి మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలతో పోషణ లోపం




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. రాగమయి ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవం, పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాగమయి సూచించారు. బాల్యవివాహాల వల్ల తల్లులు, పిల్లలకు పోషణ లోపించే అవకాశం ఉందని, వాటిని అరికట్టాలని అన్నే విజయరాణి సూచించారు. కార్యక్రమంలో అన్నే బుల్లయ్య, అంగన్వాడీ సిబ్బంది, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# విలేకరుల కుటుంబాలకు ప్రమాద బీమాతో భరోసా

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

విలేకరుల భద్రత, కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీ శోభనాచల ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆగిరిపల్లి యూనియన్‌లోని 23 మంది సభ్యులకు ఒక్కొక్కరికి రూ.15 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. బుధవారం పోస్టల్ ప్రమాద బీమా ప్రక్రియను పూర్తి చేశారు. కోశాధికారి తవ్వా మురళీధర్ చొరవతో ఈ బీమా చేయించగా, అధ్యక్షుడు నంజం రామకృష్ణ అభినందించారు.



# గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత

-రాష్ట మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు మండలం కొన్నంగుంట గ్రామంలో బుధవారం డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామస్తులతో కలసి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. గ్రామస్తులను పేరుపేరున పలకరించి, జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇంకా పెండింగులో ఉన్న పనులుపై గ్రామస్తులను అడిగి మంత్రి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు వాడుకలోకి తీసుకు రావాలని అధికారులు, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత నిస్తూ మౌళిక వసతులు కల్పనను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పేర్కొన్నారు. మురుగునీరు నిలవకుండా, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వాలుతో శాస్త్రీయంగా డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకూడదని, నిబంధనల ప్రకారమే మెటీరియల్ వినియోగించాలని స్పష్టం చేశారు.గ్రామీణ మౌళిక వసతులు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామంలోనూ రక్షిత మంచినీటిని, రోడ్లు, డ్రైనేజీ, తదితర మౌళిక సదుపాయాలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామనాయకులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడులో ఘనంగా ముగిసిన పౌష్టికాహారా మాసోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

మాతా శిశు సంరక్షణ కూటమి ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతీ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రాజశేఖర్ అన్నారు.సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న పోషకాహారా మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నూజివీడు కొప్పువెలమ పేట అంగన్ వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించి, అంగన్ వాడి కార్యకర్తలను కార్యకర్తలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లెపూడి రాజశేఖర్ మాట్లాడుతు చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు నూతనంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య (ఆర్ బి ఎస్ కె )కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా చిన్నపిల్లలలోని అనేక రకాల అనారోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పరిస్థితి కనుగుణంగా మెరుగైన చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అంగన్వాడీ కార్యకర్తలను రాజశేఖర్ కోరారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు తప్పనిసరిగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుని మాతా శిశువులు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు బోను అప్పారావు, కొంపల్లి కృష్ణ కుమారి,గొల్లు దుర్గాదేవి,మానూరు పద్మావతిలు కోరారు.అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్టు సి.డి.పి.ఓ పి.విజయకుమారి, సూపరవైజర్ కె.ధనలక్ష్మీ,బిజెపి నాయకులు మనూరు ప్రసాద్,టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లి నాగరాజు,మోహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు షేక్ బాజీమా, మాజీ కౌన్సిలర్ షేక్ మీరా భాయ్,గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల ప్రత్యేక అధికారి( ఏలూరు జిల్లా డీఎస్ఓ) ఈవూరి విలియం బాబు బుధవారం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మండలంలో జరగనున్న గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు, ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీ లించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని మండల సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సలాం, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

సమాచార హక్కు చట్టం-2005పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆగిరిపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సహాయ ప్రాజెక్టు నిర్వాహకుడు దయాల రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గనుపల్లి పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో పారదర్శకతకు, సమస్యల పరిష్కారానికి సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగకరమన్నారు. అయ్యంకి సురేష్ బాబు, సయ్యద్ లాల్ సాహెబ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఖాజా వల్లి, షేక్ సయ్యద్ బషీర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 8 అక్టోబరు 2026

## జనసైనికుని కుటుంబానికి డాక్టర్ నాగేంద్ర ఆర్థిక సహాయం





ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం బదంనపూడి గ్రామానికి చెందిన డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీ కడుతూ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన రోళ్ళ ప్రేమ్ కుమార్ కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈమేరకు జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం నియోజకవర్గం బెండమూరులంక గ్రామానికి చెందిన జనసైనికుడు రోళ్ళ ప్రేమ్ కుమార్ ఫ్లెక్స్ ఏర్పాటు చేస్తూ ఉన్న సందర్భంలో ప్రమాదవశాస్తు మృతిచెందిన ఘటన తెలిసిందే ఈసందర్భంగా ఆకుటుంబానికి జనసేన పార్టీ తరఫున బుధవారం రూ.3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ జనసైనికుడు రూ.2 లక్షలు, భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ రూ.50 వేలు, రామచంద్రాపురం నియోజకవర్గానికి చెందిన దేగల నాగేంద్ర రూ.50 వేలు అందించారు .ఈ సందర్భంగా రోళ్ళ ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ ఎల్లప్పుడూ మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## బాలల స్నేహపూర్వక జిల్లాగా ఎన్టీఆర్ జిల్లా

- చిన్నారుల హక్కులకు రక్షణ, భవిష్యత్తుకు భరోసా
- విద్య, ఆరోగ్యం, పోషణతో పాటు భద్రతకు ప్రాధాన్యం
- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు వెంకట పద్మలత
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి అధికారులతో భేటీ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ



బాలల హక్కులను పరిరక్షిస్తూ వారికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ ఎన్టీఆర్ జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు వెంకట పద్మలత, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కె.జి.వెంకట పద్మలత బుధవారం విజయవాడలో పర్యటించారు. పలు విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. నలంద విద్యాని కేతన్ సిబ్బందితో మాట్లాడి ప్రతి తరగతిగదిలో చైల్డ్ హెల్ప్ లైన్ నంబరు, సలహాల పెట్టె ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. తరువాత ప్రజాశక్తినగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని, సీవీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను సందర్శించా రు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌక ర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి అధి కారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో బాలల భిక్షాటనను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల కోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలని, గ్రామ, వార్డు స్థాయిలో బాల్య వివాహాల పర్యవేక్షణ కమిటీలను మరిం త బలోపేతం చేయాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, భద్రత, సంక్షేమానికి జిల్లా యం త్రాంగం తరఫున అవసరమైన అన్ని సదుపా యాలు, సహకారం అందిస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జిల్లా మహి ళా, శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం పాల్గొన్నారు.

## విశాఖను తూర్పు తీర ఆర్థిక ముఖద్వారంగా అభివృద్ధి చేస్తాం

### సీఐఐ రీజనల్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం



ఉత్తరాంధ్రలో పారిశ్రామిక, మౌలిక వసతుల అభివృద్ధికి విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదుగుతోందని, ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు సహకారంతో విశాఖను తూర్పు తీరంలో ప్రధాన ఆర్థిక ముఖద్వారంగా తీర్చిదిద్దడంతో పాటు, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. ఐదు ప్రాంతీయ సదస్సుల్లో తొలి సదస్సుకు విశాఖ ఆతిథ్యం ఇచ్చిందని, నవంబర్ 12, 13 తేదీల్లో 31వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ కూడా ఇక్కడే జరగనుందని వెల్లడించారు. బుధవారం గంభీరంలోని ఐఐఎం-విలో జరిగిన సీఐఐ రీజనల్ కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విజయనగరం జీఎంఆర్ ఏవియేషన్ హబ్, విశాఖ బే సిటీలో రానున్న మైస్ సదుపాయం వంటి ప్రాజెక్టులు ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడనున్నాయని అన్నారు. విశాఖలో గూగుల్, టీసీఎస్, అనకాపల్లిలో ఏఎంఎన్ఎస్, లారస్, అల్లూరి సీతారామరాజు జిల్లాలో నవయుగ రెన్యూవబుల్ ఎనర్జీ, శ్రీకాకుళంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ వంటి సంస్థల పెట్టుబడులు ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. అందరి సహకారంతో, సమష్టి కృషితో సీఐఐ ప్రాంతీయ సదస్సును విజయవంతంగా నిర్వహింగలిగామని పేర్కొన్నారు. నవంబర్ లో జరిగే పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ను కూడా అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహిస్తామని వెల్లడించారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎస్సై నాగరాజు చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి పెద్ద కొట్టాయి సెంటర్‌లో బుధవారం ఎస్సై నాగరాజు ఫుట్‌వాకింగ్ నిర్వహించి ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. ప్రధాన కూడలిలో (పెద్ద కొట్టాయి సెంటర్లో) వాహనాల రాకపోకలను స్వయంగా పర్యవేక్షిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. రహదారిపై వాహనాలను అడ్డంగా నిలపకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా వాహనదారులకు సూచనలు చేశారు. రద్దీ ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగరాజు తెలిపారు.

# నాణ్యమైన శిక్షణతోనే మెరుగైన ఉపాధి

- శిక్షణ సర్టిఫికెట్‌కే పరిమితం కాకూడదు
- సీడాప్ ఆధ్వర్యంలో ఘనంగా డీడీయూజీకేవై 2.0 వర్క్ షాప్

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ




గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించి స్థిరమైన ఉపాధి కల్పించడమే దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన-2.0 లక్ష్యమని కేంద్ర, రాష్ట్ర అధికారులు స్పష్టం చేశారు. శిక్షణ నుంచి ఉపాధి, అనంతర పర్యవేక్షణ వరకు నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖకు చెందిన సీడాప్ సహకారంతో బుధవారం విజయవాడలోని హయత్ ప్లేస్‌లో దక్షిణ ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కేరళ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, పుదుచ్చేరి, అండమాన్-నికోబార్ దీవుల నుంచి 52 మంది అధికారులు, 80 మంది శిక్షణ అమలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎన్ ఆర్ టీ అధ్యక్షులు మాట్లాడుతూ డా. రవి కుమార్ పి.వేమూరి మాట్లాడుతూ శిక్షణ కేవలం ధ్రువపత్రాలకే పరిమితం కాకుండా ఉద్యోగం, ఆదాయం, స్థిరమైన జీవనోపాధికి దోహదపడాలని అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్,అఖిలేష్ ఝా మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణ, మూల్యాంకనం, ఉపాధి ధ్రువీకరణ, అనంతర పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్,జి. గణేష్ కుమార్, ఐఏఎస్ మాట్లాడుతూ .. డిజిటల్ విధానాలతో శిక్షణ, మూల్యాంకనం, ఉపాధి కల్పనను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సీడాప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పాలడుగు నారాయణస్వామి మాట్లాడుతూ సీసీ కెమెరాల అనుసంధానం, మూడు దశల ఉపాధి ధ్రువీకరణ, క్యూఆర్ కోడ్ ఆధారిత అభ్యర్థుల సమీకరణ వంటి చర్యలపై వర్క్షాప్ లో వివరించారు. వర్క్‌షాప్‌లో అభ్యర్థుల ఎంపిక, శిక్షణ కేంద్రాల మౌలిక వసతులు, శిక్షణ, మూల్యాంకనం, ధ్రువీకరణ, ఉపాధి, అనంతర పర్యవేక్షణ, నిధుల విడుదలపై చర్చించారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ అనుభవాలు, సవాళ్లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీడాప్ కార్యనిర్వాహక సంచాలకులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్లు, జిల్లా ఉద్యోగ నిర్వాహకులు పాల్గొన్నారు.

# విశాఖ, ఉత్తరాంధ్ర ఉత్పత్తులు.. పారిశ్రామిక ఆవిష్కరణలకు వేదిక

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం

గంభీరం ఐఐఎంలో బుధవారం నిర్వహించిన సీఐఐ రీజనల్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సందర్శించారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ సంస్థల స్టాళ్లను వారు సందర్శించి, ప్రదర్శిస్తున్న ఉత్పత్తులు, సాంకేతికతలు, ఆవిష్కరణల గురించి ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. సీఐఐ రీజనల్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో వివిధ రంగాలకు చెందిన 25 సంస్థలు భాగస్వాయమయ్యాయి. ఉత్తరాంధ్రలోని పారిశ్రామిక, వ్యవసాయ, సాంకేతిక, ఆరోగ్య, హస్తకళలు, స్థానిక ఉత్పత్తుల వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా ప్రదర్శనను ఏర్పాటు చేశాయి. ఎగ్జిబిషన్‌లో హైడ్రాలిక్స్, మెటలర్జీ, మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ, హెల్త్‌కేర్, డెంటల్ సొల్యూషన్స్, అగ్రిటెక్, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, కొబ్బరి ఫైబర్ ఉత్పత్తులు, లెదర్ పరిశ్రమ తదితర రంగాలకు చెందిన సంస్థలు తమ ఉత్పత్తులు, సాంకేతికతలు, సేవలను ప్రదర్శించాయి. అదేవిధంగా అరకు కాఫీ, పొందూరు ఖాదీ, మాడుగుల హల్వా, ఆంధ్ర వుడెన్ టాయ్స్ వంటి విశాఖ, ఉత్తరాంధ్ర ప్రత్యేకతను చాటే స్థానిక ఉత్పత్తులకు కూడా ప్రాధాన్యం కల్పించారు. స్థానిక ఉత్పత్తులకు మార్కెట్




అవకాశాలను విస్తరించడంతో పాటు, పెట్టుబడిదారులు, పరిశ్రమల మధ్య అనుసంధానానికి ఈ ప్రదర్శన వేదికగా నిలిచింది. ఎగ్జిబిషన్‌లో జామి హైడ్రాలిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, జూహి మెటలర్జికల్ ల్యాబ్, డెంటలిజెంట్ డెంటల్ సొల్యూషన్స్, పీబీ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ, సెమాపి ఇన్‌స్ట్రుమెంట్స్, అక్రివిస్ హెల్త్‌కేర్, ఓషనాటిక్స్, పీలూన్ అగ్రిఫ్రెష్, మన మన్యం ప్రొడ్యూసర్స్ కంపెనీ, అవని ఆర్గానిక్స్, విన్‌విన్ స్పెషాలిటీ ఇన్సులేటర్స్ తదితర సంస్థలు పాల్గొన్నాయి. స్థానిక ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు, పరిశ్రమలకు కొత్త భాగస్వామ్యాలు, పెట్టుబడులకు అవకాశాలు కల్పించే దిశగా ఈ ప్రదర్శన నిలిచింది.

# పిఠాపురం నియోజక వర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ఆయా వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశం:
- కలెక్టరేట్‌లో పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) పనులపై సమీక్ష సమావేశం.
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

పిఠాపురం నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను అత్యంత వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన వసతులను అందు బాటులోకి తీసుకు రావాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను, ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ఆధ్వ ర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, టెండర్ల ప్రక్రియ, నిధుల కేటాయిం పులపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలి విడతగా రూ.50 కోట్ల బడ్జెట్‌తో మంజూరైన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, ప్రతీ పనికి నిర్దిష్ట కాలపరిమితి గడువులు విధించి, సమయానుకూలంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకుంటూ, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పనుల అమలులో జాప్యం జరగకుండా చూడాలన్నారు. పిఠాపురం, గొల్లప్రోలు మున్సిపాలిటీల పరిధిలో ప్రతిపాదించిన అభివృద్ధి



పనులను ఈ నెలాఖరు నాటికి క్షేత్రస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కీలక ప్రాజెక్టు లైన పిఠాపురం పట్టణ సుందరీకరణ, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, సామాజిక ఆరోగ్య కేంద్రం, స్కిల్ హబ్ భవన నిర్మాణం, నియోజక వర్గ పరిధిలోని ప్రధాన దేవాలయాల అభివృద్ధి, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనుల తీరుపై సు దీర్ఘంగా చర్చించారు. జలవనరుల శాఖ ద్వారా సాగునీరు చివరి ఆయకట్టు వరకు సజావుగా అందేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. 15 వ ఆర్థిక సంఘం నిధులను నిర్దేశిత ప్రయోజనాల కోసమే సమర్థవంతంగా వినియో గించాలని, పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ కుమారి ప్రియా, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ ఎస్. దివిజ, పాడా ఏపీడీ వసంత మాధవి, ఎంపీడీవోలు లక్ష్మీరెడ్డి, సలాట రాజు, తహసీల్దార్లు చిన్నారావు, భాస్కరరావు, ఏపీఈడబ్ల్యూ ఐడీసీ డీఈ మంగాదేవి, పబ్లిక్ హెల్త్ ఏఈ కృష్ణ రామ్మోహన్ వివిధ శాఖల అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# కాకినాడలో ఘనంగా సేవా సేతు అభియాన్ ర్యాలీ

- సౌర విద్యుత్ పథకాలపై జిల్లా వాసులుఅవగాహన పెంపొందించుకుని సద్వినియోగం చేసుకోవాలి..
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ




'సేవా సేతు అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోలార్ విద్యుత్ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్విని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సేవా సేతు అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన సేవా సేతు ర్యాలిని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. ఎనర్జీ కన్జర్వేషన్ సోలార్ చీఫ్ జనరల్ మేనేజర్ జి.శ్యాంబాబు ఇతర విద్యుత్తు అధికారులతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సోలార్ విద్యుత్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ విద్యుత్తు శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. సేవా సేతు అభియాన్ కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా వివిధ కార్యక్రమాలను చేపడుతూ, ప్రజలకు సౌర విద్యుత్ పైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సేవా సేతు అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోలార్ విద్యుత్ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన పెంపొందించుకుని ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్విని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు జిల్లాలో ఈ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఇందులో భాగంగానే ఈ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే రాయితీల ప్రయోజనాలను స్పష్టంగా వివరించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. ప్రస్తుతం అమలులో ఉన్న పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషితో కిలోవాట్ సోలార్ ఇన్సులేషన్ చేసుకునే వారికి సుమారుగా రూ.30వేలు సబ్సిడీ రూపంలో అందిస్తున్నారు. అలాగే రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్ల వరకు రూ.78 వేల సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రజలందరూ ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 13,788 మంది ఈ సదుపాయాన్ని వాడుకున్నారని. ఇంకా అర్హులైన వారు ఎంతమంది ముందుకు వస్తే అంతమందికి సోలార్ విద్యుత్ సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ పథకం ద్వారా నెలవారీ కరెంట్ బిల్లులు చాలా వరకు తగ్గుముఖం పట్టాయని గతంలో రెండు, మూడు వేల రూపాయల బిల్లులు వచ్చిన సబ్‌స్క్రైబర్‌లకు ఇప్పుడు కేవలం మూడు వందలు లేదా రెండు వందల రూపాయల బిల్లులు మాత్రమే వస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొన్ని సందర్భాల్లో సున్నా బిల్లులు కూడా వస్తున్నట్లు గమనించామన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఇన్సులేషన్ పూర్తి ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 10,246 మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని, మిగిలిన వారు కూడా ముందుకు వచ్చి ఈ సుదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని దేశ ప్రజలకు అందించిన గౌరవ ప్రధానమంత్రి వర్యులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు జిల్లా ప్రజల తరపున జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జనరల్ కేటగిరీకి ఎలాంటి పరిమితులు లేవని ఎంతమంది ముందుకు వస్తే అంతమందికి ఈ సేవలు అందించడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ప్రైవేట్ ఏజెన్సీలు కూడా త్వరగానే పనులు పూర్తి చేస్తున్నాయి. పూర్తి చేసుకున్న వాటికి గ్యారెంటీ కాలం కూడా ఇస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఈ గొప్ప అవకాశాన్ని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్.ఉదయ్ భాస్కర్, ఇతర డివిజనల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.